సాహితీ
గత వారం రోజుల పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ

: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

11-8-2025 సోమవారం సంపుటి: 31 సంచిక: 191 పేజీలు: 10+4 వెల: 6.50

## వచ్చే ఫిబ్రవరిలో బంగ్లా ఎన్నికలు

వరద సాయంపై ఉత్తరాఖండ్ బాధితుల ఆగ్రహం

5లో

# గిరిజనాభివృద్ధికి 21 ఒప్పందాలు



ఆదివారం సిఎం చంద్రబాబు సమక్షంలో ఐటిడిఎలతో అడవి ఉత్పత్తులపై ఒప్పందం చేసుకుంటున్న దృశ్యం

### ఐటిడిఎలతో రబ్బర్, కాఫీబోర్డుల అగ్రిమెంట్లు

## పర్యాటకంలో కొత్త వసతులు

### అరకు కాఫీ కియోస్క్‌లు ఏర్పాటు: సిఎం చంద్రబాబు

**విజయవాడ,ఆగస్టు10,ప్రభాతవార్తప్రతినిధి:** అరకు కాఫీ బ్రాండింగ్‌కి టాటా సంస్థతో ఎంఓయూ జరిగినట్లు సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవంలో భాగంగా పలు సంస్థలు అడవి ఉత్పత్తులపై వివిధ సంస్థలతో ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకుందని సిఎం చంద్రబాబు 'ఎక్స్' వేదికగా తెలిపారు. ఈ క్రమంలోనే ఐటిడిఎలతో రబ్బర్, కాఫీ బోర్డులు ఒప్పందాలు, పర్యాటకంలో హోమ్ స్టేల అభివృద్ధికి ఓయో ముందుకొచ్చినట్లు తెలిపారు ముఖ్యమంత్రి చంద్రబాబు పోస్టును అనుసరించి ఆయన సమక్షంలో గిరిజనుల అభివృద్ధికి కుదిరిన 21 ఒప్పందాలు.. గిరిజన ప్రాంతాల అభివృద్ధి, ఆదివాసీలకు జీవనోపాధి అవకాశాలు, వ్యవసాయ అభివృద్ధి, అటవీ ఉత్పత్తుల మార్కెటింగ్, పర్యాటక రంగాన్ని ప్రోత్సహించటం లాంటి అంశాల్లో ఏపి ప్రభుత్వం కీలకమైన ఒప్పందాలను కుదుర్చుకుంది. అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని సిఎం చంద్రబాబు సమక్షంలో ఈ ఒప్పందాలు కుదిరాయి. ప్రభుత్వ, >>2



ఆదివారం బెంగళూరు మెట్రో రైలులో ప్రయాణించిన ప్రధాని మోడీ. చిత్రంలో సిఎం సిద్ధరామయ్య ఉన్నారు

## బెంగళూరు మెట్రోలో ప్రధాని

### మోడీతోపాటు ప్రయాణించిన కర్ణాటక సిఎం సిద్ధరామయ్య, డి.సిఎం డికె

**బెంగళూరు, ఆగస్టు 10:** కర్ణాటక రాజధాని బెంగళూరులో ఆసక్తికర దృశ్యం ఆవిష్కృతమైంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీపై తరచూ తీవ్ర విమర్శలుచేసే కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్‌లు ఆయనతో ఎంతో ఆప్యాయంగా, నవ్వుతూ మాట్లాడటం విశేషం. బెంగళూరులో జరిగిన మెట్రో ప్రారంభోత్సవ వేడుక ఈ అరుదైన సన్నివేశానికి వేదికైంది. ఆదివారం నాడు బెంగళూరులో ఎల్లో లైన్ మెట్రో సేవల ప్రారంభోత్సవానికి ప్రధాని మోడీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్‌వీ రోడ్ మెట్రో స్టేషన్‌లో ప్రధానికి స్వాగతం పలికిన సిఎం సిద్ధరామయ్య పుష్పగుచ్ఛం అందిస్తూ >>2

## 'అడవితల్లి బాట' పనులు వేగవంతం



### గిరిజన ప్రాంతాల్లో రహదార్ల నిర్మాణంపై నిరంతర పర్యవేక్షణ

### డోలీరహిత గిరిజన నివాసాలు ఉండాలి: డి.సిఎం పవన్

**విజయవాడ,ఆగస్టు10,ప్రభాతవార్తప్రతినిధి:** గిరిజన ప్రాంతాల్లో అడవి తల్లి బాట పేరిట చేపట్టిన నూతన రహదారుల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని, పనులు పూర్తయితే 625 గిరిజన ఆవాసాలకు మెరుగైన రహదారి సౌకర్యం ఏర్పాటవుతుందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అధికారులకు స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రోడ్ల నిర్మాణంపై నిరంతర పర్యవేక్షణ చేయాలని, రెండు వారాలకు ఒకసారి శాఖాపరంగా సమీక్షించి నిర్మాణ పురోగతిపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఆదివారం మధ్యాహ్నం పవన్ కల్యాణ్ గిరిజన ప్రాంతాల్లో రహదారి పనుల స్థితిగతులపై పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి ముఖ్య కార్యదర్శి, కమిషనర్, ఇంజినీరింగ్ అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. పిఎం జన్ మన్ పథకంతో పాటు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, ఉప ప్రణాళిక నిధులు కలిపి రూ.1005 కోట్లతో గిరిజన ప్రాంతాల్లో రహదారుల నిర్మాణం చేపట్టారు. అడవి తల్లి బాట పేరుతో రెండు దశల్లో చేపట్టిన పనుల్లో స్వాతంత్రం వచ్చాక ఇప్పటి వరకు రహదారి సౌకర్యం లేని గిరిజన ఆవాసాలను సైతం అనుసంధానించేలా రోడ్లు నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశారు. అధికారులు ఈ పనుల పురోగతిని వివరిస్తూ పనులు వేగంగా చేయడానికి ఎదురవుతున్న సవాళ్లను, అవరోధాలను అధికారులు తెలిపారు. కొండలపై ఉన్న ఆవాసాలను అనుసంధానిస్తూ కొత్త రోడ్డు రూపకల్పన చేసేందుకు బండరాళ్లను బద్ధలుకొడుతూ ముందుకు వెళ్లేందుకు అధిక సమయం తీసుకొంటోందని తెలిపారు. అదే విధంగా నిటారుగా ఉన్న >>2

## చిక్కుల్లో మాజీ మంత్రి రోజా!



### 'ఆడుదాం ఆంధ్ర'పై విచారణ పూర్తి

### రేపో, మాపో డిజిపికి నివేదిక

**విజయవాడ,ఆగస్టు10,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్సీ ప్రభుత్వ హయాంలో నిర్వహించిన 'ఆడుదాం ఆంధ్రా'పోటీల నిర్వహణపై విజిలెన్స్ విచారణ పూర్తియ్యింది. ఈ నివేదికను ఒకటి రెండు రోజుల్లో డిజిపికి అందచేయనున్నట్లు విజిలెన్స్ విభాగం అధికారుల వర్గాల సమాచారం.. వైఎస్సార్సీ హయాంలో రూ.119 కోట్ల నిధులతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున అవినీతి చోటుచేసుకుందని ఆరోపణలను టిడిపి. బిజెపి, జనసేన వర్గాలు చేస్తున్నాయి. క్రీడా పరికరాల కొనుగోలు,ముగింపు ఉత్సవాల పేరిట భారీ నిధులు దుర్వినియోగం చేశారనే అభియోగాలున్నాయి.ఈ వ్యవహారంలో నాటి మంత్రి ఆర్కె రోజా పాత్ర ఉందని టిడిపి నేతలు ఆరోపించారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఆదేశించడంతో విజిలెన్స్ విభాగం దర్యాప్తు చేపట్టింది'. 'ఆడుదాం ఆంధ్రా'లో జరిగిన అవకతవకలు,నిధుల దుర్వినియోగానికి సంబంధించిన ఆధారాలను విజిలెన్స్ విభాగం సేకరించినట్లు తెలుస్తోంది. ఈ నివేదిక లోని అంశాల ఆధారంగా భాధ్యులపై ప్రభుత్వం చర్యలు తీసుకునే అవకాశం >>2

## నెల్లూరులో విద్యార్థిని ఆత్మహత్య

**నెల్లూరు క్రైమ్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** నెల్లూరు నగరం అన్నమయ్య సర్కిల్లోని జూనియర్ ఇంటర్ కాలేజీలో దారుణం చోటు చేసుకుంది. కళాశాలలో చదువుకుంటూ కళాశాల యాజమాన్యం నిర్వహిస్తున్న హాస్టల్లో ఉంటున్న ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థిని హేమశ్రీ (16) హాస్టల్‌గదిలోనే ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఉమ్మడి చిత్తూరు జిల్లా సత్యవేడు ప్రాంతానికి చెందిన తిరుపాలు కుమార్తె అయిన హేమశ్రీ ఇటీవల కళాశాలలో మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్‌లో చేరింది. చదువుల్లో చురుగ్గా ఉండే ఈ అమ్మాయి హఠాత్తుగా ఆత్మహత్య చేసుకోవడం వెనుక కారణాలు తెలియడం లేదు. మరోవైపు ఈ సంఘటనలో కళాశాల యాజమాన్యం ప్రవర్తించిన తీరు అనేక అనుమానాలకు తావిస్తోంది. హేమశ్రీ ఆత్మహత్యకు పాల్పడిన వెంటనే గుట్టుచప్పుడు కాకుండా కనీసం స్థానిక పోలీస్ స్టేషన్‌కు కూడా సమాచారం ఇవ్వకుండా ఆసుపత్రికి తరలించారు. హేమశ్రీ ఆరోగ్యం బాగోలే >>2





ఆదివారం మంగళగిరి జనసేన కార్యాలయం హెలిప్యాడ్‌వద్ద తెలంగాణ డి.సిఎం భట్టి, మంత్రులు కోమటిరెడ్డి, ఉత్తమ్, పొంగులేటికి మొమెంటోలు అందజేస్తున్న జనసేన నాయకులు

# జనసేన ప్రాంగణానికి తెలంగాణ మంత్రులు

## హెలికాప్టర్‌లో అక్కడ దిగిన భట్టి, కోమటిరెడ్డి, పొంగులేటి, శ్రీహరి

**విజయవాడ,ఆగస్టు10,ప్రభాతవార్తప్రతినిధి:** జనసేన పార్టీ కేంద్ర కార్యాలయ ప్రాంగణంలో ఆదివారం సందడి వాతావరణం నెలకొంది. తెలంగాణ మంత్రులు మంగళగిరిలోని జనసేన పార్టీ ప్రధాన ఆఫీస్ ప్రాంగణానికి విచ్చేశారు. తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వాకిటి శ్రీహరి తదితరులు ఈ బృందంలో ఉన్నారు. ఆదివారంఒక ప్రైవేటు కార్యక్రమానికి హాజరయ్యేందుకు తెలంగాణ మంత్రులు మంగళగిరి వచ్చారు. వారిప్రయాణించిన హెలికాప్టర్ జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలోని హెలి ప్యాడ్‌లో ల్యాండ్ అయింది. ఈ సందర్భంగా జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తరఫున శాసనమండలి విప్ పి.హరిప్రసాద్, ఇతర జనసేన నాయకులు తెలంగాణ మంత్రులకు స్వాగతం పలికారు. అనంతరం కార్యక్రమం ముగిసిన తర్వాత కూడా, తెలంగాణ మంత్రులకు కొండపల్లి బొమ్మలతో కూడిన జ్ఞాపికలు బహూకరించి జనసేన నేతలు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ రాక రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సహృద్భావ వాతావరణానికి ప్రతీకగా నిలిచింది.

# 21 ఒప్పందాలు

>> ప్రైవేటు రంగంలోని వివిధ సంస్థలు ఈ ఒప్పందాలను కుదుర్చుకున్నాయి. అరకు కాఫీ మార్కెటింగ్ సహా వివిధ అటవీ, గిరిజన ఉత్పత్తులకు దేశీయంగా, విదేశాల్లో మార్కెటింగ్ కల్పించేలా ఈ అవగాహనా ఒప్పందాలు కుదిరాయి. రంపచోడవరం ఐటిడిఎ ప్రాంతంలో రబ్బరు సాగును ప్రోత్సహించేందుకు వివిధ మౌలిక సదుపాయాల కల్పన, సాగు విస్తరణ కోసం కేంద్రీయ రబ్బర్ బోర్డు ఐటిడిఎతో ఒప్పందం కుదుర్చుకుంది. గిరిజన ఉత్పత్తుల విక్రయాలు, అరకు కాఫీకి ప్రోత్సాహం కల్పించేందుకుగానూ జిసిసితో ఒప్పందం కుదిరింది. స్థానికంగా డ్వాక్రా మహిళలు రూపొందించిన ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించేందుకు ఈ ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో అరకు కాఫీ కియోస్క్‌ను మెప్మా ద్వారా ఏర్పాటు చేసేందుకు కూడా మరో ఒప్పందం కుదిరింది. ఇక గిరిజన సహకార కార్పొరేషన్ ఉత్పత్తులను అమెరికా లాంటి దేశాల్లో విక్రయించేందుకుగానూ హాతీ సర్వీసెస్ ఎల్ఎల్‌సి కంపెనీతోనూ జిసిసి ఒప్పందం చేసుకుంది. యూఎస్ఎల్‌తోనూ జిసిసిసంస్థ తన రిటైల్ ఆపరేషన్స్ చేపట్టేలా ఈ ఒప్పందం తోడ్పడనుంది. గిరిజన ఉత్పత్తులను ఎపితో దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో విక్రయించేందుకు గానూ ట్రైఫెడ్ ఎపి జిసిసిలు సంయుక్తంగా రీటైల్ షోరూమ్ లను ఏర్పాటు చేసేందుకు ఈ రెండు సంస్థల మధ్య ఒప్పందం కుదిరింది. గిరిజనుల ఉపాధి అవకాశాలను మెరుగుపర్చేందుకు ఉద్దేశించి ఈ ఒప్పందం తోడ్పడ నుంది. అలాగే షోరూములవద్ద అరకు కాఫీ కియోస్క్‌లను ఏర్పాటుచేయాలనికూడా ఒప్పందంలో అవగా హన కుదిరింది. ప్రముఖ కార్పోరేట్ దిగ్గజం టాటా కన్స్యూమర్స్ సంస్థకూడా ఆర్గానిక్ అరకు కాఫీని బ్రాండ్ చేసేందుకు, మార్కెట్ చేసేందుకు జిసిసితో ఒప్పందం చేసుకుంది. చింతపల్లిలో రెడ్ చెర్రీ పండ్ల రైపెనింగ్, ప్రాసెసింగ్ యూనిట్ సహా మౌలిక సదుపాయాల కల్పన కోసం సబ్ కో సంస్థ ఎంఒయూని కుదుర్చుకుంది.

**గిరిజన ప్రాంతాల్లో హోమ్ స్టేల అభివృద్ధికి ఎంఒయూలు.**

ప్రస్తుతం ఉన్న ప్రాంతంతో పాటు అదనంగా 1600 హెక్టార్లలో కాఫీ ప్లాంటేషన్ విస్తరించేందుకు ఐటిసి సంస్థ ఐటిడిఎ పాడేరుతో ఒప్పందం చేసుకుంది. ఇప్పటికే 4010 హెక్టార్లలో స్థానిక రైతుల సహకార సంస్థతో కలిసి ఐటిసి కాఫీని సాగుచేస్తోంది. కాఫీ బోర్డు కూడా గిరిజన ప్రాంతాల్లో కాఫీ సాగు విస్తరణ, నాణ్యమైన కాఫీ పంట ఉత్పత్తి, సాగులో సుస్థిర విధానాల అమలు కోసం ఒప్పందం చేసుకుంది. గిరిజన మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు గ్రామీణ ప్రాంతాల్లో మార్కెటింగ్ కల్పించే అంశంపై ఫ్రాంటియర్ మార్కెటింగ్, ఈజీ మార్ట్ సంస్థలు ప్రభుత్వంతో ఒప్పందాన్ని చేసుకున్నాయి. పసుపు ఉత్పత్తి, వివిధ టర్మరిక్ ఉత్పత్తులకు మార్కెటింగ్‌ను అనుసంధానించటం, ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, ఇతర మౌలిక సదుపాయాల కల్పన కోసం ఎక్విప్ సంస్థ ఐటిడిఎతో ఎంఒయూ కుదుర్చుకుంది. సీజన్ల వారీగా ఉత్పత్తి అయ్యే అటవీ ఉత్పత్తులను గిరిజన మహిళా సంఘాల ద్వారా విక్రయించేందుకు వీలుగా అవగాహన కల్పించేందుకు ఐఎస్బీ సంస్థ మరో కీలకమైన ఒప్పందం చేసుకుంది. ఇక పర్యాటక రంగంలో మౌలిక సదుపాయాల అభివృద్ధిలో భాగంగా గిరిజన ప్రాంతాల్లో హోమ్ స్టేలను ఏర్పాటు చేసేందుకు ఓయో హోమ్స్, హోమీ హట్స్ సంస్థలు ఒప్పందం చేసుకున్నాయి. గిరిజన విద్యార్థుల్లో నైతిక విలువల పెంపుకోసం మార్పు సొసైటీ కూడా ఎంఒయూ చేసుకుంది. అలాగే ప్రకృతి సేద్యం, మార్కెటింగ్ సదుపాయాలు, జీవనోపాధి తదితర అంశాల్లోనూ అవగాహనా ఒప్పందాలు కుదిరాయి. గిరిజన పర్యాటక సర్క్యూట్ అభివృద్ధి ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగు పర్చేందుకు ఏపీ టూరిజం ఫోరం ముందుకు వచ్చింది.



భారతీయ నౌకాదళంలోని అత్యంత శక్తివంతమైన యుద్ధనౌక - త్వరలో విశాఖలో ఆరంభం

# 'అడవితల్లి బాట' పనులు వేగవంతం

>> ప్రాంతాలు కావడంతో రోడ్ల నిర్మాణంలో పలు జాగ్రత్తలు పాటిస్తున్నామన్నారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తూ ఉండటంతో పనుల వేగం తగ్గిందని వివరించారు. 128 రోడ్లు రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో ఉండడం వల్ల అటవీ అనుమతులు కోరగా ఇప్పటికే 98 రోడ్లకు వచ్చాయని తెలిపారు. ఇప్పటి వరకు 186 పనులు చేపట్టగా, మరో 20 పనులు టెండర్ దశలో ఉన్నట్టు అధికారులు వివరించారు. టెక్నికల్ ఎవాల్యుయేషన్ ప్రక్రియ చేపడుతున్నామన్నారు.

ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ స్పందిస్తూ సిఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం - డోలీ రహిత గిరిజన ఆవాసాలు ఉండాలనేలక్ష్యంతో ముందుకు వెళ్తోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వం లోని కేంద్ర ప్రభుత్వం పిఎం జన్ మన్ పథకం ద్వారా రూ.555.6 కోట్లు నిధులు కేటాయించి సహకారం అందించింది. అదే విధంగా జాతీయ ఉపాధి హామీ పథకం నిధులను వినియోగించు కొంటున్నాము. ఇప్పటి వరకూ రహదారి సౌకర్యం లేని ప్రాంతాలలో కొత్తగా రోడ్లు నిర్మిస్తున్నాము. అటవీ శాఖ నుంచి రావలసిన అనుమతులపై త్వరలోనే ఆ శాఖతో సమీక్ష నిర్వహించి ఆ ప్రక్రియను సత్వరమే పూర్తి చేయిస్తాము. డోలీరహిత ఆవాసాలు ఉండాలనే సంకల్పంతో చేపట్టిన విషయాన్ని చెప్పాలి. తద్వారా వారి సహకారం, ప్రోత్సాహం కూడా లభిస్తుంది అన్నారు.

# రవాణా వ్యవస్థ పూర్తిస్థాయిలో విస్తరణ

## గిరిజనుల ఇక్కట్ల తొలగింపునకు కృషి

## రూ. 8570 కోట్ల జాతీయ రహదార్ల పనులు

**విజయవాడ,ఆగస్టు10,ప్రభాతవార్తప్రతినిధి:** రవాణా వ్యవస్థ లేక ఉహించనంతగా అభివృద్ది సాధించని ఏజెన్సీ ప్రాంతంలో రోడ్లు నిర్మించి గిరిజనుల ఇక్కట్లు తీరుస్తామని సిఎం చంద్రబాబునాయుడు పునరుద్ఘాటించారు.గిరిజన సంక్షేమం విషయంలో తమ ప్రభుత్వం చిత్తశుద్ధి అభివృద్దిని కార్యచరణలో పెట్టిందన్నారు.గిరిజన నివాశిత మారుమూల ప్రాంతాలకు ఇకపై రవాణా వ్యవస్థ పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తుందన్నారు. ఈ ప్రాంతాల్లో నేషనల్ హైవే సంస్థ ఆధ్వర్యంలో ఏడాదిలో రూ.200 కోట్లతో 203 గిరిజన గ్రామాలకు 269 కి.మీ. మేర బిటి రోడ్లు వేశామన్నారు. ఆదివాసీ ప్రాంత అభ్యుదయానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై సిఎంఒ ఓ సమాచార పత్రం విడుదల చేసింది.గిరిజన జిల్లాల మీదుగా 515 కి.మీ. పొడవున రూ.8,570 కోట్ల విలువైన జాతీయ రహదారుల పనులు జరుగుతున్నాయని సిఎం వివరించారు. వీటిలో పాడేరు-గొండిగూడ, కొయ్యూరు-చాప్రతిపాలెం, చింతపల్లి, రంపచోడవరం-కొయ్యూరు విబీ-516ని విస్తరణ పనులు, రాయపూర్-విశాఖపట్నం సెక్షన్ విబీ-130దిదీ, భద్రాచలం-కుంవిబీట-30 సెక్షన్, లంబసింగి-పాడేరు, చింతూరు-మోటు సెక్షన్లు, పాడేరు బైపాస్, కొత్త ఫ్లై ఓవర్లు ఉన్నాయి అని సిఎం తెలిపారు.

ఆదివాసీల ఆరోగ్యంపై కూటమి ప్రభుత్వం శ్రద్ధ తీసుకుంటోంది. గిరిజన గ్రామాల్లో వైద్యానికి వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నాం. 1,487 మంది సికిల్ సెల్ రోగులకు నెలకు రూ.10,000 పింఛన్ ఇస్తున్నాం. గర్భిణీలకు పోషకాహార ప్యాకేజీలు, రవాణా సదుపాయం అందిస్తున్నాం. డోలీ మోతలు లేకుండా 76 బర్త్ వెయిటింగ్ హాల్స్ బలోపేతం చేశాం. 35 కొత్త భవనాలు నిర్మాణంలో ఉండగా 15 మరమ్మతులు చేస్తున్నాం. 122 ఫీడర్ అంబులెన్సులు ఏర్పాటుచేశాం. రూ.482 కోట్లతో గిరిజన ప్రాంతాల్లో 5 మల్టీస్పెషాలిటీ హాస్పిటల్స్ ఏర్పాటు చేస్తున్నాం అని సిఎం చంద్రబాబు తెలిపారు. అరకు కాఫీ ప్రపంచవ్యాప్తం కావాలనేది తమ ప్రభుత్వ ఉద్దేశ మన్నారు.. అరకు కాఫీ నేను ప్రమోట్ చేసిన బ్రాండ్. ప్యారిస్‌లో కూడా అరకు కాఫీ స్టాల్ ఏర్పాటు చేశాం. పాడేరు ఏజెన్సీలోని 11 మండలాల్లో 2.58 లక్షల ఎకరాల్లో కాఫీ సాగు అవుతోంది. దీనిపై 2.46 లక్షల మంది ఆధారపడి జీవిస్తున్నారు. మరో లక్ష ఎకరాల్లో కొత్తగా కాఫీ తోటలు పెంచాలని ప్రయత్నం చేస్తున్నాం.1.80 లక్షల ఎకరాల్లో చెర్రీ సాగు చేసి 90,000 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సాధిస్తున్నారు. మన గిరిజన రైతన్నలు మామిడి, సపోటా, జీడిపప్పు, పనస, నేరేడు, నిమ్మ, సీతాఫలమే కాదు కుంకుమవంటి పంటలు సాగుచేసి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఒకప్పుడు ఏజెన్సీ అంటే గంజాయి ప్రాంతమని చెడుగా భావించేవారు. గత ప్రభుత్వం స్వచ్ఛమైన ఏజెన్సీలను కలుషితం చేసింది. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక ఏజెన్సీలోనే కాదు రాష్ట్రంలో ఎక్కడా గంజాయి మాట వినపడటంలేదు అని సిఎం చంద్రబాబు తెలిపారు.పోటీ పరీక్షలకు ఎస్టీ విద్యార్థులను సిద్ధం చేయడానికి రూ.4.5 కోట్లు ఖర్చు చేస్తున్నాం. విశాఖ, విజయవాడ, తిరుపతిలో స్టడీ సర్కిళ్లు ఏర్పాటు చేస్తున్నాం. రూ.150 కోట్లతో రెసిడెన్షి యల్ పాఠశాల భవనాలు వసతి గృహాలుగా మార్చుతున్నాం. రూ.64 కోట్ల వ్యయంతో ఐటిడి పాడేరులో 418 పాఠశాల భవనాల నిర్మాణాలు చేపట్టాం. పాడేరులో ప్రభుత్వ మెడికల్ కాలేజీతో పాటు ఆస్పత్రి నిర్మాణం చేపట్టాం. ఐటిడిఎ రంపచోడవరంలోని వైరామవరం మండలాన్ని పరిపా లనా సౌలభ్యం కోసం 2 మండలాలుగా విభజించాలని నిర్ణయం తీసుకున్నాం. వీటితో పాటు రూ.50 కోట్లతో సీతంపేట, పార్వతీపురం, రంపచోడవరం, కేఆర్‌పురం, శ్రీశైలం ఐటిఇఎ పరిధిలో మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రులు నిర్మిస్తున్నాం. త్వరలోనే వీటిని పూర్తి చేసి గిరిజనులకు అందుబాటులోకి తెస్తాం అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

ఆర్థిక సమస్యలు ఉన్నా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. ఆగస్టు 15 నుంచి స్త్రీశక్తి పథకం ద్వారా ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నాం. మా గిరిజన ఆడబిడ్డలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణం చేయవచ్చు. రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశాం. ఏజెన్సీలో 7 క్యాంటీన్ల ద్వారా భోజనం అందించే ఏర్పాట్లు చేస్తున్నాం. ఈ నెలాఖరున మెగా డిఎస్సీ ద్వారా టీచర్ల నియమాకం భర్తీచేస్తాం. ఇప్పటికే రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూలు కుదుర్చుకున్నాం. ఈ పెట్టుబడుల ద్వారా 9 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి. 5 వేల మంది గిరిజన మహిళలకు ఏడాదికి రూ.లక్ష ఆదాయం వచ్చేలా చేస్తాం అని ముఖ్యమంత్రి అన్నారు.1483 గిరిజన హ్యాబిటేషన్లకు రూ.2,850 కోట్ల వ్యయంతో గ్రామీణ సడక్ యోజన కింద ప్రతి ఊరికి రోడ్డు వేస్తాం. రూ.1938 కోట్ల వ్యయంతో ఐటిడిఎలో గిరిజనుల ఆదాయం పెంచే మార్గాలు చూపిస్తాం. రూ.8575 కోట్లో వ్యయంతో 515 కిలోమీటర్ల రహదారులు పూర్తి చేస్తాం. రూ.19,411 కోట్లతో 472 కిలోమీటర్లు అంతర్జాతీయ ప్రమాణాలతో రోడ్లు వేస్తాం. ఎకో టూరిజం కోసం రూ.10 కోట్లు మంజూరు చేస్తాం. విజయనగరం జిల్లా కురుపాంలో ట్రైబల్ ఇంజనీరింగ్ కాలేజ్ పనులు జరుగుతున్నాయి అన్నారు. అరకు, లంబసింగి, మారేడుమిల్లి ప్రాంతాలను టూరిజం క్లస్టర్లుగా తయారుచేస్తాం. రాబోయే రోజుల్లో స్థానికంగా 1000 వరకూ హోమ్ స్టేలు ఏర్పాటు చేసుకునేలా ఆర్థిక సాయం చేస్తాం. పాడేరులో మోదకొండమ్మ ఆలయం అభివృద్ధికి రూ.2 కోట్లు మంజూరు చేస్తున్నాం. స్థానికంగా మహిళా శిశు సంక్షేమం కింద 96 అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు చేస్తాం. విశాఖ జిల్లాలో గిరిజనులందరికీ గ్రామీణ ఆవాజ్ యోజన కింద 54 వేల ఇళ్లు మంజూరు చేస్తాం అన్నారు.

## 847 ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీలకు పిఐసి కమిటీలు

**విజయవాడ,ఆగస్టు10,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా 847 ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీలకు పిఐసి కమిటీలను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.847 సొసైటీలకు ఛైర్‌పర్సన్‌లు సభ్యులను నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. వీరంతా వచ్చే ఏడాది జనవరి30 వరకు పదవిలో కొనసాగనున్నట్లు స్పష్టం చేసింది. ఈ మేరకు తగు కార్యచరణ సిద్దంచేయాలని సహకారశాఖ కో ఆపరేటివ్ సొసైటీల కమీషనర్‌ను ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్ ఆదేశించారు.

## హాంద్రీ నీవా లో కృష్ణమ్మ పరవళ్లతో మనసు పులకరిస్తోందంటూ సిఎం చంద్రబాబు ట్వీట్..

**విజయవాడ,ఆగస్టు10.ప్రభాతవార్తప్రతినిధి:** రాయలసీమలోని నాలుగు ఉమ్మడి జిల్లాల్లో 6 లక్షల ఎకరాలకు సాగు నీరందించే హంద్రీ నీవా ప్రాజెక్టులో కృష్ణమ్మ పరవళ్లు చూసి నా మనసు పులకరిస్తోంది. ప్రతి ప్రాజెక్టు నిండేలా.. ప్రతి చెరువుకు నీరందేలా.. చివరి భూములను సైతం తడిపేలా.. అత్యధిక సామర్థంతో హంద్రీనీవా కాల్వల్లోని నీటి ప్రవాహాలు రైతన్నల ఆశలను, ఆకాంక్షలను తీరుస్తున్నాయి. రికార్డు సమయంలో కాల్వల విస్తరణ చేపట్టిన కారణంగానే ఈ సీజన్లో చివరి భూములకు నీరందించాలనే మా కల సాకారమవుతోంది. రైతుల సంతోషం మా సంకల్పానికి మరింత బలాన్నిస్తోంది.

### వారం - వర్జ్యం

11-08-2025, సోమవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
శ్రావణ మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, కృష్ణపక్షం
విదియ ఉ.10.32
శతభిష మ.12.58
వర్జ్యం : సా.5.25-6.31
దు.ము.12.39-1.30, మ.3.12-4.03
శుభసమయం : ఉ.9.10-9.45, సా.6.30-7.15
రాహుకాలం - ఉ.7.30-9.00

### వార్తాఫలం

**మేషం :** ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న అవకాశాలు లభిస్తాయి. ఆభరణాలు కొనుగోలుచేస్తారు.

**వృషభం :** బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. షేర్లు క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**మిథునం:** గతంలో మీకు సహాయం చేసిన వారికి ఉప్పుడు మీరు మీవంతు సహాయసహకారాలు అందిస్తారు.

**కర్కాటకం:** నూతన కార్యక్రమాలకు శ్రీకారంచుడతారు. వివాదాలకు దూరంగా ఉండండి.

**సింహం:** నూతన పెట్టుబడులకు అనుకూలకాలం. ముఖ్యమైన పనులలో తొందరపాటు వద్దు.

**కన్య :** ఉద్యోగులకు అనుకోకుండా బదిలీలు ఉంటాయి. కాంట్రాక్టులు దక్కుతాయి.

**తుల :** రాజకీయ, పారిశ్రామిక రంగాల లోని వారికి విదేశీ పర్యటనలు ఉంటాయి.

**వృశ్చికం:** సోదరులనుండి శుభవార్తలు అందుకుంటారు. జీవితభాగస్వామి సహాయసహకారాలు అందుకుంటారు.

**ధనుస్సు:** ఇంటిలో శుభకార్యాల ప్రస్తావన. అహ్లాదకరమైన వాతావరణాన్ని నెలకొల్పుతుంది.

**మకరం:** దూరప్రాంతాలలో ఉన్న మీవారి క్షేమసమాచారం ఆనందానికి కారణం అవుతుంది.

**కుంభం:** అనేకాంశాలు అనుకూలంగా ఉన్నా నిష్కారణమైన చికాకులు కొంత అశాంతికి గురిచేస్తాయి.

**మీనం :** జీవితభాగస్వామితో స్వల్ప విభేదాలు తలెత్తుతాయి. సంతాన పురోభివృద్ధి బాగుంటుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# బెంగళూరు మెట్రోలో ప్రధాని

>> ఆయన చేతిని పట్టుకుని ఆప్యాయంగా పలకరించారు. ఇక డిప్యూటీ సిఎం డికె శివకుమార్ అయితే, ప్రాజెక్టు వివరాలను ప్రధానికి ఎంతో ఉత్సాహంగా వివరించారు. కార్యక్రమం పూర్తయ్యాక ముగ్గురు నేతలు కలిసి కొత్త మెట్రో రైలులో ప్రయాణించారు. ఆర్‌వీ రోడ్ స్టేషన్ నుంచి బొమ్మనహళ్లి వరకు సాగిన 19.15 కిలోమీటర్ల ఈ ప్రయాణంలో ప్రధాని మోడీకి ఇరువైపులా సిద్ధరామయ్య, శివకుమార్‌లు కూర్చున్నారు. ప్రయాణమంతా ముగ్గురూ ఎంతో సరదాగా ముచ్చటించుకున్నారు. డికె శివకుమార్ మెట్రో రైలు నుంచి బయటకు చూపిస్తూ ప్రధానికి పలు విషయాలు వివరిస్తున్న దృశ్యాలు కనిపించాయి. నేతల మధ్య నవ్వులు విరిశాయి. రాజకీయ వైరాన్ని పక్కనపెట్టి వారు ఇలా కలిసిపోయి ముచ్చటించుకోవడం చూసి అందరూ ఆశ్చర్యపోయారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయ్యాయి. ఈ కార్యక్రమానికి ముందు ప్రధాని మోడీ క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి టికెట్ కొనుగోలు చేశారు. అనంతరం ఎల్లో లైన్ మెట్రో సేవలకు పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఈ మార్గం బెంగళూరు సెంట్రల్ డిస్ట్రిక్ట్‌ను టెక్ హబ్ అయిన ఎలక్ట్రానిక్స్ సిటీతో కలుపుతుంది. ప్రధానితో పాటు ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 16 మంది విద్యార్థినులు, 8 మంది చిన్నారులు, 8 మంది మెట్రో కార్మికులకు ఈ రైలులో ప్రయాణించే అవకాశం దక్కింది. ప్రయాణంలో వారితో కూడా ప్రధాని ముచ్చటించారు.

# చిక్కుల్లో మాజీ మంత్రి రోజా

>> ఉంది. వైఎస్సార్సీ పరిపాలనసాగించిన చివరిఏడాదిలో ఆడుదాం ఆంధ్ర పేరిట క్రీడలను నిర్వహించి... అందులో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడినట్లు టిడిపి నేతలు ఆరోపించారు. కూటమి అధికారంలోకి రాగానే దీనిపై విచారణకు ఆదేశించారు. ప్రభుత్వ కార్యక్రమం పేరుతో స్పోర్ట్స్ కిట్లు, యాప్, టీ షర్టులు, బ్రోచర్లు, క్రీడల నిర్వహణ, రవాణా, ఫుడ్ అండ్ ప్రైజ్ మనీ,ముగింపు రోజు ఏర్పాట్లు...ఇలా మొత్తం రూ.119 కోట్లు ఖర్చు చేసినట్లు ఆరోపణలు వచ్చాయి.అప్పటి మంత్రి రోజా,నాటి శాప్ ఛైర్మన్ సిద్ధార్థరెడ్డి చెప్పిన వారికి వర్కర్ ఆర్డర్లు,నచ్చిన వారికి ప్రాజెక్టులు ఇవ్వడం ద్వారా భారీగా వెనకేసుకున్నారన్న ఆరోపణలు వచ్చాయి. దీనిపై విజిలెన్స్ విచారణ చేపట్టింది. ఆడుదాం ఆంధ్రాలో చేసినఅవినీతిపై పూర్తి స్థాయి దర్యాప్తు జరుగు తుందని.. ఆగస్టు 10 తర్వాత మాజీ మహిళా మంత్రి ఏ క్షణంలోనైనా అరెస్ట్ కావచ్చన్నారు. శాప్ ఛైర్మన్ రవినాయుడు ఆంధ్రాలో జరిగిన స్కాంపై...నేడో...రేపో విజిలెన్స్ విభాగం అధికారులు డిజిపికి నివేదిక సమర్పించనున్నారు. ఆడుదాం ఆంధ్రాలో జరిగిన అవకతవకలు,నిధుల దుర్వినియోగం మూలాలను వెలికి తీసినట్లు సమాచారం. నివేదికలో అంశాలఆధారంగా ప్రభుత్వం..భాధ్యులపై చర్యలు తీసుకోనుంది. రూ.19 కోట్లతో వైఎస్సార్సీ ప్రభుత్వం చేపట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భారీగా అవినీతి చోటు చేసుకుందని ఆరోపణలు ఉన్నాయి. పరికరాల కొనుగోలు,ముగింపు ఉత్సవాల పేరిట భారీగా దోచుకున్నారనే విమర్శలు వెల్లువెత్తిన నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాలతో విజిలెన్స్ విభాగం దర్యాప్తు చేసింది.

# సాగర్ ఎడమ కాలువకు గండి

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త :** నీటిపారుదల శాఖ అధికారులు కళ్ళు మూసుకున్నారు ఎడమకాలపై దించి ఉన్న గేట్లను ఎత్తకుండానే నీటిని విడుదల చేయడంతో ఒక్కసారిగా కాలువ గండిపడి వందలాది ఎకరాల్లో సాగులో ఉన్న వరి పంటకు నష్టం జరిగింది వేంసూరుమండలం కుంచపర్తి వద్ద ఆదివారం తెల్లవారుజామున ఈ సంఘటన చోటుచేసుకుంది ఎగువన కురుస్తున్న వర్షాలకు నాగార్జునసాగర్ జలాశయం నిండిపోవడంతో పాలేరు రిజర్వాయర్‌కు నీటిని విడుదల చేశారు దీంతో పాలేరు రిజర్వాయర్ నుంచి నీటిని ఇటీవల సాగర్ ఎడమ ప్రధాన కాలువకు వదిలారు మంత్రులు అట్టహాసంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు కానీ అధికారులు నిరక్ష య్ల వహించడం వలన కనీసం నీళ్ళు వదిలే సమయంలో కాలువలను పరిశీలించి ఎక్కడెక్కడ గేట్లున్నాయి వాటి పరిస్థితి ఏంది అనే విషయాన్ని కూడా పరిశీలించకపోవడంతో సాగర కాలువకు గండి పడింది.

# బిజెపి ఆధ్వర్యంలో తిరంగా యాత్రలు ఆరంభం

**విజయవాడ,ఆగస్టు10,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా బిజెపి తిరంగా ర్యాలీలు తీస్తుంది. ఈ నెల 14వ తేదీ వరకు తిరంగా యాత్రలు జరుగనున్నాయి. ఆదివారం ఈ యాత్రలును బిజెపి ప్రారంభించింది. స్థానికంగా స్వాతంత్ర్య సమర యోధులు విగ్రహాలు పరిశుభ్రం చేయాలని, స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాల వద్ద వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి అంజలి ఘటించాలని నిర్ణయించింది. అలాగే,వీర మరణం పొందిన సైనికులు కుటుంబాలను పరామర్శించి, అంజలి పటించాలని ప్లాన్ చేస్తుంది. ఇక ఆగస్టు 14వ తేదీన రాత్రిని ఒక కాళరాత్రిగా జాతీయవాదులు అందరం భావిస్తామని బిజెపి నేతలు పేర్కొంటున్నారు. ఆగస్టు 14న జిల్లా స్థాయిలో విభజన సమయంలో ఏర్పడిన పరిస్థితులపై ఒక ఎగ్జిబిషన్ ఏర్పాటు వేయాలి. ఆగస్టు 14న సాయంత్రం క్యాండిల్ లేదా కాగడాలతో మౌన ర్యాలీలు తీయాలని సూచించారు. ఆగస్టు 13 నుంచి 15 వరకు బిజెపి శ్రేణుల ఇళ్ళపై కుటుంబ సభ్యులతో కలిసి జెండా ఆవిష్కరణలు చేసి సెల్ఫీ తీసుకోవాలని చెప్పారు. పార్టీ కార్యాలయంలో,బహిరంగ ప్రదేశాల్లో పతాక ఆవిష్కరణలకు స్థానికులను భాగస్వామ్యం చేసి ఒక పండుగ వాతావరణంలో స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించడానికి ప్లాన్ చేస్తుంది.

# నెల్లూరులో విద్యార్థిని ఆత్మహత్య

>> దని ఆసుపత్రిలో చేర్పించామని తల్లిదండ్రులకు తప్పుడు సమాచారం ఇచ్చినట్లు మృతురాలి బంధువులు ఆరోపించారు. ఆత్మహత్య జరిగిన వెంటనే కళాశాలకు వారం రోజులు పాటు సెలవులు ఇస్తూ విద్యార్థులు తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వడం వెనక కూడా ఏదో బలమైన కారణం కనిపిస్తోందని ఆరోపణలు వస్తున్నాయి. హేమశ్రీ తల్లిదండ్రులు కాలేజీ వద్దకు చేరుకుని ఆందోళనకుదిగారు. సమాచారం అందుకున్న వేదాయపాలెం సిఐ కె శ్రీనివాసరావు తన సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడిన విషయం తమ దృష్టికి కూడా తీసుకురావలేదని తెలిపారు. కళాశాలలో సమాచారం అందించేందుకు కూడా ఎవరు అందుబాటులో లేకపోవడం విచారకరం అన్నారు. బాలిక తల్లిదండ్రులు ఫిర్యాదు చేస్తే కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీంతో బాలిక తల్లిదండ్రులు బంధువులు ఆందోళనలను విరమించారు.

**కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి**

అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ప్రవేట్ జూనియర్ కళాశాల హాస్టల్‌లో ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థిని మృతిపై సమగ్ర విచారణ జరపాలని, విద్యార్థిని ఆత్మహత్యకు కారణమైన కళాశాల గుర్తింపును రద్దు చేయాలని, ఈ ఘటనకు బాధ్యులైన సిబ్బంది కళాశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని పేరెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు శిఖరం నరహరి, జి ఈశ్వరయ్యలు డిమాండ్ చేశారు.

# వారం గడచినా తేలని సినీ సమ్మె

## ఉద్రిక్తలకు దారితీస్తున్న షూటింగ్‌లు

## విరమించేది లేదంటున్న ఫిలిం ఫెడరేషన్

## ఇతర రాష్ట్రాలపైనా 'తెలుగు సమ్మె' ప్రభావం

**హైదరాబాద్, అగస్టు 10, ప్రభాతవార్త :** తెలుగు చలనచిత్ర పరిశ్రమలో కార్మికులు చేస్తున్న సమ్మె రానురాను బిగుస్తోంది. వేతనాల పెంపు కోసం చిత్ర పరిశ్రమకు చెందిన కార్మికులు, ఉద్యోగులు చేస్తున్న సమ్మె శనివారం నాటికి ఆరవ రోజుకు చేరుకుంది. సినీ కార్మికులకు వేతనాల పెంపు విషయంలో నిర్మాతల మండలికి, కార్మిక సంఘాలకు మధ్య నెలకొన్న వివాదం కారణంగా షూటింగ్‌లన్నీ నిలిచిపోయాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు, ఇతర రాష్ట్రాల్లో సైతం ఈ సమ్మె సినీ షూటింగ్‌లపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఎక్కటిక్కడ సినిమా, వెబ్ సిరీస్, లఘు చిత్రాలకు సంబంధించిన షూటింగ్‌లు బంద్ అయ్యాయి. దీనికితోడు కొన్నిచోట్ల జరుగుతున్న షూటింగ్‌లను అడ్డుకోవడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది.

ఫిల్మ్ ఫెడరేషన్ నిర్ణయం మేరకు కార్మికులు షూటింగ్‌లకు హాజరుకావడం లేదు. వేతనాలు పెంచిన వారికి మాత్రమే పని చేస్తామని స్పష్టం చేస్తున్నారు. ఈ క్రమంలోనే హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో ఉస్తాద్ భగత్ సింగ్ షూటింగ్‌ను అడ్డుకోవడం పెద్ద వివాదంగా మారింది. అంతేకాకుండా సారథి స్టూడియోస్‌లో జరుగుతున్న సీరియల్ షూటింగ్‌ను అడ్డుకునే క్రమంలో కాస్ట్యూమర్స్ యూనియన్‌కు చెందిన ఇద్దరి మధ్య గొడవ చోటుచేసుకుంది.

యూనియన్ కార్యదర్శి నరసింహా, సభ్యుడు సత్యనారాయణ మధ్య జరిగిన వాగ్వాదం దాడి వరకూ వెళ్లింది. దీనిపై పోలీస్ స్టేషన్లో కేసు కూడా నమోదు అయింది. హీరోలకు వందల కోట్లు ఇచ్చే నిర్మాతలు, తమకు రోజువారీ వేతనం 100 రూపాయలు పెంచడానికి ఎందుకు వ్యతిరేకిస్తున్నారని సినీ కార్మికులు ప్రశ్నిస్తున్నారు. గత నాలుగేళ్లుగా వేతనాల పెంపు గురించి అడగలేదని, ఇప్పుడు అడిగితే పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముంబై నుంచి డాన్సర్లు, హెయిర్ డ్రెస్సర్లు, లైట్‌మెన్లను తీసుకొచ్చే ఖర్చులో సగం తమకిచ్చినా తమ జీవితాలు మెరుగు పడతాయని అంటున్నారు. తక్కువ వేతనాలతో కాలం గడుపుతున్నామని, ఉద్యోగులకు ఎవరికైనా నెల మొత్తం జీతం వస్తే, తమకు నెలలో సగం రోజులు కూడా పని ఉండదని, అందుకే వేతనాలు పెంచాలని కోరుతున్నామని చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో కార్మిక సంఘాలు, నిర్మాతల మండలి ఒకరిపై ఒకరు ఆరోపణలు, సవాళ్లు విసురుకుంటున్నాయి. కార్మికుల సమ్మెకు స్పందించిన నిర్మాతల మండలి కూడా గట్టిగా సమాధానం ఇస్తోంది.

యూనియన్ల నుంచి మాత్రమే కార్మికులను తీసుకోవాల్సిన అవసరం లేదని, దేశంలో ఎక్కడైనా లోకల్ టాలెంట్ అందుబాటులో ఉన్నప్పుడు ముంబై, చెన్నై నుంచి కూడా తీసుకొని షూటింగ్‌లు పూర్తి చేస్తామని అల్టిమేటం ఇచ్చారు. వేతనాలు పెంచే విషయమై ఇప్పటికీ స్పష్టమైన నిర్ణయం తీసుకోలేదని తెలుస్తోంది. ఫిల్మ్ ఫెడరేషన్ నేతలు లేబర్ కమిషనర్‌ను కలిసి ఈ సమస్యను విన్నవించారు.

చిరంజీవిని కలిశారు. ఇతర సినీ పెద్దలతోనూ చర్చలు జరుపుతున్నారు. కానీ ఇవేవీ పరిష్కారం దిశగా అడుగులు ముందు పడడం లేదు. పైగా తమ అనుమతి లేనిదే షూటింగ్‌లు నిర్వహించడానికి వీలులేదని, అలా కాదని జరిపితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని నిర్మాతల మండలి హెచ్చరించింది.

# రేపల్లెకు రైళ్లు రద్దు

**హైదరాబాద్, ఆగస్టు10, ప్రభాతవార్త:** తెనాలి నుంచి రేపల్లె వరకు వెళ్లే ప్యాసింజర్లను రద్దు చేస్తున్నట్లు రైల్వే అధికారులు పేర్కొన్నారు. చందూర్- తెనాలి- పెద్ద వడ్లమూడి నడుమ రైల్వే ట్రాక్ మరమ్మతుల నేపథ్యంలో ఈ నెల 24 వరకు రాకపోకలను నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ప్రయాణీకులు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా వెళ్లాలని సూచించారు. పనులు పూర్తికాగానే యధావిధిగా రాకపోకలు సాగుతాయని వివరించారు.

# ఉప రాష్ట్రపతి పదవికి సిక్కోలు వాసి నామినేషన్

**జలుమూరు (శ్రీకాకుళం జిల్లా), ఆగష్టు 10 ప్రభాతవార్త:** జింహాకో రుచి, బుర్రకో బుద్ధి అనేది నానుడి.



ఇక్కడ రుచుల సంగతేమో గానీ ఆ బుర్రకి వచ్చిన ఆలోచన మాత్రం గమనార్హం. కొడితే కుంభ స్థలాన్ని కొట్టాలి అనుకున్నాడో లేక ఏదో ఒక రకంగా సెన్సేషన్ అవ్వాలని అనుకున్నాడో ఏకంగా ఉప రాష్ట్రపతి పదవికి నామినేషన్ దాఖలు చేశాడు. శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట నియోజక వర్గం జలుమూరు మండలం శ్రీముఖలింగం గ్రామానికి చెందిన నాయుడు గారి రాజశేఖర్ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా నామినేషన్ వేశారు. నామినేషన్ పత్రాలను న్యూఢిల్లీలోని ఉపరాష్ట్రపతి ఎన్నికల అధికారికి అందచేశారు. గతంలో కూడా ఈయన ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీగా రెండుసార్లు (2017,2022) పోటీ చేశారు. కానీ గెలవలేదు.

# బసవ ఎక్స్‌ప్రెస్ ఘటన పరిశీలనకై వస్తున్న లక్నో ఆర్‌డిఎస్‌ఓ ప్రత్యేక బృందం

## యాంత్రిక లోపం నిర్ధారణే కీలకం

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 10,ప్రభాతవార్త:** రాయలసీమ జిల్లాల మీదుగా మైసూర్- బాగల్‌కోట్-మైసూర్ మధ్య తిరిగే బసవ ఎక్స్‌ప్రెస్‌లో ఏర్పడిన యాంత్రిక లోపాన్ని గుర్తించేందుకు లక్నోలోని రిసెర్చ్ డిజైన్ స్టాండర్ ఆర్గనైజేషన (ఆర్‌డిఎస్‌ఓ)కోచింగ్ విభాగం డైరెక్టరెట్ బృందం వస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. గత ఆరురోజులుగా రైల్వే యంత్రాంగానికి ముఖ్యంగా యాంత్రిక విభాగానికి అంతుబట్టని బసవ ఎక్స్‌ప్రెస్ ఫార్మేషన్‌లో ఏర్పడిన బ్రేకింగ్ లోపంతో బసవ ఎక్స్‌ప్రెస్ ఫార్మేషన్ రేక్‌ను రైల్వే ఉన్నతాధికారుల ఆదేశాలతో హుబ్లీ వర్క్ షాప్‌కు తరలించిన విషయం పాఠకులకు విదితమే. జర్మనీ దేశపు అత్యాధునిక యాంత్రిక, సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన లింక్ హాఫ్ మెన్ బుష్(ఎల్ఎహెచ్‌బి) బోగీలు కలిగిన బసవ ఎక్స్‌ప్రెస్ ఈనెల 5నుంచి 7వరకు మైసూర్-బాగల్‌కోట్-ఆదోని చేరుకునే వరకు రైలు బ్రేకింగ్ సిస్టమ్‌లో ఏర్పడిన లోపం కారణంగా మొరాయిస్తున్న బసవ ఎక్స్‌ప్రెస్ 28 చోట్ల ఈ కారణంగా నిలిచిపోయింది. గుంతకల్లు రైల్వే డివిజన్ అధికార యంత్రాంగం విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, అనంతరం బోర్డు ఆదేశాల మేరకు తదుపరి చర్యలలో భాగంగా లక్నోలోని ఆర్‌డిఎస్‌ఓ కోచింగ్ డైరెక్టర్,డైరెక్టరేట్ బృందం బసవ ఎక్స్‌ప్రెస్ బ్రేకింగ్ విధానంలో ఏర్పడిన లోపాన్ని గుర్తించే పనిలో పడ్డారు. ఇందులో భాగంగా బసవ ఎక్స్‌ప్రెస్ ఎల్‌హెచ్‌బీ బోగీ ఫార్మేషన్ బ్రేకింగ్ విధానంలో బ్రేకింగ్ కంట్రోల్ ప్యానెల్, పైప్‌లైన్లు, బ్రేక్‌ప్రెషర్, ఎఫ్‌పి, బ్రేకింగ్ డిస్క్‌లను ఆర్‌డిఎస్‌ఓ బృందం,హుబ్లీ వర్క్ షాప్,డివిజన్‌లకు చెందిన మెకానికల్ ఉన్నతాధికారులు, సీనియర్ సబార్డినేట్లు, యాంత్రిక విభాగంలో ముఖ్యంగా బోగీల మరమత్తుల నిర్వహణలో నైపుణ్యంగల టెక్నీషియన్‌లు బసవ ఎక్స్‌ప్రెస్‌లో ఏర్పడిన యాంత్రికలోపాన్ని సునిశితంగా పరిశీలించి నిర్ధారించే అవకాశం ఉంది.

# 'కన్నీటి రణం' ఉత్తమ కవితగా ఎన్నిక

**విజయవాడ,ఆగస్టు10,ప్రభాతవార్తప్రతినిధి:** ఎక్స్ రే.సాహిత్య,సాంస్కృతిన సంస్థ జాతీయ స్థాయి లో నిర్వహించిన కవితల పోటీల్లో మానుకోట(తెలంగాణ) కు చెందిన అక్షరం ప్రభాకర్ రచించిన కన్నీటి రణం కవిత ఉత్తమ కవితగా ఎన్నిక కాబడినది. ఈ కవికి పది వేల రూపాయిలు నగదు తో ఎక్స్ రే అవార్డు.. బహుకరిస్తారు. ..ఎక్స్ రే సంస్థ.పత్రిక ప్రతిష్టాత్మకంగా గత 44 సంవత్సరాలుగా క్రమం తప్పకుండా ఈ పోటీలు నిర్వహిస్తుంది. ఈ పోటీల్లో కె ఎముని సురేష్ పిళ్ళై(హైదరాబాదు) కవిత అక్షర జీవాత్మ , మామిడిశెట్టి శ్రీనివాసరావు (దొడ్డిపట్ల) ..గెలుపోటముల ఆట.., డాక్టర్ రాధశ్రీ(నాగారం) ..నవవేదం.., అవ్వారు శ్రీధర్ బాబు(నెల్లూరు) ..కదలాల్సిన అవసరం.., చిత్రాడ కిషోర్ కుమార్(విజయవాడ) ..రాయబడని ఉత్తరం.., జాగరాపు శంకర రావు(జగపతి నగరం) ..మెతుకు పురాణం శ్రీకంఠస్పూర్తి(విజయవాడ) ..ఒక వసంతం కోసం.., దుప్పటి రమేష్ బాబు(నెల్లూరు) ..ఊపిరి దాచిన పేజి.., దవళేశ్వరపు రవికుమార్(విశాఖపట్నం) ..స్వేఛ్ఛాజగతికి.., డాక్టర్ కోరుప్రోలు హరనాథ్(హైదరాబాదు),మరణ సోపానంలు ఉత్తమ కవితా అవార్డులకు ఎన్నికయ్యాయి. సర్వజిత్ కవితల పోటీకి న్యాయనిర్ణేతగా వ్యవహరించారు. త్వరలో విజయవాడలో జరిగే బహుమతి ప్రదానోత్సవ సభలో వీరిని నగదు, శాలువ, జ్ఞాపికతో సత్కరించనున్నారు.

# ప్రతి ఛాయాచిత్రమూ కళాత్మక సందేశమే

## ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

## ఫొటోగ్రఫీ పోటీలకు అనూహ్య స్పందన

## విజేతలను ఎంపిక చేసిన న్యాయనిర్ణేతలు

## 19న బహుమతుల ప్రదానం



ఛాయా చిత్ర ప్రదర్శనను పరిశీలిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ

**విజయవాడ,ఆగస్టు10,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం (ఆగస్టు 19) సందర్భంగా నిర్వహించిన ఫొటోగ్రఫీ పోటీలకు ఫొటోగ్రాఫర్ల నుంచి అనూహ్య స్పందన లభించిందని, అత్యుత్తమ ఛాయాచిత్రాలతో ఎంట్రీలు పంపడం, ఫొటోగ్రాఫర్ల కళాత్మక ప్రతిభకు నిదర్శనమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. ఫొటోగ్రఫీ పోటీలకు వచ్చిన ఎంట్రీల్లో విజేతలను నిర్ణయించేందుకు న్యాయ నిర్ణేతల బృందం విజయవాడ రాష్ట్ర ప్రభుత్వ అతిథి గృహంలో ఎంట్రీలను పరిశీలించారు. అనంతరం విజేతలను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఫొటోలను పరిశీలించేందుకు విచ్చేసిన జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ ఫొటోగ్రాఫర్లను మరింత ప్రోత్సహించి వారిలో ప్రతిభను వెలికితీసేందుకు ఫొటోగ్రఫీ పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో మొదటి విభాగం కింద జిల్లాలోని పర్యాటక ప్రాంతాలు, స్వచ్ఛాంధ్ర/స్వచ్ఛ ఎన్‌టీఆర్, యోగాంధ్ర అంశాలకు సంబంధించి ఫొటో ఎంట్రీలు పంపారన్నారు. రెండో విభాగంలో తల్లికి వందనం/విద్య, ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్లు, దీపం 2 ఉన్నాయని, మూడో విభాగంలో అత్యుత్తమ న్యూస్ ఫొటో ఎంట్రీలను పంపారన్నారు. ఎంట్రీలకు వచ్చిన ప్రతి చిత్రం ఫొటోగ్రాఫర్ల కళాత్మకతను స్ఫురిస్తోందన్నారు. ఆదివారం ఆరుగురు సభ్యులతో కూడిన న్యాయనిర్ణేతల బృందం ఎంట్రీలను పరిశీలించి ప్రతి విభాగంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ, ప్రోత్సాహక బహుమతులకు విజేతలను నిర్ణయించేందుకు ఫొటోలను పరిశీలించి ఎంపిక చేయడం జరిగిందన్నారు. విజేతలకు ప్రతి విభాగంలో ప్రథమ (రూ. 10 వేలు), ద్వితీయ (రూ. 7,000), తృతీయ (రూ. 4 వేలు) బహుమతులతో పాటు రూ. 2 వేలు చొప్పున ఆరుగురికి ప్రోత్సాహక బహుమతులను అందజేస్తామన్నారు. ఈ నెల 19వ తేదీన ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకల్లో భాగంగా ఫొటోగ్రాఫర్లను సత్కరించి బహుమతులను ప్రదానం చేయడం జరుగుతుందన్నారు. న్యాయనిర్ణేతల బృందంలో సభ్యులైన ఐ అండ్ పీఆర్ అధికారి కె.రవి, అంతర్జాతీయ ఫొటో జర్నలిస్టు, హిందూ రిటైర్డ్ ఫొటోగ్రాఫర్ సీహెచ్ విజయభాస్కర్, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ అసోసియేటెడ్ ప్రొఫెసర్ జి.అనిత, ఎఫ్ఆర్‌పీఎస్ జాతీయ అవార్డు ఫొటో జర్నలిస్టు టి.శ్రీనివాసరెడ్డి, విజయవాడ ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కె.రవికుమార్, మాజీ సీనియర్ ఫొటో జర్నలిస్టు డి.సీతారాంలు అత్యుత్తమ చిత్రాలను ఎంపికతో విజేతలను నిర్ణయించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.

**ఉత్సాహంగా చిత్ర లేఖన పోటీలు:** ఠాగూర్ స్మారక గ్రంథాలయం మరియు బ్రైట్ మైండ్స్ సంయుక్త నిర్వహణలో లయన్స్ క్లబ్ వీఆర్‌కె వాణిజ్య ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన చిత్ర లేఖన పోటీల్లో 300 వరకు విద్యార్థిని, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీ విచ్చేసి మాట్లాడుతూ ప్రతీ ఇంటికి హర ఘర్ తిరంగా కార్యక్రమాన్ని తీసుకుని వెళ్ళాలి అని అన్నారు. పిల్లలందరూ గీసిన చిత్రాలను హర్ ఘర్ తిరంగా వెబ్సైట్ నందు అప్లోడ్ చేయాలని తెలిపారు.

ఇవన్నీ ప్రధాని మోడీ వరకు చేరుతాయి అన్నారు. గెలుపొందిన బాలబాలికలకు అందరికీ, పోటీ చేసిన ప్రతీ ఒక్కరికి అభినందనలు అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించిన బ్రైట్ మైండ్స్, లయన్స్ క్లబ్ వీఆర్‌కె వాణిజ్య కార్యక్రమాన్ని ఇంత విజయవంతం కావటానికి కృషి. చేసిన, తల్లి తండ్రులకు, ఠాగూర్ గ్రంథాలయ సిబ్బందికి, రాఘవయ్య పార్క్ సిబ్బందికి అందరికీ అభినందనలు అని తెలిపారు.

ఈ కార్యక్రమాన్ని రాఘవయ్య పార్క్ ఆవరణలో నిర్వహించారు. చిత్రకారులు తమతమ ప్రదేశాల్లోనే కాకుండా పార్క్ నందు కూడా వేయటానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో 23వ డివిజన్ కార్పొరేటర్ నెలిబండ్ల బాలస్వామి బ్రైట్ మైండ్స్ డైరెక్టర్ స్వాతి పూర్ణిమ,లయన్స్‌క్లబు వీఆర్ వాణిజ్య చైర్ పర్సన్ ప్రభుజీ, గోరా సైన్స్ ప్రెసిడెంట్ నియంత. ప్రముఖ యాంకర్ చంద్రిక, గ్రంథపాలకురాలు రమాదేవి టీడీపీ కార్యకర్త కోటి, ఠాగూర్ స్మారక గ్రంథాలయ సిబ్బంది, రాఘవయ్య పార్క్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# కళా సంపదను భావితరాలకు అందించాలి: కలెక్టర్ జి.లక్ష్మీశ

**విజయవాడ,ఆగస్టు10,ప్రభాతవార్తప్రతినిధి:** నగర చిన్నారులు, యువతలో ఉన్న ప్రతిభను వెలికితీసి, గుర్తించి.. భావితరాలకు కళా సంపదను వారసత్వంగా అందించేందుకు విజయవాడ గాట్ టాలెంట్ పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. ఇటీవలమొదటి కేటగిరీలో ఆరేళ్లలోపు చిన్నారుల నృత్య పోటీలు జరగ్గా.. ఈ ఆదివారం హరిత బెరం పార్కులో రెండో కేటగిరీలో ఏడు నుంచి పదేళ్ల వరకు చిన్నారుల నృత్య ప్రదర్శనలు ఉల్లాసంగా జరిగాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విజయవాడ అంటేనే కళలకు నిలయమన్నారు.ఈ కళా సంపద కనుమరుగు కాకుండా ఉండేందుకు, చిన్నారులు, యువతను ప్రోత్సహించేందుకు ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నేటి ఆధునిక జీవనశైలిలో ఎదురయ్యే ఒత్తిడి నుంచి ఉపశమనం పొందేందుకు, ఆరు రోజుల పాటు అలసిన మనసుల్లో కొత్త ఉత్తేజం నింపేందుకు ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఈ పోటీలు దోహదం చేస్తున్నాయని.. ఈ చొరవ ముందుందు కూడా కొనసాగుతుందని కలెక్టర్ వెల్లడించారు.సామాజిక చైతన్యానికీ మార్గం,కళా ప్రదర్శనలు ద్వారా ప్రజల్లో వివిధ అంశాలపై సామాజిక చైతన్యం తీసుకొచ్చేందుకూ వీలవుతుందని.. ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, పర్యావరణహిత మార్గాలు వంటివాటిపై ఈ ప్రదర్శనల ద్వారా అవగాహన పెంపొందిస్తున్నట్లు తెలిపారు. సుసంపన్న, ఆరోగ్య, ఆనంద ఆంధ్ర సాకారానికి పర్యావరణ పరిరక్షణ కీలకమని.. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల వినియోగానికి చెక్ పెట్టి స్వచ్ఛతా మార్గంలో ప్రజలు పయనించేలా ప్రోత్సహిస్తున్నట్లు వివరించారు. నవ్య రాజధాని అమరావతికి గేట్‌వే అయిన విజయవాడను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు, రోల్ మోడల్‌గా నిలిపేందుకు జిల్లా అధికార యంత్రాంగం, విజయవాడ నగరపాలక సంస్థ.. వివిధ భాగస్వామ్య పక్షాల సహాయంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని.. పర్యాటకంగా కూడా అభివృద్ధి సాధించేందుకు ఇలాంటి వినూత్నకార్యక్రమాలను కొనసాగించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. వచ్చే ఆదివారం 1115 ఏళ్ల కేటగిరీలో నృత్య పోటీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డా. డి.చంద్రశేఖర్, పెద్దసంఖ్యలో చిన్నారులు, తల్లిదండ్రులు, నగర ప్రజలు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా పోలింగ్ కేంద్రాలు

## పోలీస్ యంత్రాంగం ఏకపక్షంగా పనిచేస్తోంది

## వీటిపై వెంటనే విచారణ జరిపి చర్యలు చేపట్టాలి

## విజయవాడలో ఎస్‌ఈసీని కలిసి విజ్ఞప్తి చేసిన వైయస్‌ఆర్‌సీపీ ప్రతినిధి బృందం



మీడియాతో మాట్లాడుతున్న వైయస్‌ఆర్‌సీపీ ప్రతినిధి బృందం

**విజయవాడ,ఆగస్టు10,ప్రభాతవార్తప్రతినిధి:** పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో టీడీపీ అరాచకాలు, ప్రభుత్వ అధికార దుర్వినియోగం, నిబంధనలకు విరుద్ధంగా పోలింగ్ కేంద్రాల మార్పు, ఏకపక్షంగా వ్యవహరిస్తున్న పోలీస్ యంత్రాంగం వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ విజయవాడ లోని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్నీని కలిసి వైయస్‌ఆర్‌సీపీ ప్రతినిధి బృందం ఫిర్యాదు చేసింది. ఎన్నికల కమిషన్ వెంటనే ఈ అంశాలపై విచారణ జరిపి, తప్పు చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరింది. పులివెందులలో నిష్పక్షపాతంగా ఎన్నికలను నిర్వహించి, ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని విజ్ఞప్తి చేసింది. అనంతరం వైయస్‌ఆర్‌సీపీ తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి దీనికి సంబంధించిన వివరాలను మీడియాకు వెల్లడించారు. దేశం మొత్తం పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికల నిర్వహణపై ఆసక్తితో చూస్తున్నారు. పులివెందులలో అధికార తెలుగుదేశం పార్టీ, వారికి అండగా నిలిచిన పోలీస్ యంత్రాంగం చేస్తున్న అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారు. కేవలం 10,600 ఓట్లు పోలయ్యే ఒక చిన్న జెడ్పీటీసీ ఉప ఎన్నికకు సంబంధించి దొడ్డిదోవన గెలిచేందుకు తెలుగుదేశం పార్టీ బహిరంగంగా అన్ని విలువలను వదిలేసి, మొత్తం అధికార యంత్రాంగాన్ని తన చెప్పు చేతల్లో పెట్టుకుని, మొత్తం పోలీస్ యంత్రాంగాన్ని తన పార్టీ ప్రయోజనాల కోసం వాడుకుంటూ, శాయశక్తులా ఈ ఎన్నికల్లో ఏదో ఒక విధంగా గెలవాలని చేస్తున్న దుశ్చర్యలు బహుశా దేశంలోనే ఎక్కడా ఎవరూ చూసి ఉండరు. వైయస్‌ఆర్‌సీపీ నాయకులను తప్పుడు కేసుల్లో పెట్టి, ఎన్నికల ప్రచారానికి వెళ్ళనివ్వకుండా బైండోవర్ అంటూ స్టేషన్ల లోనే రోజంతా నిర్బంధించడం చేస్తున్నారు. ఆఖరికి వైయస్‌ఆర్‌సీపీకి చెందిన ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, మరో నాయకుడు వేల్పుల రాములపై మారణాయుధాలతో దాడులు చేయడం, వారి వాహనాలపై పెట్రోల్ పోసి నిప్పంటించేందుకు తెగబడటం చూస్తుంటే ఈ ఎన్నికపై అధికార తెలుగుదేశం ఎంతగా భయపడుతుందో అర్థమవుతోంది.. అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ తన పద్నాలుగు నెలల పాలనను చూపి ఈ ఎన్నికల్లో ఓట్లు అడిగే సాహసం చేయలేకపోతోంది. ప్రజలు పెద్ద ఎత్తున ఛీ కొడతారనే భయంతోనే ఉన్మాదంతో తన పార్టీ కార్యకర్తలను, రౌడీమూకలను ప్రతిపక్ష పార్టీ పైకి ఉసికొల్పుతోంది. తప్పులు చేసిన అధికారులపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలి. నిస్పక్షపాతంగా వ్యవహరించాల్సిన ఎన్నికల కమిషన్ స్పందించకపోతే ప్రజాస్వామ్య మనుగడే ప్రశ్నార్థకం అవుతోంది. బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని పక్కకుపెట్టి, రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్న నేపథ్యంలో ఎన్నికల కమిషన్ వంటి వ్యవస్థలు చిత్తశుద్ధితో పనిచేయకపోతే అరాచకం మాత్రమే మిగులుతుంది. కమిషనర్ కూడా పరిశీలిస్తామని చెప్పారు. ఇక్కడ కూడా న్యాయం జరగకపోతే న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని కూడా చెప్పడం జరిగింది.

# చిరువ్యాపారులకు తోపుడు బండ్లు పంపిణీ

## నెల్లూరు సిటీని మోడల్‌గా తీర్చిదిద్దుతా: మంత్రి నారాయణ వెల్లడి

**నెల్లూరు, ఆగస్టు 10, ప్రభాతవార్త - వైద్యం:** నిరుపేదరికం నుండి వచ్చాను కాబట్టే పేదల కష్టాలు తెలుసని, అందుకే తన సొంత నిధుల నుండి నిరుపేదలకు సహాయం అందిస్తున్నానని రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. గోమతి నగర్ క్యాంపు కార్యాలయంలో తోపుడు బండ్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. చాలా మంది చిరు వ్యాపారులు సంపాదనలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంత్రి నారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. వారికి అండగా నిలిచేందుకు తన వంతు సాయంగా తోపుడు బండ్లు అందజేస్తున్నట్లు వెల్లడించారు. ఒక్క రోజే 47 మంది పేదలకు తోపుడు బండ్లు అందజేశామని తెలిపారు. అందులో 41 తోపుడు బండ్లు, ఐదు ఇస్త్రీ బండ్లు, ఒకరికి రిక్షా అందించినట్లు తెలిపారు.

నేను తాటాకు గుడిసెలో పుట్టానని కడు పేదరికాన్ని అనుభవించాను కాబట్టే కష్టపడి ఈ స్థాయికి వచ్చానన్నారు. పేదల కష్టాలు తెలుసుకున్నాను కాబట్టే నా వంతు సహాయం అందిస్తున్నానని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో వీధి వ్యాపారుల జీవనశైలి చూశానని, అద్దెకు బండి తీసుకొని వ్యాపారాలు చేసుకొని ఇబ్బందులు పడ్డారని, అందుకే అద్దె చెల్లించే అవసరం లేకుండా తోపుడు బండ్లు అందజేశానని మంత్రి తెలిపారు. నిరుపేద పిల్లల కోసం వీఆర్సీని అంతర్జాతీయ ప్రమాణాలతో సిద్ధం చేశామన్నారు. దానిపైన కూడా కొందరు విమర్శలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరు ఎన్ని చేసినా నా సంకల్పం ఆగదని మంత్రి తెలిపారు.

వచ్చే విద్యా సంవత్సరానికి 12 హైస్కూల్‌ను వీఆర్‌సీ తరహాలోని సిద్ధం చేస్తున్నట్లు మంత్రి చెప్పారు. సీఎం మానసపుత్రిక అయినటువంటి పీ 4 కింద పేదలకు చేయూత ఇవ్వాలని, నా పిల్లలు కూడా సంకల్పించారని తెలిపారు. మాది పేదల ప్రభుత్వం అని అన్నారు. భగత్ సింగ్ కాలనీ వాసుల శాశ్వత పట్టాలు పంపిణీ ఓ నిదర్శనమని మంత్రి నారాయణ తెలిపారు. దశాబ్దాల కల నెరవేరడంతో వారి ఆనందానికి అవధులు లేవన్నారు. నెల్లూరు సిటీని మోడల్ సిటీగా తీర్చిదిద్దుతానని ఇచ్చిన హామీలను ఒక్కోడిగా నెరవేరుస్తామని మంత్రి తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, టీడీపీ సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్ళపాక అనురాధ, టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు, డివిజన్ ప్రెసిడెంట్లు, టీడీపీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.



శ్రీసిటీలో త్రివర్ణ పతాకాన్ని చేతపట్టుకుని ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, తదితరులు

# శ్రీసిటీలో వేడుకగా తిరంగ యాత్ర

**సత్యవేడు, ఆగస్టు 10 ప్రభాతవార్త:** భారత సైనిక దళాల ధైర్య సాహసాలను స్మరించుకుంటూ గత రెండు నెలలుగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న తిరంగ యాత్ర ఆదివారం శ్రీసిటీలో వేడుకగా సాగింది. ట్రిపుల్ ఐటీ శ్రీసిటీ, క్రియా విశ్వ విద్యాలయం, స్టేషన్-ఎస్, శ్రీసిటీ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. శ్రీసిటీలోని వెస్ట్ ఫార్మా, ఆస్ట్రోటెక్ స్టీల్స్, వెర్మెరెన్, బెన్ లినెన్, సిద్ధార్థ లాజిస్టిక్స్, బ్లెండ్‌హబ్ సంస్థలు దీనిని స్పాన్సర్ చేశాయి. ఉదయం 7 గంటలకు ట్రిపుల్ ఐటీ-శ్రీసిటీ ఆవరణ నుంచి యాత్ర ప్రారంభమై సెంట్రల్ ఎక్స్‌ప్రెస్‌వే మీదుగా కొబెల్కో కూడలి వరకు కొనసాగి మళ్లీ వెనక్కు ట్రిపుల్ ఐటీ-శ్రీసిటీని చేరుకుంది. విద్యార్థులు, అధ్యాపకులు, నివాసితులు, త్రివర్ణ పతాకాన్ని చేతపట్టి స్వేచ్ఛ, ఐక్యత, ప్రజాస్వామ్యం వర్ధిల్లాలని నినాదాలు చేస్తూ ర్యాలీ చేశారు. కాషాయం, తెలుపు, ఆకు పచ్చ రంగుల జెండాలు, బ్యానర్లతో యాత్ర జరిగిన ప్రాంతమంతా పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ట్రిపుల్ ఐటీ-శ్రీసిటీ మాజీ చైర్మన్, స్ట్రాలినిటీ సంస్థ సీఈవో ఎం.బాలసుబ్రహ్మణ్యం(బాల) ముఖ్య అతిథిగా విచ్చేసి యాత్రను జెండా ఊపి ప్రారంభించారు. మన స్వేచ్ఛ సమానత్వానికి చిహ్నంగా, ఆపరేషన్ సిందూర్‌ని విజయవంతం చేసిన భారత సాయుధ దళాల ధైర్యం, త్యాగానికి తగిన గౌరవంగా ఈ తిరంగ యాత్ర చేస్తున్నట్టు పేర్కొన్నారు.

ఇందులో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఆయన అభినందనలు తెలిపారు. ఈ చొరవను ప్రశంసించిన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, పలు సంస్థలు, పుర ప్రజలు ఉమ్మడిగా చేపట్టిన ఈ తిరంగా యాత్ర, తరువాత తరానికి ఆదర్శంగా ప్రేరణగా నిలుస్తుందని తన సందేశంలో వ్యాఖ్యానించారు. ట్రిపుల్ ఐటీ-శ్రీసిటీ రిజిస్ట్రార్ కల్నల్, టి.ఉమాశంకర్, క్రియా విశ్వ విద్యాలయం చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ సి.పి.సత్యశరణ్, నోవా ఎయిర్ ప్లాంటు హెడ్ శ్రీనివాసులురెడ్డి, శ్రీసిటీ వైస్ ప్రెసిడెంట్(కస్టమర్ రిలేషన్స్) సి.రమేష్ కుమార్ తదితరులు ఈ యాత్రలో పాల్గొన్నారు. దేశం పట్ల శ్రీసిటీ పారిశ్రామిక కుటుంబం యొక్క గౌరవం, నిబద్ధతను ఈ కార్యక్రమం ప్రతిబింబిస్తుంది. ఇక్కడి విద్యాసంస్థలు, పరిశ్రమలు, నివాసితుల మధ్య ఐక్యతను చాటి చెబుతుంది.



# మహిళలను పారిశ్రామికవేత్తలుగా చేయాలన్నదే లక్ష్యం: మంత్రి నారాయణ

## 'మెప్మా' మహిళలతో క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించిన మంత్రి

**నెల్లూరు, ఆగష్టు 10, ప్రభాతవార్త-వైద్యం:** రాష్ట్రంలో ప్రతి ఇంటి నుంచి ఓ మహిళను పారిశ్రామికవేత్తగా చేయాలన్నది కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి క్యాంపు కార్యాలయంలో మైపాడు గేట్ సెంటర్ వద్ద షాపులు పెట్టే మెప్మా మహిళలతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మహిళలకు అండగా ఉంటుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా స్మార్ట్ స్ట్రీట్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. ఈ నేపథ్యంలో మోడల్‌గా మైపాడు గేట్ సెంటర్ వద్ద 240 షాపులు ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. కంటైనర్లు యుద్ధ ప్రాతిపదికన సిద్ధమవుతున్నట్లు తెలిపారు. తొలి విడతలో 120 షాపులు ప్రారంభిస్తున్నట్లు మంత్రి అన్నారు. మహిళలకు కార్పొరేషన్ మెప్మాల ద్వారా రెండు లక్షల రూపాయలు సబ్సిడీ అందుతుందని, బ్యాంకు ద్వారా రెండు లక్షలు లోన్ మంజూరు అయిందన్నారు. అయితే వీరికి మంత్రి నారాయణ సొంత నిధులతో ఆర్థిక సహాయం లక్ష రూపాయలు సాయం చేస్తానని తెలిపారు. మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ఈ షాపులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. మహిళలు సద్వినియోగం చేసుకొని అందరికి ఆదర్శంగా నిలవాలని మంత్రి కోరారు. తమ వ్యాపార అభివృద్ధికి సొంత నిధులు ప్రకటించిన మంత్రికి మహిళలు కృతజ్ఞతలు తెలిపారు.

# ఐపిఎం ఉద్యోగుల సమస్యలకు పోరాటాలే శరణ్యం

## రాష్ట్ర సిఐటియు అధ్యక్షుడు ఎవి నాగేశ్వరావు

**విజయవాడ, ఆగస్టు 10, ప్రభాతవార్త :** వైద్య ఆరోగ్యశాఖలో ఎంతో ప్రాధాన్యత కలిగిన ఐపిఎం ఆంధ్రప్రదేశ్ శాఖ నిర్వీర్యం కావడానికి డిపార్ట్‌మెంట్ అధికారులే కారణమని ఐపిఎంను నిలబెట్టుకోవాలన్నా, పూర్వ వైభవం సాధించుకోవాలన్నా ఉద్యోగస్తులు పదోన్నతులు పొందాలన్నా ఆత్మగౌరవం నిలబెట్టుకోవాలన్నా సమస్యలకు పరిష్కారం పోరాటాలే శరణ్యమని ఆదివారం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన ఎపి ఐపిఎం ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వినుకొండ రాజారావు ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఏవి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.

ఆ క్రమంలో సంఘ రాష్ట్ర అధ్యక్షుడు వినుకొండ రాజారావు మాట్లాడుతూ డిపార్ట్‌మెంట్‌లో అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి సంఘం డిపార్ట్‌మెంటుకు ప్రభుత్వానికి వారధిగా నిలుస్తుందని పదోన్నతులకు అడ్డుగా కొంతమంది అడ్డుగా నిలిచారన్నారు.

# దుర్గమ్మ సన్నిధిలో గవర్నర్ సతీమణి సమీరా నజీర్

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 10, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో శుక్రవారం నుండి ప్రారంభమైన పవిత్రోత్సవాలు ఆదివారం పూర్ణాహుతితో పరిసమాప్తి అయ్యాయి. ఈ పూర్ణాహుతి పూజా క్రతువుల్లో ఆలయ ఈవో వికె శీనా నాయక్ దంపతులు పాల్గొన్నారు. శ్రావణ మాసం బహుళ పాడ్యమి ఆదివారం సందర్భంగా ఆలయంలో లోక రక్షణ నిమిత్తం నిర్వహించే సూర్య ఉపాసన యథావిధిగా నిర్వహించారు. ఆలయంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. దుర్గమ్మవారిని ఆదివారం రాష్ట్ర గవర్నర్ సతీమణి సమీరా నజీర్ దర్శించుకున్నారు. ముందుగా ఆలయ ఈవో వీరికి ఆలయ మర్యాదలతో స్వాగతించి ఇఓ వికె శీనా నాయక్ వారికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనం అనంతరం వారికి దుర్గమ్మ వారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

**నిత్యాన్నదానానికి బంగారు పనులకు విరాళాలు :** నిత్యాన్నదాన పథకానికి నెల్లూరు జిల్లా వెంకటగిరికి చెందిన శీల రమ్య రూ.5,01,116/-లు విరాళంగా ఆలయ ఈవో వికె శీనానాయక్‌కు అందించారు. గుంటూరు జిల్లా పాత పట్టాభిపురానికి చెందిన విజయ్ శైలేంద్ర అన్నపథకానికి రూ.90వేలు మరియు 10వేలు ఖరీదు చేసే బీరువాను తెలంగాణ నిజామాబాద్ జిల్లా వార్ని గ్రామానికి చెందిన బాలాప్రగడ ఎస్ఎస్ కామేశ్వరి గోల్డ్ వర్క్ నిమిత్తం రూ.1.07.900/-లు విరాళంగా ఆలయ అధికారులకు అందచేశారు.

వార్త


ఇతరులపై నీ ముందు నిందలు వేసేవాడు, పరుల వద్ద నీపై నిందలు వేయకుండా ఉండలేడు.

-సోక్రటీస్

# బాధల 'భాగ్య'నగరం!

పాలకుల నిర్లక్ష్యం, కాంట్రాక్టర్ల స్వలాభాపేక్ష, మితిమీరిన రాజకీయ జోక్యం, వీటన్నింటిని మించిన దళారుల ఆధిపత్యం, అవినీతితో దక్షిణభారతదేశంలోనే గుర్తింపు పొందిన అత్యంత ప్రతిష్టాకరమైన హైదరాబాద్ మహానగర పరిస్థితి రానురాను దారుణంగా తయారవుతున్నది. ఒకపక్క నేతలు భాగ్యనగరాన్ని విశ్వనగరంగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నం చేస్తుంటే మరొకపక్క నగరవాసులు పడుతున్న బాధలు అన్నీఇన్నీ కావు. మొన్న గురువారం నుండి సాయంత్రం వేళల్లో కురుస్తున్న వర్షాలకు రోడ్లు చెరువుల్లాగా మారి ముఖ్యంగా కార్యాలయాల నుంచి ఇళ్లకు వెళ్లే ఉద్యోగులు పడిన వెతలు అన్నీఇన్నీ కావు. శనివారం రాత్రి వరుణుడు మరింతగా విజృంభించాడు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం వరదప్రాంతాల్లో పర్యటించి బాధితులను పరామర్శించారు. భారీ వర్షాలకే కాదు చిన్నపాటి జల్లులకు కూడా బాగ్యనగర్ ప్రజలకు బాధలు తప్పడంలేదు. వేలాది పంచాయతీలకు, మున్సిపల్ కార్పొరేషన్లకు ఆదర్శంగా ఉండాల్సిన ఈ కార్పొరేషన్ పరిస్థితి దినదినం దిగజారుతూనే ఉన్నది. ఒకపక్క రోడ్లు వెడల్పు పేరుతో ఇండ్లు కూలగొడుతున్నారు. మరొకపక్క రోడ్లను ఆక్రమించి ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నాయి. తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన హైడ్రాతో కొంతలో కొంత మేలు జరుగుతున్నా పూర్తిస్థాయిలో ఆక్రమణలను నిరోధించలేకపోతున్నారు. రాజకీయ కారణాలతోపాటు ఇంకెన్నో కారణాలు తోడుకావడంతో పెద్దపెద్ద ఆక్రమణలవైపు కన్నెత్తి చూడలేకపోతున్నది. నిబంధనలకు విరుద్ధంగా ఇష్టానుసారంగా కార్పొరేషన్ నుంచి అనుమతి పొందిన ప్లాన్లలో మార్పులు చేసి నిర్మాణాలు జరిగిపోతున్నాయి. ఇక చెరువులను ఆక్రమించుకొని ప్లాట్లు చేసి అమ్ముకోవడం ప్రస్తుతానికి కొంతమేరకు తగ్గింది. మురికికాలువలను కూడా వదిలిపెట్టడం లేదు. మరమ్మతుల పేరుతో రోడ్లపై కోట్లాది రూపాయలు గుమ్మరిస్తున్నారు. ఒకపక్క రోడ్లు వేస్తుంటే మరొకపక్క పెచ్చులేచి గుంతలు ఏర్పడుతున్నాయి. మొన్న ఏకంగా ట్యాంకరే నడి రోడ్డులో ఏర్పడిన ఒక గుంతలో దిగబడిపోయింది. అందులో ఇరుక్కుపోయిన డ్రైవర్‌ను, క్లీనర్‌ను స్థానికులు స్పందించి కాపాడగలిగారు. అదే ప్రయాణీకులతో వెళుతున్న బస్సు ఇలా ప్రమాదానికి గురైతే వూహించడానికే భయం వేస్తుంది. ఇక చిన్నచిన్న గల్లీల పరిస్థితి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. డ్రైనేజీల పైపుల సైజులు పెంచకుండా ఇష్టానుసారంగా వందల సంఖ్యలో బహుళ అంతస్తుల భవనాలకు అనుమతులు ఇస్తున్నారు. దీంతో మురుగునీరు పట్టక పైపులు పగిలి రోడ్లపైకి ప్రవహిస్తున్నది. కొన్ని ప్రాంతాల్లో వరద నీరు వెళ్లే పైపుల్లోకే మురికి నీరు కలపడంతో దుర్గంధభూయిష్టంగా మారి రోడ్లు నిండిపోతున్నాయి. ఈ పరిణామాలు దోమలకు స్థావరాలై మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, ఫ్లూలాంటి జ్వరాలు పెరిగిపోతున్నాయి. వీటి నిర్మూలనకు వాడే మందుల గూర్చి దాదాపు మరిచిపోయారనే చెప్పొచ్చు. వేలాది కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నట్లు చెప్తున్నా నిధుల్లో ఏమేరకు క్షేత్రస్థాయికి చేరుకుంటున్నాయో ఒక్కసారి నగరపరిస్థితి పరిశీలిస్తే చెప్పకనే చెబుతున్నది. ఒకనాడు మంచినీటి వనరుగా ఉన్నమూసీ నది హైదరాబాద్ నగర విస్తరణతో కాలుష్యకాసారంగా మారిపోయింది. నదీ పరివాహక ప్రాంతాల్లో భూగర్భ జలాలు కూడా కలుషితమైపోయాయి. మూసీలోకి వచ్చే మురికి నీటిని పూర్తిగా శుద్ధి చేసి తిరిగి నదిలోకి వదిలే ప్రాజెక్ట కింద కోట్లాది రూపాయలు వెచ్చించినా ఫలితం లేకుండా పోతున్నది. గతంలో మూసీ నదిలో ఆక్రమణలు తొలగించి సుందరీకరణ చేపట్టడానికి మహానగర పాలకసంస్థ రూ.750 కోట్లతో ఒక ప్రాజెక్టుకు రూపకల్పన చేసింది. ఇప్పుడు నూతనంగా మూసీని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నడుం కట్టింది. వేలాది కోట్ల రూపాయలతో ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. వాస్తవంగా చూసినా హైదరాబాద్‌నగర పాలక సంస్థకు సుదీర్ఘ చరిత్ర ఉంది. ఒక నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం హైదరాబాద్‌ను విస్తరించారు. 1869 వరకు హైదరాబాద్‌కు ప్రత్యేక పరిపాలనా సంస్థ అంటూ ఏమీ లేదు. మొదటిసారిగా మహ్మద్ కులికుతుబ్‌షాహీ కాలంలో పది చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో చార్మినార్ పరిసరప్రాంతాలను 12 మెహలాల్ (మండలాలు)గా విభజించారు. ఒక్కొక్క మెహలాల్‌లో వీధికి ఇరువైపులా వెయ్యి ఇళ్ల చొప్పున పన్నెండువేల ఇళ్లను నిర్మించారు. నగర పోలీసు కమిషనర్‌కు చీఫ్ మెజిస్ట్రేట్ మున్సిపల్ కమిషనర్ అధికారాలు కూడా అప్పగించారు. 1934లో ప్రజలు పాలక మండలిని ఎన్నుకునే అవకాశం కల్పించారు. దీంతో సిటిజన్ కౌన్సిలింగ్ ఆవిర్భవించింది. కానీ 1942లో ప్రభుత్వ అధికారులకు పాలక మండళ్ల మధ్య వివాదం ఏర్పడడంతో కౌన్సిల్‌ను రద్దు చేసి పాలనా బాధ్యతలను అధికారికి అప్పగించారు. 1957లో సికింద్రాబాద్ కూడా హైదరాబాద్‌తో కలిసి వంద మున్సిపాల్ డివిజన్ కార్పొరేషన్‌గా అవతరించింది. ఇలా అంచెలంచెలుగా విస్తరిస్తూ గ్రేటర్ హైదరాబాద్‌గా అవతరించింది. ఇంకా రోజురోజుకు విస్తరిస్తూనే ఉంది. గ్రామాల్లో నెల కొన్న పరిస్థితుల దృష్ట్యా పల్లెల నుంచి వలసబాటలు పెరిగిపోయాయి. ఇప్పటికే జనాభా కోటిదాటి ఉండొచ్చు. విశ్వనగరం చేస్తే చేయండి కానీ ప్రస్తుత పరిస్థితుల్లో మీనమీషాలు లెక్కించకుండా పెరిగిన పెరుతున్న జనా భాకు అనుగుణంగా కనీస మౌలిక వసతులు కల్పించి భాగ్యనగర వాసుల బాధలు కొంతవరకైనా తగ్గించాలిన బాధ్యత పాలకులపై ఉంది.

ఇరవై యేళ్ల వయసుంటేనే యువకుడి కింద లెక్క కాదు. ప్రపంచంలో ఎక్కడ అన్యాయం జరిగినా స్పందించే వారే యువకులు.



సిసిరో

ఎత్తైన పర్వతాలను ఎక్కేందుకు ఎలా వంగి నడుస్తామో ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు కొంత అణుకువతో మెలగాలి.



రామకృష్ణ పరమహంస

# అనాదిగా బిసిలకు అన్యాయమే!

**ఇటీవల కాలంలో బీహార్‌లో ఐదు వారాల్లోనే కులగణన చేశారనే విషయాన్ని ప్రభుత్వం గు ర్తుంచుకోవాలి. బీసీల రిజర్వేషన్లు పెరిగితే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ సర్పంచ్, ఎంపిటీసీ, మండల పరిషత్ చైర్మన్, జెడ్పిటిసి, జిల్లా పరిషత్ చైర్మన్, పట్టణ కౌన్సిలర్, మున్సిపల్ చైర్మన్, నగర కార్పొరేటర్, నగర మేయర్ లాంటి ఉన్నత పదవుల్లో బీసీల రిజర్వేషన్లు ఎంతగానో ఉపకరిస్తాయి. ఇలా బీసీల రాజకీయ ప్రాధాన్యం, ప్రాతినిధ్యం కూడా పెరుగుతుంది. కాబట్టి బీసీ నాయకులు ఏ పార్టీలో ఉన్నా కూడా రాజకీయ విభేదాలు పక్కన పెట్టి ఐక్యతగా ఉండి ముందుకు నడిచినప్పుడే రాజ్యాధికారం చేపట్టగలుగుతారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చెప్పినట్టు బోధించు, సమీకరించు, పోరాడు వంటి సందేశాన్ని బీసీలు ఆదర్శంగా తీసుకొని ఒక ఉద్యమాన్ని నిర్మించుకోవాల్సిన అవసరం ఉంది. అలా చేసినప్పుడే బీసీల లక్ష్యాలు, సామూహిక డిమాండ్లు నెరవేరుతాయి. అప్పుడే బీసీల రాజకీయ, ఆర్థిక, సామాజిక ఎదుగుదల సాధ్యమవుతుంది.**



డాక్టర్ మోటె చీరంజీవి

తెలంగాణ ప్రజల జీవన స్థితిగతులు, వృత్తి, విద్యా, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కుటుంబ పరిస్థితులు ఆర్థిక స్థితిగతులు ఇలా మొదలైనటువంటి వివరాలను సేకరించాలనే ఉద్దేశంతో ఈ కుల గణన చేయాలని నిశ్చయించుకున్నారు. 1931 తర్వాత కులగణన జరగకపోవడం వల్ల చాలా కులాలకు సంక్షేమ ఫలాలు అందక అభివృద్ధిలో కూడా వెనుకబడిపోయారు. ఈ సంపూర్ణ కులగణన ద్వారా వారి స్థితిగతులు ఎలా ఉన్నాయో తెలవడంతోపాటు, వారికి ఏం చేయాలో అనేటువంటి విషయం కూడా తెలుస్తుందని ప్రభుత్వం యోచించి, సంపూర్ణ కుటుంబ సర్వే వల్ల జనాభా ప్రాతిపదికన బడ్జెట్, నిధులు, రిజర్వేషన్లు పెంచడం వీలవుతుంది. గతంలో తమిళనాడులో 1982లో అంబాకర్ కమిషన్ నూరు శాతం జనాభా కులగణన కుటుంబ సర్వే వల్ల 69 రిజర్వేషన్లకు ఆధారమైంది. 2016లో కర్ణాటకలో ఇలాంటి సంపూర్ణ సర్వే నిర్వహించారు. నిజానికి కులగణన డిమాండ్ 1950 నుంచి ఉన్నది. బ్రిటిష్ పాలనలో 1881 నుంచి 1931 వరకు ప్రతి పదేండ్లకు ఒకసారి జరిగే జనాభా గణనలో కులాల వారీగా జనాభా లెక్కలు సేకరించారు. నిజాం రాష్ట్రంలో కూడా సెన్సస్‌తో పాటు కులగణన జరిగింది కానీ 1951 సెన్సెస్ లో అప్పటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ ఓబీసీల కులగణనను సమ్మతించకపోవడం వల్ల అప్పటి నుంచి ఇప్పటివరకు ఆ డిమాండ్ కొనసాగుతూ ఉంది. ఈ మధ్య జాతీయ ప్రాధాన్యత అంశంగా మారింది. లెక్కల ప్రకారం విద్య, ఉద్యోగ రంగాల్లో ఎస్టీలకు 1947 నుంచి, ఎస్టీలకు 1950 నుంచి రిజర్వేషన్లు కల్పిస్తున్నారు. ఓబీసీలకు సంబంధించి సుప్రీంకోర్టు తీర్పు బాలాజీ వర్సెస్ స్టేట్ ఆఫ్ మైసూర్ తీర్పు 1962 ప్రకారం రిజర్వేషన్లు 50 మించకుండా మండల కమిషన్ నివేదిక ప్రకారం ఉద్యోగాలలో 27, 1993 నుంచి, కేంద్ర ప్రభుత్వ విద్యాసంస్థల్లో 93వ రాజ్యాంగ సవరణ ద్వారా 2006 నుంచి కల్పిస్తున్నారు. బీసీలను రాజకీయ పార్టీలు ఎప్పటికీ కార్యకర్తల్లాగానే చూస్తున్నాయి. వారికి ఉన్నత పదవులను కట్టబెట్టడం లేదు. ఓట్ల కోసం మాత్రమే వారిని వాడుకుంటున్నారు. బీసీలపై ప్రేమ చూపినట్టు నటించి, హామీలిచ్చి, అధికారంలోకి రాగానే బీసీలను పట్టించుకోవడం లేదు. అందుకే బీసీ నాయకులు ఉన్నతమైన రాజకీయ పదవులలో కనిపించడం లేదు. అందుకోసం బీసీలంతా ఐక్యంగా పోరాడవలసిన సమయం ఆసన్నమైంది. స్థానిక సంస్థల ఎన్నికలతో ఈ కులగణనకు ప్రత్యక్ష సంబంధం ఉంది. దీని ద్వారా రాజకీయ ముఖచిత్రమే మారిపోయే అవకాశంఉంది. పార్లమెంటు, అసెంబ్లీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు ఉన్నాయి. వాటిని ఎవరూ కూడా మార్చలేరు. కానీ





బీసీలకు స్థానిక సంస్థల్లోనే తప్ప, పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల్లో రిజర్వేషన్లు లేవు. స్థానిక సంస్థల ఎన్నికలముందు రిజర్వేషన్లను ప్రభుత్వాలు మార్చడం, చాలామంది కోర్టుకు వెళ్లడం, రిజర్వేషన్లు ఇవ్వడానికి ఆధారమైనటువంటి కుల జనాభా లెక్కలు అడగడం గత ఎన్నో ఏళ్లుగా జరుగుతున్నటువంటి విషయం. గతంలో 1986లో ఎన్టీ రామారావు ప్రభుత్వం హయాంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు ప్రారంభమయ్యాయి. అప్పుడు 20శాతంగా ఉండేది. తర్వాత కోట్ల విజయభాస్కర్ రెడ్డి హయాంలో 34 శాతానికి పెరగగా, 2019లో సుప్రీంకోర్టు తీర్పు ఆధారంగా కేసీఆర్ నేతృత్వంలోని ప్రభుత్వం దాన్ని 22 శాతానికి తగ్గించింది. ఇప్పుడు ఉన్నటువంటి పరిస్థితుల్లో బీసీ కులాల జనాభా వివరాలు సేకరిస్తే ఆ తర్వాత చట్టసభల్లో కూడా తమ సీట్ల సంఖ్య పెరగాలని, రిజర్వేషన్ కల్పించాలనే డిమాండ్ వస్తుందనే నేపథ్యంలో పాలకవర్గాలకు చెందినటువంటి అగ్రనేతలు కొంత అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వాలు బీసీకులాల జనాభా వివరాలను శాస్త్రీయంగా సేకరించాలి. ఈచేపట్టిన సర్వేకేంద్ర ప్రభుత్వంతో పాటు, కేంద్ర ఎన్నికల సంఘం కూడా వీటిని గుర్తించేలా ఉండాలి. దేశజనాభాలో 56శాతంగా ఉన్నటువంటి బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు లేకపోవడం వల్ల ఇటు అసెంబ్లీలోను, అటు పార్లమెంట్‌లోను ఎక్కువ సంఖ్యలో బీసీలు నష్టపోతున్నారు. బిసి నాయకులు ఉన్నత పదవుల్లో కనిపించడం లేదు. పార్లమెంట్‌లో 15 శాతం కూడా బీసీల బలం లేదు. దేశంలో 16 రాష్ట్రాల నుంచి ఒక్క బీసీ ఎంపీ కూడా లేరు. రిజర్వేషన్‌లు లేకపోవడం వల్ల ఆర్థికంగా ఉన్నటువంటి వారు మాత్రమే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. తరతరాలుగా బీసీలకు అన్యాయం జరుగుతుంది. వారిని ఇప్పటికే ఎన్నో పార్టీలు మోసం చేశాయి. దేశంలో అధిక సంఖ్యలో ఉన్నటువంటి బీసీలకు 23 శాతం రిజర్వేషన్లు కూడా లేవు. బీసీ బిల్లు కోసం ఉద్యమిస్తున్న వారి డిమాండ్లను ఎన్డీఏ ప్రభుత్వం కనీసం పట్టించుకోవడం లేదు. కేంద్ర ప్రభుత్వం చేపట్టబోయే జనగణనలోనైనా బీసీ జనగణన చేపట్టాలి. తెలంగాణలో వేగంగా కులగణన కార్యక్రమాన్ని చేపట్టిందికానీ దాని వివరాలు సంపూర్ణంగా లేవని బిసి నాయకుల వాదన. ఇటీవల కాలంలో బీహార్‌లో ఐదు వారాల్లోనే కులగణన చేశారనే విషయాన్ని ప్రభుత్వం గుర్తుంచుకోవాలి. బీసీల రిజర్వేషన్లు పెరిగితే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ సర్పంచ్, ఎంపిటీసీ, మండల పరిషత్ చైర్మన్, జెడ్పిటిసి, జిల్లా పరిషత్ చైర్మన్, పట్టణ కౌన్సిలర్, మున్సిపల్ చైర్మన్, నగర కార్పొరేటర్, నగర మేయర్ లాంటి ఉన్నత పదవుల్లో బీసీల రిజర్వేషన్లు ఎంతగానో ఉపకరిస్తాయి. ఇలా బీసీల రాజకీయ ప్రాధాన్యం, ప్రాతినిధ్యం కూడా పెరుగుతుంది. కాబట్టి బీసీ నాయకులు ఏ పార్టీలో ఉన్నా కూడా రాజకీయ విభేదాలు పక్కన పెట్టి ఐక్యతగా ఉండి ముందుకు నడిచినప్పుడే రాజ్యాధికారం చేపట్టగలుగుతారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చెప్పినట్టు బోధించు, సమీకరించు, పోరాడు వంటి సందేశాన్ని బీసీలు ఆదర్శంగా తీసుకొని ఒక ఉద్యమాన్ని నిర్మించుకోవాల్సిన అవసరం ఉంది. అలా చేసినప్పుడే బీసీల లక్ష్యాలు, సామూహిక డిమాండ్లు నెరవేరుతాయి. అప్పుడే బీసీల రాజకీయ, ఆర్థిక, సామాజిక ఎదుగుదల సాధ్యమవుతుంది. ●

# తూర్పు తీరానికి వాణిజ్య ద్వారం


అప్పన్న గొనప

శ్రీకాకుళం జిల్లా తూర్పు తీర ప్రాంతం అభివృద్ధిలో అగ్రభాగంగా మారుతున్న ప్రాజెక్టు మూలపేట పోర్ట్. ఇది కేవలం ఓ పోర్ట్ కాదు, ఒక జిల్లా, ఒక ప్రాంతం, ఒక రాష్ట్రం ఆర్థిక-సామాజిక రంగాల్లో ఎలా పురోగమించగలదో చాటిచెప్పే చక్కటి ఉదాహరణగా నిలుస్తోంది. రాష్ట్రప్రభుత్వ విధానాలు, కేంద్ర ప్రభుత్వ మద్దతు, సంబంధిత శాఖల సమన్వయంతో ఈ ప్రాజెక్టు వేగంగా ముందుకు సాగుతోంది. దీని ప్రభావం స్థానిక గ్రామాల జీవన విధానాల నుంచి అంతర్జాతీయ స్థాయిలో పెట్టుబడులకు దారితీసే మార్గాల వరకూ విస్తరించబోతుంది. మూలపేట పోర్ట్ నిర్మాణానికి సుమారు రూ.4,362 కోట్ల పెట్టుబడి మంజూరై, దాదాపు 1,250 ఎకరాల్లో ఇది అభివృద్ధి చెందుతోంది. ఈ ప్రాజెక్టు కింద మొత్తం నాలుగు బెర్తు (గోదాములు) నిర్మించబడుతున్నాయి. ప్రాథమికంగా ఇది సంవత్సరానికి 23.5 మిలియన్ల టన్నుల వాణిజ్య సామర్థ్యం కలిగిన పోర్టుగా అభివృద్ధి చెందుతుంది. బహుళ రవాణా విధానాలకు అనుకూలంగా ఉండేలా, 16-18 మీటర్ల లోతుతో నిర్మిస్తున్న ఈ పోర్ట్‌లో ప్యానమాక్స్, కేప్‌సైజ్ వాణిజ్య నౌకల రాకపోకలకు వీలుంటుంది. పోర్ట్ నిర్మాణానికి సంబంధించిన పనులు వేగంగా సాగుతున్నాయి. ఈ ప్రాజెక్ట్‌తో మొదటి దశలో దాదాపు 25,000 ఉద్యోగాలు, తరువాత దశల్లో 35,000కు పైగా నేరుగా, పరోక్షంగా ఉద్యోగాలు కలుగుతాయని అంచనా. పరిశ్రమలు, హార్బర్లు, రవాణా కేంద్రాలు, ఉపశాఖలు ఏర్పడటంతో మిగిలిన గ్రామాలు నగరాల్లా మారే అవకాశముంది. ఈ ప్రాజెక్టుకు మద్దతుగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన 200 కిలోమీటర్ల కోస్తా హైవే అనుసంధానం ప్రత్యేకంగా చెప్పుకోదగిన అంశం. భోగాపురం విమానాశ్రయం నుంచి మూలపేట పోర్ట్ వరకూ, అక్కడి నుంచి భీమిలి వరకూ ఈ హైవే సాగనుంది. ఇది సముద్ర-గగన రవాణా మౌలిక సదుపాయాలను సమన్వయం చేస్తుంది. ఈ మార్గాలు లాజిస్టిక్స్ రంగాన్ని వేగవంతం చేస్తూ, అంతర్జాతీయ స్థాయిలో పెట్టుబడుల ప్రవాహానికి సహకరిస్తాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 'ఆంధ్రప్రదేశ్ లాజిస్టిక్స్ కార్పొరేషన్' ఏర్పాటు చేస్తామనీ, 2026 డిసెంబర్ నాటికి మొదటి దశ పనులు పూర్తవుతాయనీ తెలిపారు. ఇప్పటికే మచిలీపట్నం, రామాయపట్నం, కాకినాడ గేట్వే పోర్టుల ప్రగతికి సంబంధించి సమీక్షలు జరిగాయి. ఇందులో మూలపేట ప్రాజెక్ట్ 46.59పురోగతితో ఉంది. శ్రీకాకుళం జిల్లా తూర్పు తీరానికి అమలవుతున్న మూలపేట పోర్ట్ ప్రాజెక్ట్‌కి అనుకూలంగా, వివిధ రంగాల్లో పలు పరిధిలో అంతర్జాతీయ పెద్ద పెట్టుబడిదారులు ఆసక్తి కనబరిచారు. అంతర్జాతీయస్థాయి కంపెనీలు, గ్రీన్ ఎనర్జీ ప్లాంట్లు, న్యూక్లియర్ రవాణా పథకాలు అనుసంధానం కలిగి ఉన్నాయి. సుమారు 10,000 కోట్ల పెట్టుబడితో చేపట్టబోయే ఈ ప్రాజెక్టు, 2029 నాటికి 180 కిలోటన్నులకు గ్రీన్ హైడ్రోజన్,1 మిలియన్ టన్నుల గ్రీన్ అమోనియా ఉత్పత్తికి లక్ష్యంగా ఉంది. అమెరికా కేంద్రంగా పనిచేస్తున్న ఎక్స్ఆన్‌మొబిల్ కంపెనీ ఇప్పటికే 83,500 కోట్ల పెట్టుబడితో పెద్ద పరిమాణంలో పోలీమర్ పరిశ్రమ నెలకొల్పడానికి ముందుకొచ్చింది. వారు పరిశీలించిన భూమి ప్రదేశంలో 1,250 ఎకరాల్లో గ్రీన్‌ఫీల్డ్ పరిశ్రమ నిర్మాణానికి తగిన వాతావరణం ఉందని నిర్ధారణకు వచ్చారు. ఇది రాష్ట్రానికి పరిశ్రమల పరంగా అత్యంత కీలక మలుపు. అలాగే యునైటెడ్ కింగ్‌డమ్‌కు చెందిన యంనా కంపెనీ సైతం మూలపేట సమీపంలో 20,000 కోట్ల విలువైన గ్రీన్ అమోనియా ప్లాంట్ ఏర్పాటుకు ప్రతిపాదన ఇచ్చింది. మరోవైపు కోల్‌కతా ఆధారిత హాల్దియా పెట్రోకెమికల్స్ సంస్థ శ్రీకాకుళం జిల్లాలో 1.2 లక్షల కోట్లతో పెద్ద కెమికల్ పార్క్ ఏర్పాటుపై ముందడుగు వేసింది. ఈ పరిశ్రమ కోసం దాదాపు 3,000 ఎకరాలు అవసరం అవుతుందని అంచనా. ఇక ముంబయిలోని కళ్యాణి స్టీల్స్ సంస్థ 30,000 కోట్ల పెట్టుబడితో, 2,000 ఎకరాల్లో పోర్ట్ ఆధారిత స్టీల్ ఫ్యాక్టరీను నెలకొల్పే ప్రతిపాదన తెచ్చింది. విశాఖపట్నం పోర్ట్ అథారిటీ కూడా ఈ ప్రాజెక్టులో 49శాతం వాటా కోసం ఆసక్తి చూపనట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఆ ప్రతిపాదనపై సమీక్ష చేస్తోంది. 2030 నాటికి 145 మిలియన్ టన్నుల రవాణా సామర్థ్యం సాధించడమే లక్ష్యం. 2047నాటికి దేశ రవాణాలో 20శాతం వాటా పొందాలని యోచన. అలాగే రాష్ట్ర జిడిపిలో లాజిస్టిక్స్ ఖర్చు 14 శాతం నుంచి 6-8 శాతానికి తగ్గించాలన్నది లక్ష్యంగా ఉంది. పోర్ట్ అభివృద్ధివల్ల కేవలం రవాణా రంగం మాత్రమే కాదు, మత్స్యకారులకు, ఫిషింగ్ హార్బర్లకు, అనుబంధ పరిశ్రమలకుఅనేక అవకాశాలు లభించనున్నాయి. పర్యాటకరంగానికి ఇది తోడ్పాటు కలిగించనుంది. ఆర్థిక కార్యకలాపాలు విస్తరించడంవల్ల పేదరికం తగ్గించడంలో ఇది ఓ కీలకపాత్ర పోషిస్తుంది. అదే సమయంలో విద్య, శిక్షణ, ఉపాధి అవకాశాలు పెరగడంవల్ల స్థానిక యువత ఉద్యోగ విభాగాల్లో ప్రవేశించగలుగుతారు. అయితే, ఈ ప్రాజెక్టుతోపాటు పర్యావరణ పరిరక్షణ, భూసేకరణ సమస్యలు, రైతుల హక్కులు, స్థానిక జనాభా మీద ప్రభావం వంటి అంశాలపై ప్రభుత్వం శ్రద్ధ వహించాల్సిన అవసరంఉంది. భూముల అభివృద్ధిలో రైతుల అభిప్రాయాలను, పునరావాసాన్ని గౌరవించాలి. పర్యావరణ అనుమతులు, అడవుల భూముల సమస్యలు, కోస్తా జోన్ నిబంధనలు - ఇవన్నీ సున్నితమైన అంశాలు కావడంతో ప్రాజెక్ట్ సుస్థిరతకు వీటిపై స్పష్టత అవసరం. ప్రభుత్వం తయారుచేసిన డీటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్‌లో పర్యావరణ ప్రభావ అధ్యయనం కోస్తా రెగ్యులేషన్ జోన్ రూల్స్, ఫారెస్ట్ క్లీరెన్స్ మొదలైనవి పరిగణనలోకి తీసుకుంటూ ప్రణాళిక రూపొందించారు. ఈఅధ్యయనాల్లో స్థానిక సమాజాల అభివృద్ధి, వారికి కలిగే ప్రయోజనాలు, భూసేకరణ పరిహారాలు మొదలైన అంశాలు సైతం చేర్చబడ్డాయి. ఈపోర్ట్ కేవలం రవాణాకేంద్రంగా మాత్రమేకాకుండా, తూర్పుతీర అభివృద్ధికి దిశానిర్దేశకంగా మారుతోంది. ఇది దేశీయ వాణిజ్యానికి, అంతర్జాతీయ పెట్టుబడులకు తలుపులు తెరుస్తోంది. ●

# విద్యావ్యవస్థలో ఉన్నత ప్రమాణాలు పెరగాలి

డాక్టర్. వై. సంజీవ కుమార్

నాటి విద్య వ్యవస్థలో ఆధునిక వసతులు లేకున్నా, ఉపాధ్యాయులు, లెక్చెరర్ల, ప్రొఫెసర్లు నిజాయితీగా, నిబద్ధతతో ప్రతి విద్యార్థిపట్ల శ్రద్ధ తీసుకొని, నాణ్యమైన విద్యను అందించేవారు. అప్పటి చిన్నారులే నేడు అత్యున్నతమైన స్థానాలలో ఉన్నారు. కఠినమైన దండన విధించే స్వేచ్ఛ ఉండేది విద్యాపకులకు. నేటి విద్యావ్యవస్థలో అన్ని ఆధునీకమే అయినా సరైన విద్యను అందించలేకపోతున్నారు. నేడు అన్ని హంగులు, ఆర్భాటాలే, ప్రచారంలో తల్లిదండ్రుల ఆలోచనలను, ఆశలను గాలిలో విహారింపచేస్తున్నారు. నాడు ఉన్నతమైన విద్యలోకి అడుగు వేయడానికి పిల్లల మైండ్ సర్దుబాటు అవుతుందా లేదా, ఆ చదువుకు తట్టుకోగలరా లేదా అనేవి అన్ని అలోచించి అడుగు ముందుకు వేసేవాళ్లు. నేడు ప్రతి తల్లిదండ్రి కోరిక పిల్లలు ఇంజినీర్లు, డాక్టర్లు, పెద్ద ఉన్నతమైన స్థానంలోకి వెళ్లాలి అనే ఆశలతోనే ఉంటున్నారు. వీళ్ల ఆలోచనలకూ తగ్గట్టు కార్పొరేట్ విద్యాసంస్థలు గాలిలో మేడలు కట్టిస్తున్నారు. తల్లిదండ్రులు తమ స్తోమతను మించి అడుగు ముందుకు వేస్తున్నారు. మరీ ముఖ్యంగా తమ పిల్లలు వత్తిడిని తట్టుకోగలరా లేదా అనేది ఆలోచించడం మానేశారు. ఉపాధ్యాయుల దండనకు కూడా తల్లిదండ్రులు యుద్ధానికి వెళ్తున్నారు. చదువుల్లో వెనకపడ్డామని ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. చదువు అందరికి అవసరమే ఆలా అని ప్రాణాలు తీసుకునే చదువులు అవసరం లేదు. తల్లిదండ్రుల అత్యాశకు విద్యార్థులు వత్తిడికి లోనవుతూ బలిదానం చేసుకుంటున్నారు. ప్రభుత్వాలు క్షత్రస్థాయి పరిశీలన చేయడంలేదు. విద్యార్థులకు సరైన అవగాహన కలిపించే వాళ్లు కరువైనారు. ప్రమాదం జరిగినప్పుడే హడావుడి చేసి మర్చిపోతున్నారు. నేటి విద్యావ్యవస్థలో వంద శాతంలో నుంచి 0.01 శాతంమంది మాత్రమే ఉన్నత చదువులో రాణిస్తున్నారు, మిగితా 99.99 శాతం విద్యపట్ల అవగానలేకపోవడం, వత్తిడికి లోనవడం, అనేక ఇతర కారణాల వలన మధ్యలో విఫలమవుతున్నారు. మరి కొందరు అన్నిట్లో ఉన్నతమైన మార్కులు వచ్చినా, చదివిన చదువులో ప్రాక్టికల్ నాలెడ్జి లేకపోవడం వలన కూడా విఫలమవుతున్నారు. పదవతరగతి తరవాత సరైన అవగాహన లేకపోవడం వలననే అనేక మంది విద్యార్థులు వేసే తప్పటడుగు వాళ్ల జీవితాలలో భారీమూల్యం చెలించుకోవలసి వస్తుంది. పలానా వాళ్లు ఈ కోర్స్ తీసుకున్నారు మనం కూడా ఆ కోర్స్ తీసుకోవాలి, వాళ్లుఈ పని చేసారు, నేను ఈ పని చేయాలి, వాళ్ళు ఎం సెంట్‌కి ప్రిపేర్ అవుతున్నారు, నేను ప్రిపేర్ అవ్వాలి, వాళ్లు పాలనా కాలేజీలో చేరినారు, మేము మా పిల్లలను అందులో చేర్పించాలి, అనే



ఆలోచనల నుంచి బయటపడ్డప్పుడే విద్యా వ్యవస్థలో వారికి ఏది అవసరం, ఏది చేయగలరు అనే మార్గం గోచరిస్తుంది. హంగు హార్భాటాలు ప్రచారం చేసుకునే విద్యాసంస్థలలో చేరాలి, అక్కడ చేరితేనే స్టేటస్ పెరుగుతుంది అనే ఆలోచనల నుంచి తల్లిదండ్రులు బయటకు రావాలి. ఎనిమిదవ తరగతి నుంచే ప్రతి విద్యార్థికి చదువులలో రకాలు, ఎం చదివితే ఏ వైపు వెళ్తే ఏవిధంగా జీవితం ఉంటుంది అనేది తెలియజేయగలిగితే పదవతరగతి వచ్చేసరికి వాళ్ళ ఆలోచనలు పరిణితి చెంది వాళ్ల విజయం సాదిస్తాం అనుకునే కోర్స్‌లోనే చేరుతారు. అలానే కష్టపడతారు, విజయం సాధిస్తారు. చదువుతోపాటు చిన్నప్పటినుంచే విద్యార్థులకు ఆటల పట్ల అవగహన కలిపించే విధంగా ప్రతి శనివారం ఆటల రోజుగా నిర్ణయించి అన్నిరకాల ఆటలు ఆడిస్తే విద్యార్థులలో ఆత్మస్థైర్యంతోపాటు ఆటల్లో ప్రావీణ్యం పొందే అవకాశం ఉంటుంది. నచ్చిన ఆటనుస్ఫూర్తిగా తీసుకోని ఆటలో రాణించడానికి అవకాశం ఉంటుంది. ఎప్పటికప్పుడు భవిష్యత్‌లో అన్నిరంగాలలో వచ్చేమార్పులను వివరించగలితే వాళ్ళమేధాశక్తి పెరుగుతుంది. ఉన్నతమైన ఆలోచనలతో ముందుకు సాగుతారు. ప్రభుత్వ విద్యావ్యవస్థ విషయానికి వస్తే నేటికీ మరుగుదొడ్లు, మూత్రశాలలు లేని పాఠశాలు దర్శనమిస్తాయి. ఉపాధ్యాయులు టెక్నాలజీ తగ్గట్టు విద్యార్థులకు నెరిపించే నైపుణ్యాన్ని మెరుగుపర్చుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ప్రతిబడిలో ఉన్నతమైన ప్రమాణాలు పాటించినప్పుడే విద్యార్థులకు చిన్నప్పటి నుంచే మంచి అవగాహనా అలవర్చుకోవడానికి అవకాశముంటుంది. విద్యావ్యవస్థను ఎప్పటికప్పుడు ఆధునీకరించుకోవలసిన బాధ్యత ప్రభుత్వానికుంది. తల్లిదండ్రులు కూడా పాఠశాలలో, కళాశాలల్లో చేర్పించాము మా పనైపోయింది అనే భావన నుంచి బయటకు వచ్చి వాళ్ళుఎలా చదువుతున్నారు, వాళ్ళ విద్యాప్రమాణాలు ఎంతవరకు మెరుగుపడ్డాయి, పిల్లల ప్రవర్తన ఎలా ఉంది అన్ని గమనిస్తూ లోపాలను సరిచేస్తూ ఉన్నప్పుడే వాళ్లు ఉన్నతమైన చదువుచదవడానికి అవకాశం ఉంటుంది. ఉన్నతమైనస్థానాలను పొందేమార్గం ఏర్పడుతుంది. ప్రభుత్వ ఉపాధ్యాయులకు ప్రభుత్వం నిర్వహించే వివిధ కార్యక్రమాల నుంచి మినహాయింపు ఇచ్చి ఉపాధ్యాయులను ఉపయో గించుకోవడం తగ్గించి వాళ్లు పిల్లలకు భోదించే విద్యకు మెరుగైన ప్రమాణాలు జోడించి ప్రతి సంవత్సరం ఒక నెల రోజుల పాటు ప్రత్యేక శిక్షణ ఇవ్వగలిగితే ఉపాధ్యాయులు కూడా విద్యలో మెరుగవుతారు. విద్యార్థులకు మరింత సరి కొత్త విద్యను అందించే అవకాశం ఉంటుంది. మార్పు ఒక్క రోజుతో సాధ్యం కాదు, నిరంతరంగా ప్రక్రియ మార్పులు కొనసాగించినంత కాలం విద్యలో అనేక పెనుమార్పులు సంభవిస్తాయి. చదువును ఆధునీకరణ చేయడానికి అవకాశం ఉంటుంది. ●

# ప్రజావాక్కు



## మద్యం విక్రయ కేంద్రాలను తొలగించాలి

ఇటీవల ఏపిలో కొత్తగా ఏర్పాటు చేసిన మద్యం విక్రయ కేంద్రాలు కొన్ని నగరాలలో జనవాడల మధ్య ఉంటున్నాయి. దీనికి తోడు వివిధ జంక్షన్‌లోకి వచ్చే జనం ఆ మార్గం గుండావస్తారు. మద్యసేవకులు మోతాదు ఎక్కువై అక్కడ ఇతరులతో ఘర్షణలు శృతి మించి కొట్టుకుంటూ ఆ దృశ్యం భయం కలుగుతున్నది. కొందరు రహదారి ప్రక్కన అసహ్యంగా పడిపోయి అక్కడే పడుకుంటున్నారు. కుటుంబాల ప్రజలు స్థానిక ప్రజా ప్రతినిధులకు ఫిర్యాదు చేస్తున్నారు. దుకాణదార్లు ఏమిచేయలేక పోతున్నారు. ఇకపై కొత్త షాప్‌లకు ప్రదేశం కాస్త దూరంగా ఉంటే ఈ సమస్య కొంత తగ్గుతుంది .

- బొల్లోజు మేఘనాధ్, విశాఖపట్నం

## ఇజ్రాయెల్ ఆట కట్టించాలి

పాలస్తీనా దేశంతో చేసిన యుద్ధంలో గాజా పౌరులు దాదాపు డెబ్బై వేలమందిసైనికులు, సామాన్యులు చనిపోవడమేగాక, స్థిర చరాస్తులు కూడా నాశనమైనాయి. మరో ఘోరమైన దుర్ఘటన ఏమంటే గాజాలో ఆకలిగొన్న వారికి ఆహారం తీసుకొస్తున్న వాహనాన్ని తన సైనిక బలంతో ఆపివేయడం వలన ఆకలి బాధ భరించలేక అనేక పసి ప్రాణాలు గాలిలో కలసి పోయాయి. ఇజ్రాయెల్ ప్రధాని అసలు మనిషేనా అనే అనుమానం వస్తోంది. ఈదురాగతాన్ని చూస్తూ ఊరుకుంటున్న సభ్య దేశాలు ఇజ్రాయెల్‌ను గట్టిగా మందలించలేవా? బ్రిటన్, ఫ్రాన్స్, కెనడా స్వల్పంగా మందలించడంతో కడుపు నిండని ఆహార పదార్థాలను అందించడానికి ఒప్పుకున్నాడట. లేకపోయినట్లయితే ఈ పాపంలో అన్ని దేశాలు పాలుపంచుకున్నట్లే.

- ఎన్. రామారావు, నల్గొండ

## డిఏ బకాయిలు చెల్లించాలి

సామాన్య ప్రయాణికులకు అందుబాటులేని టికెట్స్ ధరలతో వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లు, బుల్లెట్ రైళ్లు పేరుతో హడావుడి చేయడం మినహా సాధారణ ప్రయాణికుల రద్దీకి తగినట్టుగా రెగ్యులర్‌రైళ్లను నడపకపోవడం, కొన్ని పాసింజర్, ఎక్స్‌ప్రెస్ రైళ్లను రద్దు చేయడం పలువురి ప్రాణాలను బలిగొంటోంది. సామాన్యుల బాధను ప్రభుత్వం ఎప్పుడు గుర్తిస్తుందని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సామాన్యుల బాధలు పట్టించుకోండి.

- డి. వెంకట్, కర్నూల్

## విద్యావిధానాల్లో సమూల మార్పులు రావాలి

చైనాలో వ్యవసాయానికి విద్యకు చాలా ప్రాధాన్యత ఇస్తారు. చైనాలో విద్య వాళ్ల మాతృభాషలో ఉంటుంది. బాగా చదివి చైనా విద్యార్థులు చైనా కోసమే పని చేస్తారు. మనదేశంలో కూడా విద్యా విధానాల్లో సమూల మార్పులు తీసుకురావాలి. ప్రతి గ్రామంలోనూ ఈరోజుల్లో పదవ తరగతి పాసైన యువతులు ఉన్నారు. ఎల్కేజీ నుండి 5వ తరగతి వరకు ప్రతి పాఠశాలలో ఎలిమెంటరీ స్కూల్‌ను ఆ గ్రామంలో పెళ్లి కాని యువతుల చేతరన్ చేయించాలి. ఆరవ తరగతి నుండి ప్లస్‌టు వరకు హైస్కూల్ విద్యగానే మార్పులు చేసే ప్రతి సబ్జెక్టు వంద మార్కులు ఉండేలాగా చూడాలి. అవసరంలేని ఆర్ట్స్ కామర్స్ సబ్జెక్టులు మూసివేయాలి.

- వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

## కఠిన చర్యలు అవసరం

మద్యం సేవించి డ్రైవింగ్ హైదరాబాద్‌లో ప్రజల భద్రతకు తీవ్రమైన ముప్పుగా మారింది. వాహనదారులే కాకుండా, అమాయక ప్రయాణికులు, బాటసారులు కూడా ఈ ప్రమాదానికి గురవుతున్నారు. పట్టుబడిన వారిలో ఎక్కువమంది 18 నుండి 40 ఏళ్ల మధ్యవారే. వారిరక్తంలో మద్యం స్థాయిలు ప్రమాదకరంగా ఎక్కువగా ఉన్నాయి. పండుగలు, ప్రత్యేక సందర్భాల్లో మద్యం సేవించి డ్రైవింగ్ కేసులు పెరుగుతుండటం ఆందోళనకరం. మద్యం సేవించి వాహనం నడపడం కేవలంచట్ట ఉల్లంఘనేకాదు, ఇదిప్రాణాలకు ప్రమాదకరం. దీనివల్ల ప్రమాదాలు, గాయాలు, మరణాలు జరుగుతున్నాయి. కుటుంబాలు దెబ్బతింటున్నాయి. ఆరోగ్య సేవలపై భారం పెరుగుతోంది.

- వి. కృష్ణ కుమార్, హైదరాబాద్

## జీవవైవిధ్య పరిరక్షణ

మానవునికి ప్రకృతి, జీవవైవిధ్యం రెండు కళ్లు వంటివి. ఆధునిక మానవుని జీవనశైలి మార్పు వలన పర్యావరణ లేమితో పుడమి వేడెక్కిపోవటంతో పాటు జీవవైవిధ్యం దెబ్బతింటుంది. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక వన, జల, జీవరాశులున్న దేశాల్లో ఇండియ స్థానం8వది. ఈసంవత్సరం జీవవైవిధ్య దినోత్సవం నినాదం ప్రకృతితో సామరస్యం, స్థిరమైన అభివృద్ధి. భారత్‌లో ఉన్న 18 జీవావరణ ప్రదేశాల పరిరక్షణ కోరకు ప్రజల్లో జీవ, పర్యావరణంపై అవగావనను ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు మరింత కృషి చేయాలి. కళాశాలలో గ్రీన్ క్లబ్ ద్వారా పచ్చదనం పెంపొందించాలి.

-షేక్ మీరా, రాజమండ్రి

మన వి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# వచ్చే ఫిబ్రవరిలో బంగ్లా ఎన్నికలు

## మొదటి వారంలోనే నిర్వహణకు బంగ్లా ఇసి ఏర్పాట్లు, కచ్చితమైన తేదీ రెండు నెలల ముందే వెల్లడిస్తాం: ఇసి



**ఢాకా,ఆగస్టు 10:** బంగ్లాదేశ్‌లో 13వ పార్లమెంట్ ఎన్నికలకు రంగం సిద్ధమవుతోంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి మొదటి వారంలో దేశంలో సాధారణ ఎన్నికల నిర్వహించనున్నట్లు బంగ్లాదేశ్ ఎన్నికల సంఘం ప్రకటించింది. అయితే స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా, సజావుగా ఎన్నికలు నిర్వహించడం సవాలుతో కూడుకున్న పని అని చీఫ్ ఎలక్షన్ కమిషనర్ ఎ.ఎం.ఎం. నసీరుద్దీన్ అన్నారు. ఎన్నికలు నిర్వహించే కచ్చితమైన తేదీని షెడ్యూలు ప్రకటించడానికి రెండు నెలల ముందే వెల్లడిస్తామని చెప్పారు. ప్రజలు ఎన్నికల వ్యవస్థపై నమ్మకం కోల్పోయారని, ఎన్నికల కమిషన్‌ది, ఎన్నికల నిర్వహించే పరిపాలనా యంత్రాంగానిది అదే పరిస్థితి అని వెల్లడించారు. కోల్పోయిన నమ్మకాన్ని పునరుద్ధ రించేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నామన్నారు. వచ్చే ఫిబ్రవరిలో దేశ సార్వత్రిక ఎన్నికలు జరుగుతాయని తాత్కాలిక ప్రభుత్వ ప్రధాన సలహాదారు మొహమ్మద్ యూనస్ ఈ నెల 5న ప్రకటించిన విషయం తెలిసిందే. రాబోయే రంజాన్ కంటే ముందుగానే అంటే 2026 ఫిబ్రవరిలో ఎన్నికలు నిర్వహించాలని ఈసీని కోరనున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో చీఫ్ ఎలక్షన్ కమిషనర్ తాజాగా ఈ వ్యాఖ్యలు చేశారు. కాగా, జులై 2024 తిరుగుబాటు తర్వాత షేక్ హసీనా నేతృత్వంలోని అవామీ లీగ్ ప్రభుత్వ పతనమైన విషయం తెలిసిందే. పెద్ద సంఖ్యలో విద్యార్థులు తిరుగుబాటు చేయడంతో చివరకు హసీనా ప్రభుత్వం ఆగస్టు 2024న పడిపోగా ఆమె భారత్‌కు చేరుకుంది. ఆ తర్వాత యూనస్ నాయకత్వంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటైంది. గత కొన్ని నెలలుగా బంగ్లాదేశ్‌లోని రాజకీయ పార్టీలు తాజా సార్వత్రిక ఎన్నికలను డిమాండ్ చేస్తున్నాయి. కాగా, మాజీ ప్రధాని షేక్ హసీనాకు చెందిన అవామీలీగ్ కార్యకలాపాలను తాత్కాలిక ప్రభుత్వం రద్దుచేసింది. దీంతో మరో మాజీ ప్రధాని ఖలీదా జియాకు చెందిన బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ) ఈ ఎన్నికల్లో విజయం సాధించనుందని పరిశీలకులు భావిస్తున్నారు. ఫిబ్రవరిలో జరగనున్న ఎన్నికల్లో తాము పాల్గొంటామని బీఎన్‌పీ తాత్కాలిక అధ్యక్షుడు, ఖలీదా కుమారుడు తారిక్ రెహ్మాన్ వెల్లడించారు. అయితే జులైలో తిరుగుబాటు చేసిన నాయకులు కలిసి ఏర్పడిన కొత్త రాజకీయ పార్టీ నేషనల్ సిటిజన్ పార్టీ సైతం రానున్న ఎన్నికల్లో పోటీ చేయనుంది. దీంతో బంగ్లాదేశ్ ప్రజలు ఎలాంటి తీర్పు ఇస్తారో వేచిచూడాల్సిందే.



## బీహార్ డిప్యూటీ సీఎంకు రెండు ఓటరు కార్డులు!

### ఆర్జేడీ చీఫ్ తేజస్వి యాదవ్ ఆరోపణ

**పాట్నా, ఆగస్టు 10:** బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణ వివాదం కొత్త మలుపు తిరిగింది. బీజేపీ నేత, డిప్యూటీ సీఎం విజయ్ కుమార్ సిన్హాకు రెండు ఓటరు కార్డులున్నాయని ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ ఆరోపించారు. దీనికి సంబంధించిన ఆధారాలను మీడియా ముందు బయట పెట్టారు. ఉపముఖ్యమంత్రి సిన్హాకు వేర్వేరు అసెంబ్లీ సెగ్మెంట్లలో రెండు ఎపిక్ నంబర్లు ఉన్నాయని ఆరోపించారు. ఈ రెండు ఓటరు కార్డుల్లో ఆయన వయస్సు కూడా భిన్నంగా ఉన్నదని విమర్శించారు. బంకీపూర్ సెగ్మెంట్‌లో ఉన్న ఓటరు కార్డులో 60ఏళ్ల వయస్సు, లఖీసరాయ్‌లోని ఓటరు కార్డులో 57 ఏళ్ల వయస్సు ఉన్నదని తెలిపారు. 'ఈ రెండు ఎపిక్ నంబర్ల జారీకి సంబంధించిన పత్రాలపై ఆయన సంతకం చేసి ఉండాలి లేదా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ మొత్తం మోసపూరితమైనది' అయి ఉండాలి అని ఆరోపించారు. ఈ మోసానికి పాల్పడిన సిన్హాపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కాగా, తేజస్వీ యాదవ్ ఆరోపణలను డిప్యూటీ సీఎం విజయ్ కుమార్ సిన్హా ఖండించారు. తన కుటుంబం గతంలో బంకీపూర్ అసెంబ్లీ ప్రాంతంలో నివసించిందని తెలిపారు. దీంతో అక్కడి ఓటరుజాబితా నుంచి తన పేరును తొలగించాలని కోరుతూ ఫారమ్ నింపినట్లు చెప్పారు. లఖీసరాయ్ ఓటరు జాబితాలో తన పేరును చేర్చినట్లు వివరించారు. 'జంగిల్ రాజ్ యువరాజు మోసం చేస్తాడు. మేం అలాంటి పనులకు పాల్పడం. దుర్వినియోగపరుస్తూ రాజ్యాంగ పదవిలో ఉన్న ఒకరు సరైన జ్ఞానం లేకుండా రాజకీయాలను దుర్వినియోగం చేస్తున్నారు' అని తేజస్వీ యాదవ్‌పై ఆయన మండిపడ్డారు.

# నిర్మలా సీతారామన్‌కు 'భారత లక్ష్మి' పురస్కారం



**ఉడుపి, ఆగస్టు 10:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కర్ణాటక ఉడుపిలోని శ్రీకృష్ణ మఠంలో పర్యటన సందర్భంగా ఆమెకు ఉడుపిలోని చారిత్రాత్మక శ్రీ కృష్ణ మఠం 'భారత లక్ష్మి' అనే ప్రతిష్ఠాత్మక బిరుదును ప్రదానం చేసి గౌరవించింది. ఆర్థిక మంత్రిగా ఆమె దేశానికి అందిస్తున్న నిస్వార్థ సేవలకు, నిజాయితీతో కూడిన అంకితభావానికి గుర్తింపుగా ఈ బిరుదును అందించారు. ఈ సత్కారాన్ని పర్యాయ పుత్తిగే మఠం పీఠాధిపతి సుగుణేంద్ర తీర్థ స్వామి స్వయంగా ఆమెకు అందజేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ, ఉడుపి అష్ట మఠాలు తమ సేవా సంస్కృతితో దేశానికి స్ఫూర్తినిస్తున్నాయని ప్రశంసించారు. ముఖ్యంగా అన్నబ్రహ్మ సంప్రదాయం ద్వారా వేలాది మందికి నిస్వార్థంగా అన్నదానం చేయడం అభినందనీయమని కొనియాడారు. భగవద్గీత సందేశాన్ని వ్యాప్తి చేయడానికి నిర్వహిస్తున్న కోటి గీత లేఖన యజ్ఞ వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు అద్భుతమైనవని ఆమె ప్రశంసించారు. ఈ కార్యక్రమాల ద్వారా సమాజంలో ధర్మం, సేవ, ఆధ్యాత్మికత పెంపొందుతాయని ఆమె పేర్కొన్నారు. పీఠాధిపతి సుగుణేంద్ర తీర్థ స్వామి ఆమెకు 'భారత లక్ష్మి' బిరుదును ప్రదానం చేస్తూ ఆమె ఆర్థిక మంత్రిగా దేశాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారని, సామాన్యుల జీవితాల్లో మార్పు తీసుకురావడానికి కృషి చేస్తున్నారని ప్రశంసించారు. నిజాయితీ, నిబద్ధతతో కూడిన ఆమె సేవలు దేశానికే గర్వకారణమని ఆయన అన్నారు. ఈ పర్యటనలో నిర్మలాసీతారామన్ కేవలం సత్కారం మాత్రమే అందుకోలేదు. శ్రీకృష్ణ మఠం చుట్టూ నిర్మించిన సంప్రదాయ శైలియాలి అనే ప్రత్యేకనిర్మాణాన్ని కూడా ఆమె ప్రారంభించారు. 20 అన్నబ్రహ్మ సన్నిధిలో వంట తయారీలోనూ పాల్గొన్నారు.

# వరదసాయంపై ఉత్తరాఖండ్ బాధితుల ఆగ్రహం



**ఉత్తరకాశీ,ఆగస్టు 10:** ఉత్తరాఖండ్ ఇటీవలి వర్షాలు, వరద బాధితులు ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తమకు జరిగిన నష్టంతో పోలిస్తే ప్రభుత్వం అందిస్తున్న సాయం చాలా తక్కువని ఆవేదన వ్యక్తం చేస్తూ, తక్షణ సాయం కింద ఇచ్చిన రూ.5,000 చెక్కులను తిరస్కరించారు. ఈ ఘటన ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీజిల్లా ధరాలి గ్రామంలో చోటుచేసుకుంది. కొన్ని రోజుల క్రితం సంభవించిన ఆకస్మిక వరదలకు ధారాలి, హర్షిల్ గ్రామాల్లో తీవ్ర నష్టం వాటిల్లిన సంగతి తెలిసిందే. ధరాలి గ్రామం అయితే కొన్ని గంటల్లోనే మరుభూమిగా మారిపోయింది. వరద బురదకు ఇళ్లన్నీ నేలమట్టం అయిపోయాయి. సర్వం కోల్పోయిన బాధితులు ప్రభుత్వసాయంపై గుర్రుగా ఉన్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి నేతృత్వంలోని ప్రభుత్వం బాధితులకు తక్షణ సాయం కింద రూ.5,000 చొప్పున చెక్కులను పంపిణీ చేసింది. అయితే, తమ ఇళ్లు, దుకాణాలు, హోటళ్లు సర్వం కోల్పోయిన తమకు ఈ సాయం అవమానకరంగా ఉందని గ్రామస్థులు నిరసన తెలిపారు. ఈ విషయంపై ఉత్తరకాశీ జిల్లా మేజిస్ట్రేట్ ప్రశాంత్ ఆర్య స్పందిస్తూ.. ఇది కేవలం తక్షణ ఉపశమనం కోసం ఇచ్చిన మధ్యంతర సాయం మాత్రమేనని తెలిపారు. "పూర్తి నష్టాన్ని అంచనా వేసి, నివేదిక సిద్ధం చేశాక బాధితులకు సరైన పరిహారం అందజేస్తాం" అని ఆయన హామీ ఇచ్చారు. కాగా, వరద బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు ముమ్మరం చేసింది. వరదల్లో ఇళ్లు పూర్తిగా కోల్పోయిన వారికి, మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున నష్టపరిహారం అందిస్తామని ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి ప్రకటించారు. బాధితులకు పునరావాసం, జీవనోపాధి కల్పించే ప్రణాళికను సిద్ధం చేయడానికి రెవెన్యూ కార్యదర్శి నేతృత్వంలో త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేశారు. వారం రోజుల్లోగా ప్రాథమిక నివేదిక ఇవ్వాలని కమిటీని ఆదేశించారు. నిన్న ఐదో రోజు కూడా సహాయక చర్యలు కొనసాగాయి. హెలికాప్టర్ల ద్వారా మారుమూల ప్రాంతాల్లో చిక్కుకున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించడంతో పాటు, ఆహార పొట్లాలను జారవిడుస్తున్నారు. రాష్ట్ర విపత్తు స్పందన దళం (ఎస్‌డీఆర్‌ఎఫ్) జాగిలాలు, థర్మల్ ఇమేజింగ్ పరికరాలతో ధారాలి బజార్‌లోని శిథిలాల కింద గాలింపు చర్యలు చేపట్టింది. ఈ విపత్తులో ఇప్పటివరకు ఐదుగురు మరణించినట్లు అధికారులు ధ్రువీకరించగా, ఇద్దరి మృతదేహాలను వెలికితీశారు. మరో 49 మంది గల్లంతైనట్టు తెలిపారు. వెయ్యి మందికి పైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. విద్యుత్, మొబైల్ నెట్‌వర్క్‌లను పునరుద్ధరిస్తూ, సామూహిక వంటశాలల ద్వారా బాధితులకు ఆహారం, దుస్తులు అందిస్తున్నారు.



## ఓటర్ల జాబితాపై సొంతపార్టీనేతల పైనే మంత్రి రుసరుసలు

**బెంగళూరు, ఆగస్టు 10:** లోక్‌సభ ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని కాంగ్రెస్ పార్టీ ఎంపీ రాహుల్ గాంధీ ఇటీవల ఆరోపించిన సంగతి తెలిసిందే. కర్ణాటక లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 16 సీట్లు గెలుస్తుందని ఇంటర్నల్ పోల్స్ అంచనా వేశాయి. అయితే కాంగ్రెస్‌కు 9 సీట్లు మాత్రమే వచ్చాయని, దీనికి కారణం ఓట్లను చోరీ చేయడమేనని ఆయన ఆరోపించారు. ఈ అంశంపై కర్ణాటక మంత్రి కేఎన్ రాజన్న స్పందిస్తూ రాహుల్ గాంధీకి మద్దతు ప్రకటించారు. అదే విధంగా కర్ణాటకలోని సొంత పార్టీ నేతలపై కేఎన్ రాజన్న తీవ్ర ఆగ్రహం వెలిబుచ్చారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే లోక్‌సభ ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల జాబితాను తయారు చేశారని రాజన్న పేర్కొన్నారు. మరి ఆ ఓటర్ల జాబితాలో అక్రమాలు జరిగితే ఆ సమయంలో ఎవరూ ఎందుకు మాట్లాడలేదు? ఎందుకు మౌనంగా ఉన్నారని కాంగ్రెస్ నేతలను బహిరంగంగా ప్రశ్నించారు. ఓటర్ లిస్ట్‌లో అవకతవకలు జరగడంతోనే మోదీ మరోసారి ప్రధాని పదవి చేపట్టారన్నారు. ఎన్నికల సంఘం లోక్‌సభ ఎన్నికల ఓటరు జాబితాను మార్చిందనేది 100 శాతం నిజం అని స్పష్టం చేశారు. కర్ణాటకలోని మహాదేవపుర నియోజకవర్గంలో మోసం జరిగిందన్నారు. ముసాయిదా జాబితా తయారు చేసినప్పుడు, దాన్ని పర్యవేక్షించడం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత కాదా అని ప్రశ్నించారు. ఈ అక్రమాలన్నీ మన కళ్ల ముందే జరిగాయి. అప్పుడు మౌనం వహించడం సిగ్గుచేటు. ఇలాంటి మోసాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, అప్రమత్తంగా ఉండాలని, రాహుల్ గాంధీ నాయకత్వంలో పటిష్టంగా పని చేయాలన్నారు. రాజన్న వ్యాఖ్యలు పార్టీలో అంతర్గత చర్చకు దారి తీశాయి. కర్ణాటకలోని మహదేవపుర నియోజకవర్గంలో లక్షకు పైగా నకిలీ ఓటర్లు, నకిలీ చిరునామాలు, బల్క్ ఓటర్లు ఉన్నట్లు కాంగ్రెస్ పార్టీ దర్యాప్తులో తేలింది. బెంగళూరులోని మహదేవపుర అసెంబ్లీ స్థానంలో 6.5 లక్షల ఓట్లలో లక్షకు పైగా ఓట్ల 'దొంగతనం' జరిగింది. కర్ణాటకలోని అనేక బూత్‌లలో వేర్వేరు రాష్ట్రాలలో ఓటు వేసిన సుమారు 11వేల మంది ఓటర్లు ఉన్నట్లు గుర్తించాం. ఈ ఓటర్లపేర్లు, బూత్ నంబర్లు, చిరునామాల జాబితా మా వద్ద ఉంది అని ఇటీవల రాహుల్ గాంధీ పేర్కొన్న సంగతి తెలిసిందే.

## 'ఓట్ చోరీ' వెబ్‌సైట్ ప్రారంభించిన కాంగ్రెస్

**న్యూఢిల్లీ, ఆగస్టు 10:** బీహార్, మహారాష్ట్ర ఓటర్ల జాబితాలకు సంబంధించి విపక్ష కాంగ్రెస్ పార్టీతోపాటు ఇండియా కూటమి పార్టీలుకూడా భారీ స్థాయిలో ఆందోళన వ్యక్తంచేస్తున్న సంగతి తెలిసిందే. బెంగళూరులో జరిగిన సభలో కూడా రాహుల్ గాంధీ ఈసీని సవాల్‌చేస్తూ ఓటర్ల డిజిటల్ జాబితాలు బయటపెట్టాలని డిమాండ్ చేసారు. బీహార్ ప్రత్యేక రివిజన్ 'సర్'లో అక్రమాలు భారీగా జరిగాయని ఆయన ఆరోపించారు. ఇందుకోసమే తాము 'ఓట్ చోరీ' వెబ్‌సైట్ ప్రారంభించామన్నారు. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) లక్ష్యంగా తనవిమర్శల దాడిని మరింత తీవ్రతరం చేశారు. డిజిటల్ ఓటర్ల జాబితాను విడుదల చేయాలన్న తన డిమాండ్‌కు ప్రజల మద్దతు కూడగట్టేందుకు 'ఓట్ చోరీ' పేరుతో నేడు ఒక వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. దేశంలో ఓట్ల దొంగతనం జరుగుతోందని, దానిని అడ్డుకోవడానికి ప్రతి ఒక్కరూ మద్దతివ్వాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ప్రచారానికి సంబంధించి రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా ఒక వీడియోను పంచుకున్నారు. "వోట్ చోరీని బహిర్గతం చేయడం చాలా కీలకం" అని ఆయన పేర్కొన్నారు.ఈ ప్రచారానికి మద్దతుగా వెబ్‌సైట్‌నుసందర్శించాలని లేదా 9650003420 నంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వాలని ఆయన కోరారు. గత 10ఏళ్ల ఎలక్ట్రానిక్ ఓటర్ల జాబితాను, వాటికి సంబంధించిన వీడియో రికార్డింగ్‌లను అందించాలని ఆగస్టు 8న బెంగళూరులో జరిగిన ఒక కార్యక్రమంలో రాహుల్ గాంధీ ఈసీని డిమాండ్ చేసిన విషయం తెలిసిందే.

## అమెరికాలోని జార్జియాలో ఉల్కా శకలం

### అది భూమి కంటే ప్రాచీనం: శాస్త్రవేత్తలు

**వాషింగ్టన్, ఆగస్టు 10:** ఈ యేడాది జూన్ 26న జార్జియాలోని ఓ ఇంటిపై పట్టపగలు పడిన ఉల్క రహస్యాన్ని శాస్త్రవేత్తలు ఛేదించారు. మెక్‌డొనొగ్‌లోని ఓ ఇంటిపై ఉన్న ఇన్సులేషన్, ఇతర అడ్డంకులను ఛేదించుకొని భూమిపై సెంటీమీటరున్న చిన్న గుంతకు ఆ ఉల్క కారణమైంది. ఈ ఘటన జార్జియా, దక్షిణ కరోలినా రాష్ట్రాల్లో సంచలనం సృష్టించింది. చిన్న చెర్రీ టమాటా సైజులో ఉన్న ఈ ఉల్క శకలం 23గ్రాములే ఉంది. ఇది సూపర్ సోనిక్ వేగంతో భూమిపై పడినప్పుడు వచ్చిన శబ్దం చుట్టపక్కల కౌంటీలకూ వినిపించింది. జార్జియాలోని శాస్త్రవేత్తలు ఈ శకలంపై పరిశోధనలు చేశారు. ఇది దాదాపు 4.56 బిలియన్ సంవత్సరాల క్రితం తయారైనట్లు జియాలజిస్ట్ స్కాట్ హారిస్ గుర్తించారు. అంటే భూమి కంటే 2కోట్ల సంవత్సరాల పూర్వమని అభిప్రాయ పడ్డారు. భూమి 4.54 బిలియన్ యేళ్ల క్రితం ఏర్పడిందన్న అంచనాలున్నాయి. ఈ శకలం అంగారకుడు, బృహస్పతికి మధ్య ఉన్న ఓతోకచుక్క నుంచి విడిపోయి ఉంటుందని భావించారు.

ఈ ఉల్క శకలంపై శాస్త్రవేత్తతో సదరు ఇంటి యజమాని మాట్లాడారు. తన లివింగ్ రూమ్‌లో ఇప్పటికే ఖగోళ ధూళి కణాలు ఉన్నట్లు పేర్కొన్నాడు. తన ఇంటిని ఢీకొన్న వేళ సోనిక్ బూమ్, పైకప్పును తాకిన చప్పుడు, నేలను తాకిన శబ్దం వినిపించాయన్నారు. ఓ భారీ రైఫిల్‌ను తనకు దగ్గరగా పేల్చినట్లు అనిపించిందన్నారు.

## ఇండిగో సీటు శుభ్రతలేనందుకు రూ.1.5 లక్షల జరిమానా



**బాకు,ఆగస్టు 10:** విమానంలో తనకు కేటాయించిన సీటు అపరిశుభ్రంగా ఉందని పింకీ అనే మహిళా ప్రయాణికురాలు ఇండిగో ఎయిర్ లైన్స్ పై వినియోగదారుల హక్కుల ఫోరంను ఆశ్రయించింది. అజర్ బైజాన్ దేశంలోని బాకు సిటీ నుంచి ఢిల్లీకి వస్తుండగా తనకీ పరిస్థితి ఎదురైందని, ఎయిర్ లైన్స్ సిబ్బంది తీరుతో తాను మానసిక వేదనకు గురయ్యానని ఆరోపించింది. ఈ ఫిర్యాదును విచారించిన వినియోగదారుల హక్కుల ఫోరం ప్రయాణికులకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించలేదని తేల్చింది. ఇది సేవాలోపం కిందకే వస్తుందని స్పష్టంచేసింది. అయితే, సీటు బాగాలేదని పింకీ ఫిర్యాదుచేయడంతో ఆమెకు వేరే సీటు కేటాయించామని ఇండిగో సంస్థ వివరణ ఇచ్చింది. ఆ సీటులో కూర్చుని పింకీ ఢిల్లీకి చేరుకుందని తెలిపింది. ఈ వాదనను వినియోగదారుల ఫోరం పరిగణనలోకి తీసుకోలేదు. టికెట్ కొనుగోలు చేసిన ప్రయాణికులకు సరైన సదుపాయాలు కల్పించడం ఎయిర్ లైన్స్ కంపెనీల విధి అని, ఈ విషయంలో ఇండిగో సంస్థ విఫలమైందని తేల్చింది.పింకీ ఎదుర్కొన్న మానసిక వేదనకు, ప్రయాణంలో ఆమెకు కలిగిన అసౌకర్యానికి రూ.1.5లక్షల పరిహారం చెల్లించాలని తీర్పు చెప్పింది. దీంతోపాటు మరో రూ.25 వేలు లీగల్‌ఖర్చుల కింద చెల్లించాలని ఆదేశించింది.

# సంక్షిప్తంగా..

## భవిష్యత్తు విదేశాంగ మంత్రి అనుకుంటే అరెస్టయ్యారు



**బీజింగ్, ఆగస్టు 10:** చైనాలో కీలక నాయకుల అరెస్టుల పరంపర కొనసాగుతోంది. భవిష్యత్తులో మంత్రి పదవి చేపడతారనుకొన్న ఓ దౌత్యవేత్త ఇప్పుడు ఊచలు లెక్కపెడుతున్నారు. లియు జియాంచావ్ అనే సీనియర్ దౌత్యవేత్తను అధికారులు అరెస్టుచేసి ప్రశ్నిస్తున్నారని వాల్‌స్ట్రీట్ జర్నల్ ఆదివారం కథనం ప్రచురించింది. లియు భవిష్యత్తులో విదేశాంగ మంత్రి పదవి చేపట్టొచ్చని చాలా కాలంగా ప్రచారం జరుగుతోంది. ఈ యేడాది జూలైలో లియు ఓ విదేశీ పర్యటన ముగించుకొని బీజింగ్ తిరిగి రాగానే అధికారులు ఆయనను బంధించినట్లు వాల్‌స్ట్రీట్ వెల్లడించింది. తాజాగా ఈ అంశంపై స్టేట్ కౌన్సిల్ ఇన్ఫర్మేషన్ ఆఫీస్ వెంటనే ఎటువంటి కామెంట్ చేయలేదు. 61యేళ్ల లియు కమ్యూనిస్టుపార్టీ విదేశీరాజకీయ పక్షాలతో సంబంధాలు నిర్వహించే సంస్థలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

## రెండు నెలల్లోనే రెండోసారి ఆసిఫ్ మునీర్ యుఎస్ పర్యటన



**ఇస్లామాబాద్, ఆగస్టు 10:** పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్ అమెరికాలో పర్యటించారు. అక్కడి రాజకీయ, సైనిక ఉన్నతాధికారుల తోపాటు ప్రవాస పాకిస్థానీలతోనూ భేటీ అయ్యారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత ట్రంప్ విందులో పాల్గొన్న మునీర్.. రెండు నెలల వ్యవధిలోనే మరోసారి అక్కడ పర్యటించారు. ముఖ్యంగా భారత్‌పై అధ్యక్షుడు ట్రంప్ సుంకాల భారం మోపుతున్న వేళ తాజా పరిణామం చోటు చేసుకుంది. చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ అమెరికాలో అధికారిక పర్యటన చేస్తున్నట్లు పాక్ ఆర్మీ ఓ ప్రకటన చేసింది. అయితే, ఆయన ఎప్పుడు చేరుకున్నారు? ఎన్ని రోజులు ఉంటారనే విషయాలను వెల్లడించలేదు. యుఎస్ సెంట్రల్ కమాండర్ జనరల్ మైఖేల్ ఇ.కురిల్లా పదవీవిరమణ కార్య క్రమంలో మునీర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ద్వైపాక్షికసైనిక సహకారంలో కురిల్లా నాయకత్వం ఎంతగానో దోహదపడిం దన్నారు. ఈ సందర్భంగా యుఎస్‌కు చెందిన ఇతర సైనికాధికారులతో మునీర్ భేటీ అయ్యారు.

# అమెరికాతో పుతిన్ మైండ్‌గేమ్

## మైండ్ బ్లాక్ అయిన సిఐఎ

**మాస్కో, ఆగస్టు 10:** అంతర్జాతీయ రాజకీయాల్లో తనదైన శైలితో ప్రత్యర్థులకు చుక్కలు చూపే రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, తాజాగా అమెరికాను ఇరుకునపెట్టేలా సంచలన ఎత్తుగడ వేశారు. అమెరికా గూఢచార సంస్థ సీఐఏ డిప్యూటీ డైరెక్టర్‌నే లక్ష్యంగా చేసుకుని ఆయన ఆడిన మైండ్‌గేమ్‌తో వాషింగ్టన్ వర్గాలు దిగ్భ్రాంతికి గురయ్యాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తరఫున ప్రత్యేక దూతగా క్రెమ్లిన్‌కు వచ్చిన స్టీవ్ విట్కాఫ్‌తో సమావేశమైన పుతిన్, ఓ అనూహ్య బహుమతిని ఆయన చేతికి అందించి కలకలం రేపారు. అమెరికా గూఢచార సంస్థ సీఐఏ డిప్యూటీ డైరెక్టర్ జూలియన్ గల్లినా కుమారుడైన మైఖెల్ గ్లోస్‌కు 'ఆర్డర్ ఆఫ్ లెనిన్' పతకాన్ని బహూకరిస్తున్నట్లు పుతిన్ ప్రకటించారు. ఉక్రెయిన్‌పై యుద్ధంలో రష్యా తరఫున పోరాడుతూ మైఖెల్ వీరమరణం పొందాడని, ఆయన ధైర్యసాహసాలకు గుర్తుగా ఈ పతకాన్ని అందజేస్తున్నామని తెలిపారు. ఈ పతకాన్ని జూలియన్‌కు చేరవేయాలని విట్కాఫ్ ను పుతిన్ కోరారు. ఈ చర్యతో అమెరికా గూఢచార వర్గాల్లోనే అనుమానాలు రేకెత్తించాలని, అమెరికాను ఆత్మరక్షణలోకి నెట్టాలని పుతిన్ ప్రయత్నించినట్లు స్పష్టమవుతోంది. ఈ సంఘటన వెనుక పుతిన్ ఉద్దేశం అమెరికా సీఐఏ ఉన్నతాధికారిణి కుమారుడు రష్యా పక్షాన యుద్ధంలో పాల్గొన్నాడనే ప్రశ్నలను లేవనెత్తడమేనని నిపుణులు అనుమానిస్తున్నారు. మైఖెల్ గ్లోస్ గతంలో సోషల్ మీడియాలో రష్యాకు మద్దతుగా పోస్టులు పెట్టాడని, మాస్కోలో ఉన్న చిత్రాలు కూడా బయటకు వచ్చాయని సమాచారం. అతడు 2024 ఏప్రిల్‌లో తూర్పు ఐరోపాలో మరణించినట్లు వార్తలొచ్చాయి. మైఖెల్ మృతదేహం అమెరికాకు చేరిన తర్వాత, 2025 ఏప్రిల్‌లో సీఐఏ ఓ ప్రకటన విడుదల చేసింది. మైఖెల్ మరణానికి, జాతీయ భద్రతకు ఎలాంటి సంబంధం లేదని, అతడు కొంతకాలంగా మానసిక సమస్యలతో బాధపడుతున్నాడని ఆ ప్రకటనలో పేర్కొంది. పుతిన్ ఇచ్చిన పతకాన్ని విట్కాఫ్ స్వీకరించారా లేదా అనే దానిపై స్పష్టత లేదు. ఈ ఘటనపై అటు రష్యా గానీ, ఇటు అమెరికా, సీఐఏ లేదా విట్కాఫ్ వర్గాలు గానీ ఇప్పటివరకు అధికారి కంగా స్పందించలేదు. కేవలం అమెరికాను రెచ్చగొట్టేందుకే పుతిన్ ఈ చర్యకు పాల్పడ్డారని అంతర్జాతీయ రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు.

# రేప్‌చేస్తానని బెదరించిన భర్తను వెనకేసుకొచ్చిన భార్య



**న్యూఢిల్లీ, ఆగస్టు 10:** విమాన సిబ్బందితో అత్యంత దారుణంగా ప్రవర్తించి, అత్యాచారం చేసి చంపుతానని బెదిరించిన కేసులో జైలు పాలైన ఓ బ్రిటిష్ వ్యాపారవేత్తను అతని భార్య వెనకేసుకొచ్చారు. తన భర్త ప్రవర్తనకు మానసిక ఆరోగ్య సమస్యలే కారణమని, అతనిపై సానుభూతి చూపాలని కోరింది. స్టాఫింగ్ మ్యాచ్ అనే రిక్రూట్‌మెంట్ సంస్థ వ్యవస్థాపకుడైన సల్మాన్ ఇఫ్తికార్‌కు ఆగస్టు 5న బ్రిటన్‌లోని ఐల్‌వర్త్ క్రౌన్ కోర్టు 15 నెలల జైలు శిక్ష విధించింది. ఈ తీర్పు వెలువడిన రెండు రోజుల తర్వాత, ఆగస్టు 7న అతని భార్య, పాకిస్థాన్‌కు చెందిన సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ అబీర్ రిజ్వీ ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ పోస్ట్ చేశారు. మానసిక ఆరోగ్యం అనేది హాస్యాస్పదమైన విషయం కాదు. ప్రతి కథ వెనుక మీరు చూడని బాధ ఉంటుంది. ఇతరులను నిందించే ముందు, అర్థం చేసుకోవడానికి ప్రయత్నించండి. దయతో, మానవత్వంతో ఉండండని ఆమె పేర్కొన్నారు. సల్మాన్‌కు యూకేలో మరో భార్య కూడా ఉన్నట్టు మీడియా కథనాలు వెల్లడించాయి. 2023 ఫిబ్రవరి 7న లండన్ నుంచి లాహోర్ వెళ్తున్న వర్జిన్ అట్లాంటిక్ విమానంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఫస్ట్ క్లాస్‌లో తన ముగ్గురు పిల్లలతో ప్రయాణిస్తున్న సల్మాన్ విమానంలో అధికంగా మద్యం సేవించి సిబ్బందితో గొడవకు దిగాడు. ఆంగీ వాల్ష్ అనే మహిళా సిబ్బందిపై జాత్యహంకార వ్యాఖ్యలు చేస్తూ, నిన్ను ఏం చేయాలో నాకు చెప్పొద్దు అని అరవడం మొదలుపెట్టాడు. అనంతరం అతను మరింత రెచ్చిపోయి, నువ్వు చచ్చిపోతావు. నువ్వు ఉండే హోటల్ పేలిపోతుంది. నీ జుట్టు పట్టుకుని గదిలోంచి బయటకు లాగి, సామూహిక అత్యాచారం చేసి నిప్పంటిస్తారు అంటూ అత్యంత దారుణంగా బెదిరించాడు. విమానం లాహోర్‌లో ల్యాండ్ అయ్యాక అతడిని అరెస్ట్ చేయలేదు. కానీ, 2024 మార్చి 16న ఇంగ్లండ్‌లోని అతని ఇంట్లో బ్రిటిష్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన వల్ల తాను తీవ్ర మానసిక క్షోభకు గురయ్యానని, 14 నెలల పాటు ఉద్యోగానికి వెళ్లలేకపోయానని బాధితురాలు ఆంగీ వాల్ష్ కోర్టుకు తెలిపారు. తమ సిబ్బంది భద్రతకే తొలి ప్రాధాన్యం ఇస్తామని, ఇలాంటి ప్రవర్తనను ఉపేక్షించబోమని వర్జిన్ అట్లాంటిక్ సంస్థ ఒక ప్రకటనలో స్పష్టం చేసింది.

# దేశవ్యాప్తంగా 144 వందే భారత్ రైళ్లు

**హైదరాబాద్, ఆగస్టు10, ప్రభాతవార్త:** భారత రైల్వే వ్యవస్థ రూపురేఖలనే దశలవారీగా కేంద్రం మార్పులు చేపడుతుంది. ఎప్పటికప్పుడు ప్రజలను దృష్టిలో పెట్టుకుని రైల్వేకు భారీ నిధులను సైతం సమాకూరుస్తుంది. జెట్‌స్పీడ్ వేగంతో ప్రవేశపెట్టిన వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు దేశవ్యాప్తంగా విజయవంతంగా నడుస్తున్నాయి. ప్రస్తుతం దేశంలోని బ్రాడ్ గేజ్ విద్యుదీకరణ నెట్‌వర్క్‌లో మొత్తం 144 వందే భారత్ సర్వీసులు నడుస్తున్నాయని కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. రైల్వే మౌలిక సదుపాయాలను ఆధునికీకరించాలనే ప్రభుత్వ లక్ష్యం. ఇటీవల రాజ్యసభలో ఓ ప్రశ్నకు సమాధానంగా కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ వివరాలను వెల్లడించారు. అధిక రద్దీ ఉన్న మార్గాల్లో ప్రయాణికులకు వేగవంతమైన, సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణ అనుభూతిని అందించడమే లక్ష్యంగా ఈ సెమీహైస్పీడ్ రైళ్లను రూపొందించినట్లు ఆయన తెలిపారు. ప్రయాణికుల నుంచి ఈ రైళ్లకు అద్భుతమైన స్పందన వస్తోందని, 2024-25 ఆర్థిక సంవత్సరంలో దాదాపు 3 కోట్ల మంది ప్రయాణించగా, ఈ ఏడాది ఏప్రిల్ నుంచి జూన్ మధ్య 93 లక్షల మంది ఈ సేవలను వినియోగించుకున్నారని పేర్కొన్నారు.వందే భారత్ రైళ్లలో అత్యాధునిక భద్రతా ఫీచర్‌గా ఖికవచ్‌ఖి యాంటీకొలిజన్ సిస్టమ్‌ను అమర్చారు. వీటితో పాటు ఆటోమేటిక్ డోర్లు, ప్రయాణికులు సులభంగా నడిచేందుకు వీలుగా బోగీల మధ్య పూర్తిగా మూసి ఉండే మార్గాలు, ఎగ్జిక్యూటివ్ క్లాస్‌లో తిరిగే కుర్చీలు, ప్రతి సీటు వద్ద మొబైల్ ఛార్జింగ్ సాకెట్లు, దివ్యాంగుల కోసం ప్రత్యేక టాయిలెట్లు, సీసీటీవీ నిఘా వంటి అనేక సౌకర్యాలు ఉన్నాయి.

## ఉపరాష్ట్రపతి ఆచూకీ చెప్పాలి హోంమంత్రీజీ..

### కేంద్ర మాజీ మంత్రి కపిల్‌సిబాల్



**న్యూఢిల్లీ, ఆగస్టు 10:** భారత మాజీ ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్ ఖడ్ అకస్మాత్తుగా తన పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. అనారోగ్య కారణాలే కారణమని ఆయన స్వయంగా ప్రకటించినా బీజేపీ హైకమాండ్ ఆయనతో బలవంతంగా రాజీనామా చేయించిందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఈ క్రమంలోనే ప్రస్తుతం ఆయన ఎక్కడ, ఎలా ఉన్నారో చెప్పాలంటూ కాంగ్రెస్ నేత కపిల్ సిబల్ కేంద్ర హోంమంత్రిని ప్రశ్నించారు. గత నెల 22న ధన్ ఖడ్ ఉపరాష్ట్ర పతి పదవికి సడెన్‌గా రాజీనామా చేశారని, అప్పటి నుంచి నేటి వరకు ఆయన ఎక్కడ ఉన్నారో తెలియడం లేదన్నారు. దీనిపై కపిల్ సిబల్ వ్యంగ్యంగా స్పందిస్తూ.. 'లాపతా లేడీస్ (మహిళల అదృశ్యం) గురించి విన్నాను కానీ లాపతా వైస్‌ప్రెసిడెంట్ (ఉపరాష్ట్రపతి అదృశ్యం) గురించి ఎక్కడా వినలేదు' అని అన్నారు.

# కొండబిట్రగుంటకు కొత్త శోభ

## విపిఆర్ దంపతుల చేతుల మీదుగా కోనేరుకు శంకుస్థాపన



**బిట్రగుంట (నెల్లూరు), ఆగస్టు 10, ప్రభాతవార్త:** ఆధ్యాత్మికతకు సరికొత్త రూపం ఇస్తూ.. దాతృత్వంలో ఉన్నత శిఖరాన ఉన్న వేమిరెడ్డి దంపతులు మరో గొప్ప కార్యానికి శ్రీకారం చుట్టారు. కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరస్వామి వారు వెలసిన కొండబిట్రగుంట ప్రసన్న వెంకటేశ్వరస్వామి వారి కోనేరు పునరుద్దరణకు తమవంతుగా 2.10 కోట్ల విరాళం అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆధ్యాత్మికానందాల నడుమ కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డితో కలిసి ఆదివారం కోనేరు శంకుస్థాపన కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే టీటీడీ బోర్డు మెంబర్ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు పాల్గొని శంకుస్థాపన చేశారు. అలాగే దేవాదాయ నిధులు 1.65 కోట్లతో ఆయన మహా ప్రాకారానికి కూడా శంకుస్థాపన పూర్తి చేశారు. ముందుగా ఆలయానికి చేరుకున్న వేమిరెడ్డి దంపతులకు ఎమ్మెల్యే దగుమాటి కృష్ణారెడ్డి, ఆలయ అర్చకులు, స్థానిక ప్రజలు పార్టీ నాయకులు, కార్యకర్తలు అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం స్వామి, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుల వేదశీర్వాదం అందుకున్నారు. పూజల అనంతరం స్వామివారి వేంచేపుగా కోనేరు ప్రాంగణానికి రాగా.. వేమిరెడ్డి దంపతులు, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర సతీమణి జ్యోతితో కలిసి ఆలయ మహాప్రాకారానికి భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన నిర్వహించారు. అనంతరం వీపీఆర్ దంపతుల దాతృత్వంలో నిర్మించనున్న కోనేరుకు శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన అనంతరం ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ కొండ బిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి వారి ఆశీస్సులతో కోనేరు పునఃనిర్మాణానికి పూనుకోవడం పూర్వ జన్మ సుకృతమన్నారు. దాదాపు 2.10 కోట్లతో పుష్కరిణి నిర్మాణాన్ని చేపడుతున్నట్లు వివరించారు. స్వామివారు తమకు ఇచ్చిన దాంట్లోనే ఇదంతా చేస్తున్నామన్నారు. స్వామివారి పుష్కరిణి బాధ్యత మాకు దక్కడం అదృష్టమన్నారు. 800 ఏళ్ల చరిత్ర ఉన్న స్వామివారి ఆలయం మరింత అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. కోనేరు అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. స్వామివారి ఆశీస్సులతో రాష్ట్రం, జిల్లా ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని, జిల్లా సమగ్రాభివృద్ధి సాధించాలని కోరారు. వచ్చే ఏడాది బ్రహ్మోత్సవాలకు పూర్తి చేయాలని నిర్ణయించినట్లు వివరించారు. ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ ప్రసన్న వెంకటేశ్వరస్వామిని దర్శించుకోవాలని పలుమార్లు అనుకున్నానని, కానీ కుదరలేదన్నారు. ఇప్పుడు కోనేరు శంకుస్థాపన సందర్భంగా స్వామివారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. శంఖు చక్రాలు తిరగేసి ఉండటం స్వామివారి ప్రత్యేకత అని చెప్పారు. ఆలయ అభివృద్ధికి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి 15 కోట్ల నిధులు సాధించడంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు. అలాగే టీటీడీ తరుపున వేద పాఠశాల ఏర్పాటుపై చర్చిస్తామని ఎమ్మెల్యే విజ్ఞప్తికి స్పందించారు. కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ అడిగిన వెంటనే కాదనకుండా కోనేరు నిర్మాణానికి అంగీకరించిన వేమిరెడ్డి దంపతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. దాతలు, ప్రభుత్వ సహకారంతో దాదాపు 15 కోట్ల నిధులతో ఆలయాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయనున్నట్లు వివరించారు. పాత కాలంలో బ్రిటీషర్లు స్వామివారి శక్తిని తగ్గించేందుకు తూర్పు దిశగా కాకుండా ఉత్తర దిశగా మెట్ల మార్గాన్ని ఏర్పాటు చేశారని చెప్పారు. అందుకే ఆ తప్పులను సరిదిద్దేందుకు ఇప్పుడు తూర్పు దిశగా మెట్లు, ప్రధాన ద్వారాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఎంతో మంది దాతల సహకారంతో స్వామి వారి ఆలయాన్ని సంపూర్ణంగా అభివృద్ధి చేస్తామన్నారు. ఈ సందర్భంగా టీటీడీ ఆధ్వర్యంలో ఇక్కడ వేద పాఠశాల ఏర్పాటు చేయాలని టీటీడీ బోర్డు మెంబర్ ప్రశాంతిరెడ్డికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కావలి ఏఎంసీ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, ఆలయ ఈవో, ఇతర అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ ఎడమకాలువకు గండి

## గేట్లు మూసివేసి నీళ్లు వదిలారు

## కుంచపత్తి వద్ద తెగిపోయిన కాలువ

## వరదకు కొట్టుకుపోయిన వరి పొలాలు

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:** నీటిపారుదల శాఖ అధికారులు కళ్లు మూసు కున్నారు ఎడమకాలపై దించి ఉన్న గేట్లను ఎత్తకుండానే నీటిని విడుదల చేయడంతో ఒక్కసారిగా కాలువ గండిపడి వందలాది ఎకరాల్లో సాగులో ఉన్న వరి పంటకు నష్టం జరిగింది వేంసూరుమండలం కుంచపత్రి వద్ద ఆదివారం తెల్లవారుజామున ఈ సంఘటన చోటుచేసుకుంది ఎగువన కురుస్తున్న వర్షాలకు నాగార్జునసాగర్ జలాశయం నిండిపోవడంతో పాలేరు రిజర్వాయర్కు నీటిని విడుదల చేశారు దీంతో పాలేరు రిజర్వాయర్ నుంచి నీటిని ఇటీవల సాగర్ ఎడమ ప్రధాన కాలువకు వదిలారు మంత్రులు అట్టహాసంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు కానీ అధికారులు నిరక్ష్యం వహించడం వలన కనీసం నీళ్ళు వదిలే సమయంలో కాలువలను పరిశీలించి ఎక్కడెక్కడ గేట్లున్నాయి వాటి పరిస్థితి ఏంది అనే విషయాన్ని కూడా పరిశీలించకపోవడంతో సాగర కాలువకు గండి పడింది ఈ సంఘటన పూర్తిగా ఇరిగేషన్ శాఖ అధికారుల నిరక్ష్యంగానే చెప్పుకోవచ్చు వరి నాట్లు వేసే సమయంలో ప్రధాన కాలువకు గండిపడటంతో ఈ ప్రాంతంలో రైతాంగం ఆందోళన చెందుతున్నారు అంతేగాక వందలాది ఎకరాల్లో వేసిన వరి పైరు కొట్టక పోయింది సత్వరమే గండిని పూడ్చి నీటిని తిరిగి విడుదల చేయాలని ఆయకట్టు రైతులు కోరుకుంటున్నారు అలాగే గత దశాబ్ద కాలంగా సాగరు ఎడమ ప్రధాన కాలువకు ఎలాంటి మరమత్తులు చేయలేదు.

దీంతో కాలువపై ఉన్న యూటలు మేజర్లు మైనర్లు ఆనవాళ్లు కోల్పోయి నీటి ప్రవాహానికి ఆటంకంగా మారాయి ప్రధాన కాలువ చెట్లు ముళ్లపొదలతో నిండిపోయిందిదీంతో కాలువల్లోనీరు సక్రమంగా ప్రవహించడం లేదు ఒకవైపు కాలువల పరిస్థితి ఇలా ఉంటే అధికారులు నీళ్లు వదిలి కళ్ళు మూసుకొని ఉండటంతో గండి పడింది నీళ్లు విడుదల చేసే సమయంలో కాలువపై ఎక్కడెక్కడ మేజర్లు ఉన్నాయి ఎక్కడెక్కడ మైనర్లు ఉన్నాయి ఎక్కడెక్కడ లాక్కులు ఉన్నాయనే విషయాన్ని కూడా పరిశీలించకుండా విడుదల చేయటం అధికారుల నిరక్ష్యం నిరక్ష్యానికి పరాకాష్టగా చెప్పుకోవచ్చు నీటిపారుదల అధికారులు ఇంతటి నిరక్ష్యంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకొని కాలువకు తక్షణమేనీటిని విడుదల చేయాలని గండి పడిన కాల్వకు మరమ్మత్తులు పూర్తి చేయాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

# పెద్దఎత్తున మాజీ మంత్రి శిద్దా సేవా కార్యక్రమాలు

## పుట్టిన రోజు సందర్భంగా శుభాకాంక్షల వెల్లువ



**చీమకుర్తి, ప్రభాతవార్త:** మాజీమంత్రి శిద్దా రాఘవరావు పుట్టినరోజు వేడుకలు మరియు మనవడు విహాన్ పుట్టిన రోజు వేడుకలు ఆదివారం శ్రీ హరిహర క్షేత్రంలో ఘనంగా జరిగాయి. గోల్డెన్ గ్రానైట్ ఏ.గిరి ఆధ్వర్యంలో పుట్టినరోజు ఏర్పాట్లు మిన్నంటాయి. తమ అభిమాన నాయకుడి పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపేందుకు అభిమానులు భారీగా తరలివచ్చారు. శిద్దా రాఘవరావు దంపతులకు, శిద్దా సుధీర్ కుమార్ లకు ఆలయ అర్చకులు పూర్ణ కుంభం, మంగళ వాయిద్యాల తో స్వాగతం పలికారు. అనంతరం అనంతరం శిద్దా రాఘవరావు దంపతులు, శిద్దా సుధీర్ కుమార్ క్షేత్రంలో వేంచేసి ఉన్న సకల దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోల్డెన్ గ్రానైట్ గిరి బాబు, జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను శిద్దా రాఘవరావు దంపతులు కట్ చేసి అభిమానులు ఏర్పాటు చేసిన కలువ పూల గజమాల ను స్వీకరించారు. మాజీమంత్రి శిద్దా రాఘవరావు పుట్టినరోజు సందర్భంగా గోల్డెన్ గ్రానైట్ ఏ.గిరి బాబు, కాట్రగడ్డ రవణయ్య ఏర్పాటు చేసిన సేవా కార్యక్రమాలు అందరి మన్ననలు పొందాయి. చిమకుర్తికి బాష వృద్ధాశ్రమానికి దుప్పట్లు, ఎస్.కె. ఆర్ భదిరధుల పాఠశాల విద్యార్థుల కాస్మోటిక్స్, ప్రభుత్వ పాఠశాల మధ్యాహ్న భోజన పథకానికి కూకింగ్ గ్యాస్ ఏడాది ఖర్చు, మునిసిపల్ కార్మికులకు ఎప్రాన్, చేతి గ్లౌజ్ లు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మొక్కలు పంపిణి, నోట్ బుక్స్ పంపిణి మరియు అభిమానుల ఆధ్వర్యంలో దర్శి లో మునిసిపల్ కార్మికులకు అన్నదానం, గొడుగులు పంపిణి, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఒంగోలు ఉమా మనోవికాస కేంద్రంలో విద్యార్థులకు అన్నదానం, బొమ్మరిల్లు లో చిన్నారులకు అన్నదానం నిర్వహించి శిద్దా రాఘవ రావు దంపతులు, శిద్దా సుధీర్ కుమార్ తమ దాతృత్వం చాటుకున్నారు. జిల్లా అంతటా ఆర్యవైశ్య సంఘాలు పలు సేవ కార్యక్రమాలు నిర్వహించారు. అభిమానుల ఆత్మీయ శుభాకాంక్షలు సందర్భంగా చిమకుర్తి హరిహర క్షేత్రం సందడిగా మారింది. ఉమ్మడి ప్రకాశం జిల్లాలకు చెందిన ఆర్యవైశ్య సంఘం నాయకులు పల్లపోతు వెంకటేశ్వర్లు, రావూరి కాశీ రం గ జనార్ధన్ రావు, జలదంకి కృష్ణారావు, బొగ్గవరపు సుబ్బారావు, కొత్తురి శ్రీ రంగ నాయకులు, రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి చినిగేపల్లి సురేష్, గునుపూడి భాస్కర్, చలువాది బదరీ నారాయణ, కోట హనుమంతరావు, మండల ఆర్యవైశ్య నాయకులు, వాసవి మహిళలు, చీమకుర్తి ఆర్యవైశ్య మహిళలు, ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో తమ నాయకుడు శిద్దా రాఘవరావు పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రకాశం జిల్లా గ్రానైట్ అసోసియేషన్ ప్రతినిధులు అజీమ్, మండవ శ్రీను, మండవ గోపి, మన్నం ప్రసాద్, గొట్టిపాటి రాఘవ, బొమ్మిసెట్టి కిరణ్, గ్రంథి శ్రీహరి, నూకల సురేంద్ర, నూకల సుబ్రమణ్యం, చలగండ్ల హనుమంతరావు, యడవల్లి రామ బ్రహ్మం, మన్నం ప్రసాద్, మారం వెంకరెడ్డి, , అంకరావు, డా. జవహర్ తో పాటు చీమకుర్తి కి చెందిన గ్రానైట్ పరిశ్రమకు చెందిన ప్రముఖులు శిద్దా రాఘవరావు కు శుభాకాంక్షలు తెలిపారు. జ్యోతి గ్రానైట్ సి.ఓ.ఓ ఎమ్. శివరాం ఆధ్వర్యంలో భారీ కేక్, బల్లి కురవ లక్ష్మి గ్రానైట్ మేనేజర్ ఉప్పుటూరి కృష్ణారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేకు మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు, శిద్దా సుధీర్ కుమార్ దంపతులు కట్ చేశారు. మాజీమంత్రి శిద్దా రాఘవరావు జన్మదిన వేడుకలు సందర్భంగా ఒంగోలుకు చెందిన ప్రముఖులు, శిద్దా బాలాజీ, శిద్దా సురేష్, శిద్దా భరత్, టీ.అరుణ, గుమ్మడి సాయి బాబు, జ్యోతి గ్రానైట్ సి.ఓ.ఓ.ఎమ్. శివరామ్, గుప్తాస్ వీర బాబు, ప్రణీత్, రంగ మన్నార్, గ్రంధి కార్తీక్ అద్దంకి మురళీ కృష్ణ, గ్రంథి కార్తీక్, చలువాది హనుమంతరావు, రావిపూడి లక్ష్మి నారాయణ, ఇస్కాన్ ప్రతినిధులు, గ్రానైట్ సంస్థలకు చెందిన. ప్రముఖులు, న్యాయవాదులు, వైద్యులుశిద్దా రాఘవరావు కుశుభాకాంక్షలు తెలిపారు. ఒంగోలు వల్లూరు అమ్మ దేవస్థానం, టీటీడీ, శ్రీ ఆంజనేయు స్వామి ఆలయ అర్చకులు శిద్దా రాఘవ రావు దంపతులకు వేద ఆశీస్సులు అందించి స్వామి వారి, అమ్మవారి శేష వస్త్రాలు అందచేశారు.

# ఢిల్లీ విమానాశ్రయంలో ముగ్గురి అరెస్టు

## రూ.60 లక్షల విదేశీ గంజాయి జప్తు

## బ్యాంకాక్ నుంచి వస్తుండగా పట్టివేత



ఢిల్లీ విమానాశ్రయంలో పట్టుబడిన గంజాయి

**హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** దేశ రాజధాని ఢిల్లీలో విదేశాల నుంచి స్మగ్లింగ్ అవుతున్న గంజాయి ఆగడం లేదు. ఇప్పటికే ఆరు నెలల వ్యవధిలో నాలుగు ముఠాలు హైబ్రీడ్ గంజాయిని విదేశాల నుంచి భారత్‌కు రవాణా చేస్తూ దొరికిపోగా తాజాగా మరో ముగ్గురు ఇదే తరహాలో పట్టు బడ్డారు. పట్టుబడ్డ ముగ్గురు భారత్‌కు చెందిన వారుగా తేలింది. ఈ నెల ఏడవ తేదీన రాత్రివేళ బ్యాంకాక్ నుంచి ఎయిర్ ఇండియా విమానంలో వచ్చిన ఇద్దరు యువకులు తమ లగేజ్ బ్యాగ్‌లో హైబ్రీడ్ గంజాయిని ప్యాకింగ్ చేసి వుంచి తీసుకు వస్తుండగా ఇందిరా గాంధీ అంతర్జా తీయ విమా నాశ్రయంలో కస్టమ్స్ అధికారులు తనిఖీ చేస్తుండగా దొరికి పోయారు. దీని తరువాత థాయి ఎయిర్‌లైన్స్‌లో బ్యాంకాక్ నుంచి ఢిల్లీకి వచ్చిన మరో యువకుడు కూడా ఇదే తరహాలో లగేజ్ బ్యాగ్‌లో హైబ్రీడ్ గంజాయి దాచివుంచి తీసుకురాగా పట్టు బడ్డాడు. ముగ్గురి వద్ద పట్టుబడ్డ గంజాయి ఆరు కిలోలుగా నిర్ధా రించారు. దీని విలువ అంతర్జా తీయ మార్కెట్‌లో 60 లక్షల రూపాయలుగా కస్టమ్స్ అధికారులు తెలిపారు. పట్టుబడ్డ ముగ్గురిపై ఎన్‌డిపిఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి రిమాం డుకు తరలించారు. వీరికి అంతర్జాతీయ డ్రగ్స్ ముఠాలతో సంబంధం ఉందనే కోణంలో విచారిస్తున్నారు.

# అటవీ అధికారులపై దాడి ఘటన

## 35 మందిపై కేసు నమోదు

**హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కవ్వాల్ అటవీ ప్రాంతంలో పులుల సంరక్షణ కేంద్రం పరిధిలో గల జన్నారం అటవీ డివిజన్‌లో అటవీ శాఖ అధికారులపై జరిగిన దాడి ఘటన నేపథ్యంలో 35 మంది గిరిజనులపై పోలీసులు కేసులు నమోదు చేశారు. శుక్రవా రం సాయంత్రం పోడు భూమి విషయమై ఇరువర్గాల మధ్య జరిగిన వివాదం కారణంగా గిరిజనులు అటవీ శాఖ అధికారులపై దాడులకు పాల్పడ డం తెలిసిందే. కవ్వాల్ సెక్షన్‌లోని పాలగోరి అటవీ ప్రాంతంలో సిర్పూర్ (యు)కు చెందిన కొందరు గిరిజనులు గుడిశెలు వేసుకోవడం, వాటిని అట వీ శాఖ అధికారులు తొలగించడంతో నెలకొన్న వివాదం ఈ దాడికి దారి తీసింది. ఒక పథకం ప్రకారం కొందరు గిరిజనులు అటవీ శాఖ అధికారుల కళ్లలో కారం చల్లి దాడికి పాల్పడ్డారని ఇంధన్‌పల్లి రేంజి అధికారి శ్రీధరా చారి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ దాడిలో ఇద్దరు అటవీ అధికారులు గాయపడ్డారని ఆయన తెలిపారు. కాగా ఈ ఫిర్యాదు మేరకు 35 మందిపై కేసులు నమోదు చేయగా ఈ ఘటనలో గిరిజనలను మోతీరాం అనే వ్యక్తి దాడికి ఉసిగొల్పినట్లు పోలీసులు చెబుతున్నారు. ఈ ఘటనలో నిందితులపై అటవీ, వన్యప్రాణి చట్టాల ప్రకారం కేసులు నమోదయ్యాయి. ఈ కేసులో నిందితులను గుర్తించేందుకు పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు.

# నోయిడాలో నకిలీ పోలీస్‌స్టేషన్!

**లక్నో, ఆగస్టు 10:** ఘరానా మేధావి నేరగాళ్ల ఏకంగా నకిలీ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేశారు. నకిలీపత్రాలు, నకిలీ ఐడీలు, పోలీసుల చిహ్నాల తో డబ్బులు దోచుకుంటున్నారు. వైబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో విరాళాలు కూడా సేకరిస్తున్నారు. దేశ రాజధాని ఢిల్లీ శివారు ప్రాంతమైన ఉత్తరప్రదేశ్‌లోని నోయిడాలో ఈ సంఘటన జరిగింది. నోయిడాలోని ఫేజ్ 3 ప్రాంతంలో నకిలీ అంతర్జాతీయ పోలీస్ కార్యాలయం, అంతర్జాతీయ నేర దర్యాప్తు సంస్థను కొందరు వ్యక్తులు ఏర్పాటు చేశారు. అంత ర్జాతీయ దర్యాప్తు సంస్థ సభ్యులుగా వారు నటిస్తున్నారు. నకిలీ పత్రాలు, నకిలీ గుర్తింపు కార్డులు, పోలీస్ చిహ్నాలను ఉపయోగించి డబ్బులు వసూలు చేస్తున్నారు. ఐఎన్‌టి ఎల్‌పిఎస్‌క్రిమ్‌డాట్ ఇన్ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో విరాళాలు కూడా సేకరిస్తున్నారు. దీని కోసం నకిలీ జాతీయ, అంతర్జాతీయ ధృవీకరణ పత్రాలను అందులో పోస్ట్‌చేశారు. కాగా, ఇటీవలే ఏర్పాటు చేసిన ఈ నకిలీ ఇంటర్నేషనల్ పోలీస్‌స్టేషన్ గురించి నోయిడా పోలీసులకు తెలిసింది. దీంతో వారు




అక్కడకు వెళ్లి తనిఖీ చేయడంతోపాటు దానిని సీజ్ చేశారు. నకిలీ ఐడీలు, నకిలీ పత్రాలు, పాస్‌బుక్‌లు, చెక్‌బుక్‌లను స్వాధీనం చేసుకున్నారు. పశ్చిమ బెంగాల్‌కు చెందిన ఆరుగురు వ్యక్తులను అరెస్ట్ చేశారు.

అయితే ఉత్తరప్రదేశ్ లోని ఘజియాబాద్‌లో ఇటీవల బహిర్గతమైన నకిలీ విదేశీ రాయబార కార్యాలయం మాదిరిగా ఈ నకిలీ అంతర్జాతీయ పోలీస్ స్టేషన్ వెలుగులోకి రావడం కలకలం రేపింది.

# బిసిల అభ్యున్నతికి కృషి చేసిన శివశంకర్

## విజయవాడలో ఘనంగా పుంజాల శివశంకర్ 96వ జయంతి

**విజయవాడ, ఆగస్టు10, ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో బీసీ ల అభ్యున్నతికి కృషి చేసిన యోధుడు స్వర్గీయ పుంజాల శివశంకర్ అని పలువురు ప్రజాప్రతినిధులు, రాష్ట్ర కాపు జే ఏ సి నేతలు, కొనియాడారు. పుంజాల శివశంకర్ 96 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆదివారం విజయవాడ గాంధీనగర్ ప్రెస్ క్లబ్ లో రాష్ట్ర కాపు జే ఏ సి నేత చందు జనార్ధన్, బీసీ నేత కొలను కొండ శివాజీ ఆధ్వర్యంలో జరిగాయి. తొలుత దివంగత పుంజాల శివశంకర్ చిత్ర పటానికి నాయకులంతా ఘనం గా నివాళులు అర్పించారు. అనంతరం మాజీ మంత్రి సీనియర్ శాసనసభ్యులు కన్నా లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ తాను శాసన సభ్యుడుగా ఉండటానికి గల కారణం పుంజాల శివశంకరే అని అన్నారు. 1989 లో తనకు వచ్చిన బీ ఫామ్ మారితే తిరిగి రాజీవ్ గాంధీ చే నేరుగా బీ ఫామ్ ఇప్పించిన నాయకులు శివశంకర్ అని స్మరించుకున్నారు. జాతీయ స్థాయి నాయకత్వం లో ఉన్న కార్యకర్తలను గుర్తించి ప్రోత్సహించిన ఘనత వారిది అని కొనియాడారు. సెంట్రల్ శాసన సభ్యులు బొండా ఉమమహేశ్వరరావు(ఉమా)




దివంగత కేంద్రమంతి పుంజాల శివశంకర్ జయంతి సభలో పాల్గొన్న ఎంఎల్ఏలు మండలి, కన్నా,బొండా,జెఏసీ నాయకుడు చందు జనార్దన్ తదితరులు

మాట్లాడుతూ తాను మొదటిసారిగా పుంజాల శివశంకర్ పేరు వంగవీటి మోహన రంగా వద్ద విన్నామన్నారు. రంగా వెంట శివశంకర్ కార్యాలయానికి ఇంటికి తరచుగా వెళ్లే వాడినని ప్రస్తావించారు. సీనియర్ శాసన సభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ సామాన్య జీవితంతో ప్రారంభమై కష్టాలు చవి చూసిన ప్రదేశం లోనే కేంద్ర మంత్రిగా పుంజాల శివశంకర్ ఎదిగారని అన్నారు. అప్పటి ప్రధాని ఇందిరా గాంధీకి కష్టాల్లో వెన్నంటి ఉండటమే కాకుండా న్యాయ పరమైన సలహాలు ఇవ్వడానికి పిలిపించు కున్నారని అన్నారు. బీసీనేత కొలను కొండ శివాజీ అధ్యక్షత వహించగా కాపు జే ఏ సి అధ్యక్షులు చందు జనార్ధన్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో వంగవీటి మోహనరంగా ఉద్యమ పోరాటం లో వారి కి పూర్తి స్థాయి మద్దతు తెలిపి వెనుక నిలిచిన మహోన్నతుడు పుంజాల శివశంకర్ అని కొనియాడారు.

# నేను అలా అనలేదు.. ఫ్లోలో వచ్చిందంతే!

## తెలంగాణ మాజీ మంత్రి మల్లారెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** సమావేశం ఏదైనా.. ఎక్కడా తడబడ కుండా.. ఉన్నది ఉన్నట్లు చెప్తూ.. ప్రజల్లో తనదైన శైలిలో గుర్తింపు పొందిన మాజీమంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి తన రాజకీయ భవిష్యత్తుపై చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి. శనివారం రాఖీ పండుగ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. తనకు 73 యేళ్లు వచ్చాయని.. రాజకీయాల నుంచి తప్పుకోవాలని ఆలోచిస్తున్నానని చెప్పిన మల్లారెడ్డి.. ఇప్పుడు మాటమార్చారు. ఆదివారం జవహర్‌నగర్‌లో మీడియాతో మాట్లా డుతూ.. తాను రాజకీయాలకు దూరంగా ఉంటానని అనలేదని స్పష్టం చేశా రు. తన మిత్రుడితో జపాన్‌లో ఎలాగైతే ఉద్యోగాలకు రిటైర్మెంట్ ఉండదో, రాజకీయాలకూ రిటైర్మెంట్ ఉండదనే చెప్పానని మల్లారెడ్డి వివరణ ఇచ్చారు.

# సృష్టి ఫర్టిలిటీ కేంద్రం గోల్‌మాల్‌పై రంగంలోకి ఇడి

## వివరాలు ఇవ్వాలని సిటీ పోలీసులకు లేఖ

**హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన సృష్టి ఫర్టిలిటీ కేంద్రం గోల్‌మాల్‌పై కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) రంగంలో దిగింది. హైదరాబాద్ పోలీసులు సృష్టి ఫర్టిలిటీ కేంద్రంలో జరుగుతున్న చైల్డ్ ట్రాఫికింగ్ అక్రమాలను రట్టు చేయడం తెలి సిందే. పిల్లలు కలగని దంపతులకు సరోగసి ద్వారా పిల్లలు కనేలా చేస్తామని లక్షలాది రూపాయలు దండుకుని, నవజాత శిశు విక్రయ ముఠాల నుంచి పిల్లలను కొనుగోలుచేసి ఈ పసికందులను దంపతులకు అంటగడుతున్నట్లు పోలీసులు తేల్చడం విదితమే. ఈ కేసులో ఇప్పటి వరకు కేంద్రం నిర్వా హకురాలు డాక్టర్ నమ్రతతో పాటు 30 మంది అరెస్టు చేయగా మరో 20 మందికిపైగా పరారీలో వున్నారు. వీరికోసం దేశవ్యాప్తంగా గాలి స్తున్నారు. కాగా సృష్టి ఫర్టిలిటీ కేంద్రం దేశవ్యాప్తంగా గల శిశువిక్రయ ముఠా లతో సం బంధాలు కలిగి వుండి, పదుల కోట్ల రూపాయలను దండుకుందని, ఇదంతా మనీలాండరింగ్ కోణంలో జరిగిందని నిర్ధారించిన ఇడి దీనిపై విచారించేం దుకు నిర్ణయించింది. సృష్టి ఫర్టిలిటీ కేంద్రంపై ఐదేళ్లుగా అనేక ఆరోపణలు వస్తుండడం కూడా ఇడి రంగంలో దిగేందుకు కారణమయ్యింది. ఈ క్రమం లో సృష్టి ఫర్టిలిటీ కేంద్రంపై హైదరాబాద్ పోలీసులు నమోదు చేసిన కేసు వివరాలను తమకు అందించాలని ఇడి అధికారులు లేఖ రాశారు.

# హెచ్‌సిఎ అక్రమాలపై సిఐడికి ఆగని ఫిర్యాదులు

## ఉపాధ్యక్షుడు, సంయుక్త కార్యదర్శి గోల్‌మాల్‌కు పాల్పడినట్లు మాజీ కోశాధికారి శ్రీధర్ ఫిర్యాదు

**హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అక్రమాలపై సిఐడికి ఫిర్యాదుల పరంపర కొనసాగుతూనే వుంది. గత ఐపిఎల్ సీజన్‌లో హైదరాబాద్ సన్‌రైజర్స్ యాజమాన్యంతో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రావు గొడవలు పెట్టుకుంది మొదలుకుని వరుసగా హెచ్‌సిఎకు షాకులు తగులుతుండడం తెలిసిందే. హెచ్‌సిఎ అక్రమాలపై ఇంతకు ముందే విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం విచారణ జరిపి భారీగా అక్రమాలు జరిగినట్లు నిర్ధారించగా దీని తరువాత ఈ వ్యవహారాలపై సిఐడి విచారణకు సర్కారు ఆదేశించడం విదితమే. ఈ క్రమంలో నెల రోజుల క్రితం హెచ్‌సిఎ అధ్యక్షుడు జగన్‌మోహన్ రావు సహా ఐదుగురు కార్యవర్గ సభ్యులను సిఐడి అరెస్టు చేసింది. ఈ కేసు ఇంకా విచారణలో వుంది. కాగా తాజాగా హెచ్‌సిఎలో ఉపాధ్యక్షుడుగా వున్న దల్జీత్‌సింగ్, జాయింట్ సెక్రటరీగా వున్న బసవ రాజుపై హెచ్‌సిఎ మాజీ కోశా ధికారి చిట్టి శ్రీధర్ సిఐడికి ఫిర్యాదు చేశారు. వీరిద్దరు మల్టీపుల్ క్లబ్ ఓనర్‌షిప్ ప్రయో జనాలతో హెచ్‌సిఎ ఎన్నికల్లో గెలుపొందారని చిట్టి శ్రీధర్ తనఫిర్యాదులో తెలిపారు. సిఐడితోపాటు హెచ్‌సిఎను ప్రస్తుతం పర్యవేక్షి స్తున్న అంబుడ్స్‌మెన్‌కు కూడా ఆయన ఫిర్యాదు చేశారు. 2022 వరకు కమర్షి యల్ ట్యాక్సెస్ క్రికెట్ క్లబ్‌కు బసవరాజు ప్రాతినిథ్యం వహించారని శ్రీధర్ తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగం నుంచి పదవీవిరమణ తరువాత బసవరా జు దల్జీత్‌సింగ్ కుటుంబానికి చెందిన అమీర్‌పేట్ క్రికెట్ క్లబ్ ఉపాధ్యక్షుడుగా 2023లో బాధ్యతలు చేబట్టారని ఆయన తెలి పారు. అయితే దల్జీత్ సింగ్ కుటుంబం ఆధ్వర్యంలో అమీర్‌పేట్ క్రికెట్ క్లబ్, ఖాల్సా క్లబ్‌లు నడుస్తున్నాయని శ్రీధర్ తెలిపారు. గతంలో మల్టిపుల్ క్లబ్ ఓనర్‌షిప్ ప్రయోజనాల కారణంగా 57 క్లబ్‌లపై జస్టిస్ లావు నాగేశ్వరరావు వేటు వేశారని, ఇదే నిబంధనల ప్రకారం దల్జీత్‌సింగ్ కుటుంబానికి చెందిన క్లబ్‌లపైనా వేటువేయాలని శ్రీధర్ కోరారు. ఈ రెండు క్లబ్‌ల నుంచి హెచ్‌సిఎ ఉపాధ్యక్షుడు, జాయింట్ సెక్రటరీ పోస్టులను దల్జీత్‌సింగ్, బసవ రాజులు దక్కించుకున్నారని ఆయన ఆరోపిం చారు. అక్రమంగా ఎన్నికైన హెచ్‌సిఎ కార్యవర్గా న్ని రద్దుచేసి తక్షణమే ఎన్నికలు నిర్వహిం చాలని శ్రీధర్ డిమాండ్ చేశారు. హెచ్‌సిఎ అంబుడ్స్ మెన్‌కు అందిన ఫిర్యాదు ఆధారంగా సిఐడి అధి కారులు శ్రీధర్ నుంచి వివరాలు సేకరించారు.

# ఆన్‌లైన్‌లో ఇందిరమ్మ ఇళ్ల తనిఖీ

## సులభంగా నిర్మాణ పురోగతి తెలుసుకునే అవకాశం

**హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారులకు గుడ్‌న్యూస్. ఇకపై ఇళ్ల నిర్మాణం ఏస్థాయిలో ఉంది, బిల్లుల చెల్లింపు తదితర వివరాలు ఈజీగా ట్రాక్ చేయవచ్చు. ఆ వివరాలు పూర్తిగా ఆన్‌లైన్‌లో అందు బాటులో ఉంటాయి. పారదర్శకతను పెంచే లక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్లు వెబ్‌సైట్‌లో అధికారులు మార్పులు చేశారు. లబ్ధిదారులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, తమ వివరాలను తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ, హిందీ భాషల్లో సులభంగా చూసుకోవచ్చు. ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారులకు శుభవార్త. ఇకపై ఇంటి నిర్మాణ పురోగతి, బిల్లుల చెల్లింపు వంటి సమగ్ర వివరాలు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉండనున్నాయి. ప్రభుత్వం పారదర్శ తను పెంచే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకుంది. ఇందిరమ్మ ఇండ్లు వెబ్‌సైట్‌లో మార్పులు చేసి, లబ్ధిదారుల సమాచారాన్ని నేరుగా చూసుకునే వీలు కల్పించినట్లు హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వీపీ గౌతమ్ తెలిపారు. ఈ సౌకర్యం వల్ల లబ్ధిదారులు ఇకపై కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదు. కార్యాలయాల చుట్టూ తిరిగేందు సమయం, డబ్బులు వృథా అవుతుండగా.. ఆ సమస్యకు చెక్ పెట్టేందుకు వెబ్‌సైట్‌లో మార్పులు చేశారు. ప్రజల సౌకర్యార్థం ఈ వెబ్‌సైట్‌లో సమాచారం తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ, హిందీ భాషల్లో అందుబాటులో ఉంచారు. దీనివల్ల భాషాపరమైన సమస్యలు లేకుండా ప్రజలు సులభంగా తమ వివరాలను తెలుసుకోవచ్చు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 3 లక్షల ఇళ్లను ఇందిరమ్మ పథకం కింద మంజూరు చేయగా.. వాటి నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయి. మార్క్ అవుట్, పునాదులు, గోడలు, స్లాబ్ వంటి నిర్మాణ పనుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో పొందుపరుస్తున్నారు. ఈ సమాచారం ఆధారంగానే లబ్ధిదారులకు నాలుగు విడతలుగా రూ.5 లక్షల ఆర్థిక సాయం విడుదల చేస్తున్నారు. తమ ఇంటి నిర్మాణ బిల్లు ఏ స్థాయిలో ఉంది? ఏ అధికారి వద్ద ఆగిపోయింది? వంటి వివరాల కోసం లబ్ధిదారులు గతంలో హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయాలు, కలెక్టరేట్లు, ఎంపీడీవో కార్యాలయాలకు వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడు ఈ సమాచారం అంతా ఆన్‌లైన్‌లోనే లభిస్తుంది. బిల్లు ఏ కారణంతో ఆగి పోయిందో కూడా తెలుసుకునే వీలు ఉండటంతో, లబ్ధిదారులు ఆ లోపాలను సరిదిద్దుకునే అవకాశం ఉంటుంది. లబ్ధిదారులు తమ వివరాలు తెలుసుకు నేందుకు ఇందిరమ్మ ఇల్లు అనే వెబ్‌సైట్‌లో అప్లికేషన్ బటన్‌పై సెర్చ్ చేయాలి. అనే వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు. ఇందిరమ్మ ఇల్లు అనే వెబ్‌సైట్‌లో అప్లికేషన్ సెర్చ్ బటన్‌పై క్లిక్ చేయాలి. ఆ తర్వాత సెర్చ్ బై ఆప్షన్‌లో ఆధార్ లేదా మొబైల్ నెంబర్ వంటి వివరాలను ఎంచుకోవాలి. వివరాలు నమోదు చేయగానే, స్క్రీన్‌పై లబ్ధిదారుని పూర్తి సమా చారం, ఇంటి నిర్మాణ పురోగతి, బిల్లుల చెల్లింపు తేదీలు, చెల్లించిన మొత్తం వంటి వివరాలు కనిపిస్తాయి. అంతేకాకుండా, లబ్ధిదారుల సమాచారంలో ఏవైనా లోపాలు ఉంటే, అవి కూడా వెబ్‌సైట్‌లో కనిపిస్తాయి. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసుకోవాలని హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ విపి గౌతమ్ సూచించారు.

# సిద్దిపేటలో ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ

## సిఎం రేవంత్‌రెడ్డితో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 10:** రైతాంగం అంశాలపై కేంద్రం మొండిగా వ్యవహరిస్తోంది, వ్యవసాయరంగానికి సంబంధించిన సమస్యలపై విధానపరమైన నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఆదివారం ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డితో సమావేశమయ్యారు. రాష్ట్రంలో ఫామాయిల్ పంటల దిగుబడి గణనీయంగా ఉన్నందున కొన్ని చోట్ల ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీలను ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నట్లు మంత్రి తుమ్మల సిఎంకు వివరించారు. అశ్వరావుపేట, సిద్దిపేట జిల్లాలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని ఏర్పాటుకు వీలుగా ఏదో ఒక చోట ప్రారంభోత్సవానికి రావాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. దాంతో 15 ఆగస్టు త్వరాత సిద్దిపేట జిల్లాలో ఏర్పాటుచేసే కార్యక్రమానికి హాజరవుతానని సిఎం రేవంత్‌రెడ్డి మంత్రి తుమ్మలకు స్పష్టత ఇచ్చారు. అదేవిధంగా మిగతా అంశాలపై త్వరలోనే చర్చించి నిర్ణయం తీసుకుందామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు తెలిసింది.

# 18, 19న చలో ఢిల్లీ.. ఒబిసిల జాతీయ సదస్సు

## రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** బిసిలకు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఒబిసి జాతీయ సెమి నార్లు జరపాలని ఈ నెల 18, 19న చలో ఢిల్లీ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఎంపి, జాతీయ బీసీ సంఘం అధ్యకుడు ఆర్.కృష్ణయ్య తెలిపారు. ఈ కార్య క్రమానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, ఒడిశా రాష్ట్రాల నుండి ప్రొఫె సర్లు, మేధావులు ఈ సెమినార్‌లో 8 మంది కేంద్రమంత్రులు, 20 మంది వివిధ పార్టీలకు చెందిన పార్లమెంట్ సభ్యులు పాల్గొంటారని ఆదివారం ఓ ప్రకటన ద్వారా తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తొలిసారిగా జనగణనలో కులగణన చేపడుతుంది. ఇది దేశచరిత్రలో రికార్డు, 76 సంవత్సరాల చరిత్రలో ఏ పార్టీ కూడా కులగణన చేయలేదు. కులగణన తర్వాత బిసిలకు అన్ని రంగాల్లో ముఖ్యంగా ఆర్థిక, రాజకీయ, సామజిక, విద్యా, ఉద్యోగ రంగాలలో జనాభా ప్రకారం వాటా లభిస్తుంది. అన్ని కోణా లలో కులగణన తర్వాత సమాజంలో విప్లవాత్మకమైన మార్పు వస్తుంద న్నారు. 75 కోట్లకుపైగా ఉన్న బీసీ వర్గాల చిరకాల కులగణన డిమాండ్‌ను కేంద్రం గౌరవించినట్లుగా ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంపై ప్రధానమంత్రి నరేంద్రమోడీకి ధన్య వాదాలు తెలిపారు. పార్లమెంట్‌లో బిసి బిల్లుపెట్టి అసెంబ్లీ పార్లమెంట్ ఎన్ని కలలో 50 శాతం రిజర్వేషన్లు పెట్టాలి. కేంద్రంలో బిసిలకు ప్రతేక మంత్రిత్వ శాఖ ఏర్పాటుచేసి 2 లక్షల కోట్లతో ప్రతేక అభివృద్ధి పథకం ప్రకటించాలి. బిసిల విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లను 25 శాతం నుంచి 50 శాతం పెంచాలి. బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి. ఈ మేరకు రాజ్యాంగాన్ని సవరించాలి. బిసిల విద్య, ఉద్యోగ రిజర్వేషన్లపై యున్న క్రిమిలేయర్‌ను తొలగించాలి. బి.సిలకు పారిశ్రా మిక పాలసీలో 50 శాతం కోటా ఇవ్వాలి. హైకోర్టు, సుప్రీంకోర్టు జడ్జిల నియమాకంలో ఎస్సీ/ఎస్‌టి/బిసి రిజర్వేషన్లు ప్రవేశపెట్టాలి. ప్రైవేటు రంగంలో ఎస్సీ/ఎస్‌టి/బిసిలకు రిజర్వేషన్లు ప్రవేశపెట్టాలని అన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య పటేల్, ఆర్వీ మహేందర్, రాజేష్ తదితరులు

# సమగ్ర కులగణనలో మున్నూరుకాపును తక్కువగా చూపారు

## రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు కొండా దేవయ్యపటేల్

**హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** సమగ్ర కులగణనలో మున్నూరు కాపులను కాంగ్రెస్ ప్రభుత్వం తక్కువజేసి చూపించిందని, రాష్ట్ర వ్యాప్తంగా సభ్యత్వ నమోదుతో తమ బలం, బలగాన్ని చాటుతామని తెలంగాణ మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు డాక్టర్ కొండా దేవయ్య పటేల్ అన్నారు. ఈమేరకు ఆదివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మున్నూరుకాపు సంఘం రాష్ట్ర వ్యాప్త సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలాగే కేంద్ర న్యాయ శాఖ మాజీ మంత్రి, బీసీల నేత పుంజాల శివశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా కొండా దేవయ్య పటేల్ మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో 40 లక్షలకు పైగా ఉన్న మున్నూరుకాపులను కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పూరితంగా తక్కువ చేసి చూపించిందన్నారు. తప్పుల తడకగా చేసిన కుటుంబ సర్వే వల్ల మున్నూరుకాపులు బీసీ జానాభాలో ఐదో స్థానానికే పరిమితమయ్యారన్నారు. ఫలితంగా విద్య, ఉద్యోగ, రాజకీయంగా తీవ్రంగా నష్టపోయామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పది మంది ఎమ్మెల్యేలు, ఎంపీలు, రాజ్యసభ సభ్యులకు అవకాశం కల్పించారని, కాని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొక్కుబడిన సీట్లు కేటాయించడంతో పాటు కనీసం మంత్రి పదవీ కూడా ఇవ్వలేదన్నారు. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపడుతామని, తద్వారా మున్నూరుకాపుల సమగ్ర సర్వే నిర్వహిస్తామన్నారు. తమ సభ్యత్వ నమోదు కార్యక్రమం కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంప పెట్టుకానుందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు చేయమంటే ఢిల్లీకి పోయి ధర్నాలు చేస్తున్నారని, సర్కారుకు చిత్తశుద్ధి ఉంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు జనాభా దామాషా ప్రకారం సీట్లు కేటాయించాలన్నారు. రాబోవు స్థానిక ఎన్నికల్లో మున్నూరుకాపులు అత్యధికంగా పోటీ చేయాలని సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని తమ పేరు చివరన పటేల్ అని రాయాలని సూచించారు. ఈ సమావేశంలో తెలంగాణ మున్నూరుకాపు సంఘం గ్రేటర్ అధ్యక్షులు ఆర్వీ మహేందర్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. రాజేశ్, సతీశ్, వెంకటేశ్ పటేల్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# దసరా తర్వాత సింగరేణి యాత్ర చేస్తా

## కెటిఆర్‌కు రాఖీ ఎందుకు కట్టలేదంటే.. కల్వకుంట్ల కవిత దాటవేత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 10:** మాజీ మంత్రి కేటీఆర్‌తో గ్యాప్‌పై మాట్లాడటానికి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇష్టపడలేదు. కేటీఆర్‌కు రాఖీ ఎందుకు కట్టలేదనే మీడియా ప్రశ్నకు సమాధానం చెప్పకుండా ఆమె దాటవేశారు. బీఆర్ఎస్‌పైనే ఎందుకు ఫోకస్ చేస్తున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి ఒక మాట, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మరోమాట మాట్లాడుతారని ఎద్దేవా చేశారు. ఆదివారం బంజారాహిల్స్‌లోని జాగృతి కార్యాలయంలో కవిత మీడియాతో మాట్లాడారు. కేంద్రమంత్రి బండి సంజయ్‌కు బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ వార్నింగ్ ఇచ్చినా.. బీజేపీ హై కమాండ్ ఎందుకు చర్చించలేదని ప్రశ్నించారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘానికి తాను గౌరవ అధ్యక్షురాలిగా ఉన్నానని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. రాబోయే రోజుల్లో లెఫ్ట్ సంఘాలతో కలసి పనిచేస్తామని పేర్కొన్నారు. ఈసారి సింగరేణి కార్మికులకు దసరా బోనస్‌ను 37శాతం ఇవ్వాలని రేవంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి లాభాలను ఎందుకు తక్కువ చేసి చూపిస్తోందని కవిత ప్రశ్నించారు. దసరా తర్వాత సింగరేణి యాత్ర చేస్తానని ప్రకటించారు సింగరేణి కార్మికులకు భరోసా కల్పించేందుకే ఈ యాత్ర చేస్తున్నట్లు తెలిపారు. కార్మికుల సమస్యలపై హెచ్ఎంఎస్‌తో కలసి అలయన్స్‌గా పనిచేస్తామని వెల్లడించారు.

# ప్రజల ఆరోగ్యానికి కేంద్రం పెద్దపీట



గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మతో కలిసి పిఎంబిఐని ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తదితరులు

## రాష్ట్రంలో ఆయుష్మాన్ భారత్‌ను తిరిగి ప్రవేశపెట్టాలి: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్ (తార్నాక), ఆగస్టు 10, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తోందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి చెప్పారు. ఆదివారం ఉప్పల్‌లోని ఇండస్ట్రియల్ ప్రాంతంలో ప్రధాన మంత్రి భారతీయ జనౌషధి పరియోజన తెలంగాణ మార్కెటింగ్ కం డిస్ట్రిబ్యూషన్ వేర్ హౌజ్‌ను లార్విన్ ఫార్మా అండ్ సర్జికల్స్ సంస్థ సహకారంతో ఉప్పల్ ఇండస్ట్రియల్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన పీఎంబీజేపిని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఎంపీ ఇటల రాజేందర్‌తో కలిసి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆదివారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో ఆయుష్మాన్ భారత్ విషయంలో గత ప్రభుత్వం నిరక్ష్యం చేసి వెళ్లి పోయిందని విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రభు త్వం అయినా ఆయుష్మాన్ భారత్‌ను తెలంగాణలో ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని జనౌషధ కేంద్రాలకు మెడికల్ డిపోగా ఉప్పల్లో ప్రధాన మంత్రి భారతీయ జనౌషధ పరియోజన తెలంగాణ మార్కెటింగ్ కమ్ డిస్ట్రిబ్యూషన్ వేర్ హౌస్‌ను ఏర్పాటు చేసుకున్నామని తెలి పారు. మోడీ ప్రభుత్వం 70 సంవత్సరాలు నిండిన వృద్ధులకు, ఆస్తితో, పెన్షన్‌తో సంబంధం లేకుండా రూ. 5 లక్షల వరకు ఏ రాష్ట్రంలోనైనా, ఏ నగరంలోనైనా కోరుకున్న హాస్పిటల్లో వైద్యం చేయించుకునేవిధంగా ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ప్రవేశ పెట్టిందని కిషన్‌రెడ్డి చెప్పారు. మార్కెట్‌లో ఉన్న మెడిసిన్ ధరలతో పోల్చితే జనౌషధ కేంద్రాలలో 50 శాతం నుంచి 90 శాతం వరకు తక్కువ ధర ఉంటుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆయూష్మాన్ భవను ప్రతి పేద వాడికి అందేలా చూడాలని డిమాండ్ చేశారు. గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ మాట్లాడుతూ.. నాణ్యమైన ఆరోగ్య సేవలను ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి తేవాలనే మన లక్ష్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లే దిశగా, పిఎంబిఐ-లార్విన్ జనౌషధి డిస్ట్రిబ్యూషన్ మార్కెటింగ్ వేర్‌హౌస్‌ను మీతో కలిసి ప్రారంభించుకోవడం నాకు ఎంతో ఆనందం కలిగిస్తోంది. ప్రధానమంత్రి భారతీయ జనఔషధి పరియోజన మన ప్రభుత్వంలోని అత్యంత ప్రభావవంతమైన ప్రజా ఆరోగ్య కార్యక్రమాలలో ఒకటి నాణ్యమైన జనరిక్ మందులను తక్కువ ధరకే అందించడం జరుగుతుందన్నారు. ఇది రాష్ట్రానికి గర్వకారణమైన రోజు అన్నారు. ఉప్పల్‌లో ఈ ఆధునిక వేర్‌హౌస్ ప్రారంభంతో రాష్ట్రంలోని ప్రతి మూలకూ తక్కువ ధరలో మందులు వేగంగా, సమర్థవంతంగా చేరేలా చేసే బలమైన సరఫరా వ్యవస్థను ఏర్పరుస్తున్నామని చెప్పారు. జనఔషధి మందుల పంపిణీ బాధ్యతను తెలంగాణలో ముందుకు తీసుకెళ్తున్న యువ, చురుకైన పారిశ్రామికవేత్త వరుణ్ విహార్ మదుపడుగ, లార్విన్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్, అలాగే రాము మదుపడుగ, లార్విన్ గ్రూప్ సిఇఒకు హృదయ పూర్వక అభినందలను అన్నారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలసి చేస్తున్న కృషిని కూడా నేను అభినందిస్తున్నానని చెప్పారు. ఈ సదుపాయం సుమారు 3,000 ముఖ్యమైన మందులు శస్త్రచికిత్సా వస్తువుల సరఫరా వ్యవస్థను బలోపేతం చేయడమే కాకుండా, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని పేర్కొన్నారు. తక్కువ ధరలో మందులు అందుకోవడం ప్రత్యేక హక్కు కాదు, అది ప్రతి ఒక్కరి హక్కు అని అన్నారు.

# రాజగోపాల్‌రెడ్డి అంశం మా దృష్టికి రాలేదు

## కొండా మురళి లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు

### పిసిసి క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవి

### కాంగ్రెస్ పార్టీనే తమ రక్తంలో ఉంది: కొండా మురళి

### గాంధీభవన్‌లో క్రమశిక్షణా సంఘం సమావేశం

**హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** టిపిసిసి క్రమశిక్షణ కమిటీ సమావేశం ఆదివారం గాంధీభవన్‌లో నిర్వహించారు. క్రమ శిక్షణ కమిటీ చైర్మన్, ఎంపి మల్లు రవి అధ్యక్షతన దాదాపు రెండుగంటల పాటు ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మల్లు రవి మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలపై చర్చ చేశామని, భవిష్యత్తులో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు, అన్నింటిలో కలసి పని చేయడానికి ఒప్పుకున్నారన్నారు. నేతలు కలిసి పనిచేయడానికి ఒక నిర్ణయానికి వచ్చారని అన్నారు. అనిరుధ్ రెడ్డి అంశంపై చర్చించినట్లు, రాజగోపాల్ రెడ్డి అంశంపై చర్చ జరగలేదన్నారు. రాజగోపాల్‌రెడ్డి ఇష్యూ కమిటీ దృష్టికి రాలేదని పేర్కొన్నారు. కొండా మురళి లిఖితపూర్వకంగా సమాచారం ఇచ్చారని తెలిపారు. ఎమ్మెల్యేలు కూడా లిఖిత పూర్వకంగా సమాచారం ఇచ్చారని వివరించారు. కాంగ్రెస్ నేత కొండా మురళి పిసిసి క్రమశిక్షణా కమిటీ ముందు హాజరయ్యారు. ఆయన ఇప్పటికే ఒకసారి హాజరై వివరణ ఇచ్చారు. ఇటీవల ఓ కార్యక్రమంలో వరంగల్‌లోని నేతలను ఉద్దేశించి కొండా మురళి చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం అయ్యాయి. ఈ నేపథ్యంలో ఆయన్ను గతంలో పిసిసి క్రమశిక్షణ కమిటీ గాంధీ భవన్‌కు పిలిచి వివరణ కోరింది. దీనిపై లిఖిత పూర్వక వివరణ కోసం మళ్లీ షోకాజ్ నోటీసు కూడా ఇచ్చింది. ఈక్రమంలో ఆయన కమిటీ ముందు ఆదివారం మరోసారి హాజరై లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు. అనంతరం కొండా మురళి మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీనే తమ రక్తంలో ఉందన్నారు. పార్టీ ఏ ఆదేశమిచ్చినా తప్పక పాటిస్తామని తెలిపారు. రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే తమ లక్ష్యమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరం కలిసి పనిచేస్తామని పేర్కొన్నారు. క్రమశిక్షణ కమిటీ అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చినట్లు కొండా మురళి తెలిపారు.



# వ్యవసాయ మార్కెట్ గోదాంలో భారీ అగ్నిప్రమాదం

## రూ.70 లక్షల విలువైన 7లక్షల గన్ని సంచులు దగ్ధం?

### ఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించిన ఎస్పీ అశోక్‌కుమార్, డిఎం జితేంద్రప్రసాద్

**మెట్‌పల్లి, ప్రభాతవార్త:** మెటుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో పాత గన్ని సంచుల గోదాంలో ఆదివారం ఉదయం భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకోగా..సుమారు రూ.70 లక్షల విలువ గల 7లక్షల పాత గన్ని సంచులు దగ్ధం అవగా..రాత్రి 8 గంటల వరకు ఫైర్ అధికారి కృష్ణకాంత్ ఆధ్వర్యంలో, ఫైర్ సిబ్బంది మూడు ఫైర్ ఇంజన్ ల సహాయంతో గోదాంలో సంచులకు అంటుకున్న అగ్నిని ఆర్పే ప్రయత్నం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే..గోదాం ఇంచార్జి బూరం సురేష్ తెలిపిన వివరాల ప్రకారం..పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో గల పురాతన గన్ని సంచుల గోదాంలో ఆదివారం ఉదయం సుమారు 10 గంటల సమయంలో మంటలు చెలరేగిన విషయమై స్థానికులు సమాచారమిచ్చిన వెంటనే..పోలీసులకు అగ్నిమాపక సిబ్బందికి గోదాం అధికారులు సమాచారం అందించారు. దీంతో మూడు ఫైర్ ఇంజన్ లు, మున్సిపల్ వాటర్ ట్యాంకర్ సహాయంతో, గోదాంకు ఉన్న కిటికీ ప్రాంతంలో గోడను జేసీబీ సహాయంతో తొలగించి మంటలను ఆర్పే ప్రయత్నం రాత్రి వరకు కొనసాగుతుంది. కాగా గత 7 ఏళ్లుగా గోదాంలో వాడకానికి పనికిరాని 9 లక్షల గన్నీ సంచులు ఉండగా, వాటిలో సిబ్బంది సహాయంతో సుమారు 2లక్షల వరకు బయటకు తీసామని, దగ్ధం అయిన సంచుల విలువ సుమారు రూ.70 లక్షల వరకు ఉంటుందని గోదాం ఇంచార్జి సురేష్ తెలిపారు. ఈ అగ్నిప్రమాదం ఘటనలో ఇంకా భారీ నష్టం జరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. గోదాంలోని ఎలాంటి విద్యుత్ సరఫరా లేకపోగా..మూసి ఉన్న గోదాంలో అగ్నిప్రమాదం జరగడం వెనుక కారణం మాత్రం ఎవరికి అంటుపట్టడం లేదన్నారు. ఘటనా స్థలానికి చేరుకున్న జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, సివిల్ సప్లై డిఎం జితేంద్ర ప్రసాద్, ఆర్డీవో శ్రీనివాస్ మెట్పల్లి డీఎస్పీ రాములు, తహాసీల్దార్ నీత, సిఐ అనిల్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ లు పరిస్థితిని పరిశీలిస్తున్నారు.

# దివ్యాంగుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయం

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

### జిఒ 34 విడుదలపై దివ్యాంగుల ఉద్యోగ సంఘాల నేతల హర్షం

**హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** దివ్యాంగుల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా పనిచేస్తున్నామని, దివ్యాంగుల కుటుంబాలు, వారి తల్లితండ్రుల కళ్లలో ఆనందం చూడటమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. దివ్యాంగుల ఉద్యోగ సంఘం నేతలు ఆదివారం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్యని గజమాలతో ఘనంగా సత్కరించారు. డిఫరెంట్లీ ఏబుల్డ్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ కార్యాలయంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. దివ్యాంగుల ఉద్యోగుల బదలీల్లో రిజర్వేషన్‌లు కల్పిస్తూ మాన సిక దివ్యాంగుల కుటుంబాలకు కూడా వర్తింపచేస్తూ ప్రభుత్వం జి.ఓ.నెంబరు 34 విడుదల చేయడంపై వారు హర్షం వ్యక్తం చేశారు. మంత్రి మాట్లాడుతూ దివ్యాంగుల స్వయంసమృద్ధి కోసం వేల సంఖ్యల్లో దివ్యాంగుల స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేస్తున్నామని, ఈ సంఘాలకి ఆర్థికంగా ఊతం ఇస్తూ, వారిని వ్యక్తిగతంగా ఆర్థికంగా వృద్ధిచెందేలా చేయడమే లక్ష్యంగా రుణాలి స్తున్నామని అన్నారు. రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య మాట్లాడుతూ దివ్యాంగుల ఉద్యోగుల బదలీ విషయంలో గత ప్రభుత్వం ఉక్కుపాదం మోపిందన్నారు. నేటి ప్రజాపాలన ప్రభుత్వంలో దివ్యాంగుల ఉద్యోగులకు బదలీల్లో రిజర్వేషన్ కల్పిస్తూ ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. మానసిక దివ్యాంగులున్నా కుటుంబసభ్యులుగా కలిగి ఉన్నా ఉద్యోగులకు కూడా అవకాశం కల్పించడం అనేది దేశ చరిత్రలోనే మొదటిసారి జరిగిందన్నారు.

# బడుగుల ఆశాజ్యోతి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్

## ఆయన్ని అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలి: మంత్రి పొన్నం

### ఘనంగా పాపన్నగౌడ్ 375వ జయంతి వారోత్సవాలు



సభలో ప్రసంగిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్, వేదికపై వి.రామారావుగౌడ్, మహేష్‌కుమార్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, జయదేవ్, భరత్‌గౌడ్ తదితరులు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), ఆగస్టు 10, ప్రభాత వార్త :** సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ కేవలం గౌడ్‌లకే కాదు బడుగు, బలహీన, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన గొప్ప పోరాట యోధుడని, ఆయన్ను స్ఫూర్తిగా తీసుకుని ముందుకుపోవాలని బిసి సంక్షేమ, రవాణాశాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్ ధర్మ పాలన సంస్థ, జైగౌడ ఉద్యమం జాతీయ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్ర భారతిలో వట్టి కూటి రామారావుగౌడ్ అధ్యక్షతన జరిగిన పాపన్నగౌడ్ 375వ జయంతి జాతీయ వారో త్సవాలకు ముఖ్య అతిథిగా వచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్, పిసిసి అధ్యక్షుడు బి.మహేష్ కుమార్‌గౌడ్, బిసి కార్పొరేషన్ అధ్యక్షుడు నూతి శ్రీకాంత్‌గౌడ్, మాజీ మంత్రులు వి.శ్రీనివాస్‌గౌడ్, జోగి రమేష్, ఎంపిలు భరత్‌గౌడ్, మధుయాష్కిగౌడ్, గుల్బర్గా ఎమ్మెల్సీ జయదేవ్‌గుత్తా, జైగౌడ తెలంగాణ అధ్యక్షుడు నారాయణగౌడ్, ఎపి అధ్యక్షుడు చిట్టి బొమ్మకిషోర్‌గౌడ్, కె.అశోక్‌గౌడ్ తదితరులతో కలిసి పాపన్న చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘననివాళులర్పించి ప్రసంగించారు. వృత్తిని కాపాడుకుంటూనే నేటి పోటీ ప్రపంచంలో మన పిల్లలు ఉన్నతవిద్యను అభ్యసించి ఉపాధి అవకాశాలు పెంచుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. హుస్నాబాద్ నియోజకవర్గం లోని సర్వాయిపేటలో పాపన్నగౌడ్ కోటకు 5 కోట్లు కేటాయించి అభివృద్ధి చేస్తా మని భరోసానిచ్చారు. అలాగే ఈ నెల 17న సైదాపూర్‌లో పాపన్నగౌడ్ విగ్ర హావిష్కరణ చేస్తున్నామన్నారు. కరీంనగర్‌లో పెద్ద గౌడహాస్టల్ నిర్మించా మన్నారు. గౌడ కులానికి చెందిన వ్యక్తిగా రాష్ట్రంలో అన్ని బలహీనవర్గాల సంక్షే మానికి అందరినీ కలుపుకుని పనిచేస్తానన్నారు. ఈ యేడాది 40 లక్షల మొక్కలు నాటి సంరక్షిస్తామని చెప్పారు. ప్రభుత్వ స్థలాలున్న చెరువుకట్టలపై ఈత మొక్కలు నాటామని, సర్వాయి పాపన్నగౌడ్ వారసులుగా వృత్తిని రక్షణ చేసుకోవాలని మంత్రి పిలుపు నిచ్చారు. పిసిసి ప్రధాన కార్యదర్శి డా. వట్టికూటి రామారావుగౌడ్ అధ్యక్షోపన్యాసం అనంతరం మహేష్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ పాపన్నగౌడ్ జయంతి వేడుకలను అన్నివర్గాల ప్రజలు జరుపుకోవాలని సూచించారు.

# అంగన్‌వాడీ కేంద్రాల్లో కూరగాయల సేద్యం

## తొలిదశలో 4,500 కేంద్రాల్లో సాగు

**హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** అంగ్‌నవాడీ కేంద్రాల్లో చదువుకునే పిల్లల ఆరోగ్యం, పోషణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా కంద్ర ప్రభుత్వ పోషణ్ వాటిక పథకం కింద రాష్ట్రంలోని అంగన్వాడీ కేంద్రాల్లో కూరగాయల తోటలను పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలో 35,700 అంగన్వాడీ కేంద్రాలుండగా.. మొదటి విడతలో 4500 కేంద్రాల్లో టమాట, వంకాయ, దొండకాయ, పాలకూర, తోటకూర, మెంతికూరలను పండించేందుకు ప్రణాళిక సిద్ధం చేయగా.. వీటి విత్తనాలను జాతీయ విత్తనాభివృద్ధి సంస్థ (ఎన్ఎస్సీ) పంపిణీ చేయనుంది. పెంపకం అనంతరం వీటిని లబ్దిదారుల వంటల కోసం వినియోగిస్తారు. ప్రస్తుతం ఈ కేంద్రాల్లో కూరగాయలను కొనుగోలు చేస్తున్నారు. కొన్ని సమయాల్లో వాటిలో నాణ్యత లోపించడం, వాతావరణ పరిస్థితులు కారణంగా అవి సకాలంలో సరైన అందుబాటులో లేకపోవడం, ఒకవేళ ఉన్నా అవి అందుబాటు ధరల్లో ఉండకపోవడంతో వాటిని ఆయా కేందాల్లో చదువకునే పిల్లలకు అందించడం కష్టంగా మారింది. ఇటువంటి పరిస్థితులపై ప్రత్యేకంగా కేంద్రం దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో పోషణ్ వాటిక పథకం అమలుపై సమీక్ష సందర్భంగా ఈ అంశాలన్నింటినీ చర్చించి అన్ని రాష్ట్రాల్లో ఈ పథకం చేపట్టాలని కేంద్రం సూచించింది. దీనికి అవసరమైన విత్తన కిట్లను తయారు చేసి రాష్ట్రాలకు పంపిణీ చేయాలని ఎన్ఎస్సీకి ఆదేశించింది. వీటిని అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేస్తారు. రాష్ట్ర ఉద్యాన అధికారులు కేంద్రాలను సందర్శించి కూరగాయల సాగుకు అనువైన సౌకర్యాలు కల్పిస్తారు. విత్తనాలు వేసిన తర్వాత వాటి పెంపకాన్ని పర్యవేక్షిస్తారు. ఈ పథకం విజయవంతంగా అమలయితే ఆయా కేంద్రాల్లో ఉండే పిల్లలకు మంచి పోషణ లభించడమే కాకుండా వారికి నాణ్యమైన కూరగాయలను అందించినట్లు అవుతుందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

# 90 లక్షల ఎకరాలకు చేరిన ఖరీఫ్


**హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** తెలంగాణలో మొత్తం ఖరీఫ్ విస్తీర్ణం 1.52 కోట్ల ఎకరాలు కాగా, ఇప్పటి వరకూ 90 లక్షల ఎకరాలకు సాగు చేరుకుంది. గత ఏడాది ఇదే కాలంలో 73.65 లక్షల ఎకరాల్లో సాగైంది. పత్తి, మొక్కజొన్న వంటి పంటలు స్థిరమైన పురోగతిని కనబరుస్తున్నాయి, అయితే, వరి నాట్లు మందకొడిగా సాగయ్యాయి. 66 లక్షల ఎకరాల లక్ష్యం కాగా, ఇప్పటివరకు కేవలం 35 లక్షల ఎకరాల్లో మాత్రమే సాగయ్యాయి. అలాగే ఇప్పటివరకు 43.71 లక్షల ఎకరాల్లో పత్తి నాటగా, ఇది గత ఏడాది ఇదే సమయానికి సాగైన దాని కంటే 2.50 లక్షల ఎకరాలు ఎక్కువ. గత ఏడాది ఇదే సమయానికి 41.37 లక్షల ఎకరాలు వేశారు. అలాగే మొక్కజొన్న 5.52 లక్షల ఎకరాల్లో, సోయాబీన్ 35.58 లక్షల ఎకరాల్లో సాగు చేశారు. అయితే కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పంప్ హౌస్‌లు పనిచేయకపోవడం వల్ల ఆయకట్టు కింద నీరు విడుదల చేయని సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో విత్తనాలు వేయడంలో ఇంకా వేగం పుంజుకోలేదు.

# 'శివ్ణ త్వరలో తెలుగులో రీరిలీజ్

**శివ రీరిలీజ్ టీజర్** ఆగస్టు 14న విడుదల కానున్న కూలీతో వస్తోంది. ఆడియన్స్ డాల్బీ అట్మోస్‌లో 4 కె విజువల్స్‌తో శివ కొత్త సౌండ్, విజువల్ ని ఎక్స్ పీరియన్స్ చేయొచ్చు. ఇండియన్ సినిమాల్లో మైలురాయిగా నిలిచిన శివ ముప్పై యేళ్ల తర్వాత మళ్లీ చరిత్ర సృష్టించడానికి సిద్ధమవుతోంది. ఈ సారి సౌండ్ మొత్తం హై ఎండ్ ఎఐ టెక్నాలజీతో రీ-డిజైన్ చేశారు.

అన్నపూర్ణ స్టూడియోస్ ప్రొడక్షన్‌లో, రామ్ గోపాల్ వర్మ దర్శకత్వం వహించిన శివా తనరా ఇంటెన్సిటీ, రియలిస్టిక్ యాక్షన్ సీక్వెన్సెస్‌తో సినిమాకు కొత్త డెఫినిషన్ ఇచ్చింది. బాక్సాఫీస్ రికార్డులను బద్దలు కొట్టడంతో పాటు విమర్శకుల ప్రశంసలను అందుకుంది. సిఎన్ఎన్- ఐబిఎన్ 100 ఇండియన్ ఫిల్మ్స్‌లో స్థానం సంపాదించింది.

ఇప్పుడు, అన్నపూర్ణ స్టూడియో 50వ వార్షికోత్సవం సందర్భంగా, మళ్లీ థియేటర్స్‌లోకి వస్తోంది. ఒరిజినల్ మోనో మిక్స్ సౌండ్‌ను తొలిసారి డాల్బీ ఆట్మాస్, హై ఎండ్ టి ఇంజనీరింగ్‌తో రీ-క్రియేట్ చేశారు. ఈ రీ-రిలీజ్ గురించి నాగార్జున మాట్లాడుతూ,శివ నన్ను ఐకానిక్ హీరోగా నిలబెట్టిన సినిమా. నా క్యారెక్టర్ మరిచిపోలేని స్థాయికి వెళ్లింది. ఇన్ని ఏళ్ల తర్వాత కూడా ఈ సినిమాను గురించి మాట్లాడుకుంటూ ఉండటం చూసి, నా అన్నయ్య వెంకట్ అక్కినేని, నేను కలిసి, దీన్ని గ్రాండ్‌గా రీ-రిలీజ్ చేయాలని భావించాం. ఈ సినిమాను



కల్ట్ క్లాసిక్‌గా ప్రేక్షకులకే కాకుండా, యూట్యూబ్‌లో చూసిన కొత్త జెనరేషన్‌కి కూడా థియేటర్‌లో అనుభవం ఇవ్వాలని అనుకున్నాం.అందుకే వెంకట్, నేను కలసి, డాల్బీ ఆట్మాస్ సౌండ్‌తో, 4కె విజువల్స్‌తో మళ్లీ ప్రెజెంట్ చేస్తున్నాం అన్నారు.

దర్శకుడు రామ్ గోపాల్ వర్మ మాట్లాడుతూ,నాగార్జున, ప్రొడ్యూసర్స్ నాపై పెట్టిన నమ్మకమే ఈ సినిమాను ఇంత ఎత్తుకు తీసుకెళ్లింది. ఈ రోజుకీ ప్రతి సీన్, ప్రతి క్యారెక్టర్‌ను గుర్తుపెట్టుకోవడం నాకు అద్భుతంగా అనిపిస్తోంది. అన్నపూర్ణ స్టూడియోస్ రీ-రిలీజ్ చేయాలని నిర్ణయించుకోవడం నాకు నిజంగా థ్రిల్ ఇచ్చింది. ఒరిజినల్ సౌండ్ అప్పట్లో చాలా హైగా అప్రిషియేట్ చేయబడినా, ఈ రోజు స్టాండర్డ్స్‌కి సరిపడేలా మొత్తం రీ-డూ చేయాలని నిర్ణయించుకున్నాం. అడ్వాన్స్‌డ్ ఎఐ టెక్నాలజీతో, మోనో మిక్స్‌ను డాల్బీ ఆట్మాస్‌కి మార్చాం. శివని అందరూ చూసే ఉంటారు, కానీ ఈ కొత్త సౌండ్‌తో ఎవరూ ఇంతవరకూ ఎక్స్ పీరియన్స్ చేయలేదు.ఈ సారి ఆ ఎక్స్ పీరియన్స్ గ్యారంటీ అన్నారు .

# గోల్డెన్ ప్రొడక్షన్స్ ప్రొడక్షన్ నం1. గ్రాండ్‌గా లాంచ్

**గగన్ బాబు,** కశికా కపూర్ హీరో హీరోయిన్‌గా సత్యం రాజేష్, సాయి రోనక్ కీలక పాత్రలలో ఎ కె జంపన్న దర్శకత్వంలో గోల్డెన్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై ప్రొడక్షన్ నెం1 గా తోట లక్ష్మీ కోటేశ్వరరావు నిర్మిస్తున్న కొత్త చిత్రం ఈ రోజు పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైయింది.



ముహూర్తపు సన్నివేశానికి సాహు గారపాటి క్లాప్ కొట్టారు. వివేక్ కూచిభట్ల కెమరా స్విచాన్ చేశారు. నిర్మాత తోట లక్ష్మీ కోటేశ్వరరావు, దర్శకుడు ఎ కె జంపన్నకి స్క్రిప్ట్ ఆందజేశారు. ఫస్ట్ షాట్‌కు వీర శంకర్ గౌరవ దర్శకత్వం వహించారు. ఎమోషనల్ సస్పెన్స్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ చిత్రంలో పృథ్వీ, మణిచందన, మహేష్ విట్టా, రంగస్థలం మహేష్, నాగ మహేష్, ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి అనూప్ రూబెన్స్ మ్యూజిక్ అందిస్తున్నారు. డీవోపీ వికె రామరాజు. జెకె మూర్తి ఆర్ట్ డైరెక్టర్.

మూవీ లాంచింగ్ ఈవెంట్‌లో డైరెక్టర్ జంపన్న మాట్లాడుతూ, ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన సాహుకి, వివేక్‌కి, శంకర్‌కి హృదయపూర్వక ధన్యవాదాలు. ఈ సినిమా కథని నిర్మాత కోటేశ్వరరావుతో చెప్పినప్పుడు సినిమా ఖచ్చితంగా తానే చేయాలని గోల్డెన్ ప్రొడక్షన్ అనే బ్యానర్ పెట్టి ఆయనే ప్రొడ్యూస్ చేస్తున్నారు. అన్ని రకాలుగా ముందుండి నడిపిస్తున్నారు. ఇదొకఎమోషనల్ సస్పెన్స్ థ్రిల్లర్. చాలా లేయర్స్ ఉంటాయి. అందరూ మాట్లాడుకునే విధంగా ఉంటుంది. త్వరలోనే షూటింగ్ మొదలు పెడతాం అన్నారు.

నిర్మాత తోట లక్ష్మీ కోటేశ్వరరావు మాట్లాడుతూ,డైరెక్టర్ ఈ కథ చెప్పగానే నేనే ఒక బ్యానర్‌ని స్టార్ట్ చేసి ఈ సినిమాని తీయాలనుకున్నాను. గోల్డెన్ ప్రొడక్షన్స్‌లో వస్తున్న ఫస్ట్ ఫిల్మ్ ఇది. మా సినిమాకి మ్యూజిక్ ఇస్తున్న అనూప్ రూబెన్స్,ఇది అద్భుతమైన స్టోరీ ఇది. దేశం అంతా మాట్లాడుకునే విధంగా ఉంటుంది.

హీరో గగన్ మాట్లాడుతూ ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన సాహుకి, వివేక్‌కి, శంకర్‌కి హృదయపూర్వక ధన్యవాదాలు. డైరెక్టర్ ఈ కథ చెప్పినప్పుడు నాకు చాలా నచ్చింది. అద్భుతమైన ఎమోషన్స్ వేరియేషన్స్ ఉన్న క్యారెక్టర్ ఇది. నిర్మాత ఈ కథ విన్న వెంటనే తనే ప్రొడ్యూస్ చేస్తానని ముందుకు వచ్చారు. ఈ సినిమా కంప్లీట్‌గా మిమ్మల్ని ఎంటర్టైన్ చేస్తుంది క్లైమాక్స్ ఎక్స్ట్రా డినరీగా ఉంటుంది. ఇది ప్యూర్ ఎమోషనల్ సస్పెన్స్ థ్రిల్లర్. త్వరలోనే షూటింగ్ స్టార్ట్ చేస్తాం. హీరోయిన్ కశికా కపూర్ మాట్లాడుతూ, ఈ అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు కృతజ్ఞతలు. ఈ సినిమా నాకు చాలా స్పెషల్. ఇలాంటి మాస్టర్ పీస్ మూవీ లో భాగంగా చాలా ఆనందంగా ఉంది. ఈ మూవీ జర్నీ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను అన్నారు. నటీనటులు: గగన్ బాబు, సత్యం రాజేష్, సాయి రోనఖ్, కశికా కపూర్, పృథ్వీ, మణిచందన, మహేష్ విట్టా, రంగస్థలం మహేష్, నాగమహేష్, టెంపర్ వంశీ, కిల్లి క్రాంతి. బ్యానర్: గోల్డెన్ ప్రొడక్షన్స్,నిర్మాత: తోట లక్ష్మీ కోటేశ్వరరావు,రచన, దర్శకత్వం: ఎ కె జంపన్న, సంగీతం: అనూప్ రూబెన్స్ డిఓపి: వికె రామరాజు, ఆర్ట్ డైరెక్టర్: జెకె మూర్తి, పీఆర్వో: వంశీ శేఖర్

# 'పరదా' థియెట్రికల్ ట్రైలర్ లాంచ్



**అనుపమ పరమేశ్వరన్** కథానాయికగా, దర్శన రాజేంద్రన్, సంగీత, రాగ్ మయూర్ కీలక పాత్రల్లో సినిమా బండి ఫేమ్ దర్శకుడు ప్రవీణ్ కాంద్రేగుల 'పరదా' అనే మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌తో వస్తున్నారు. 'ది ఫ్యామిలీ మ్యాన్ణ సిరీస్ మేకర్స్ రాజ్, డికె మద్దతు ఇస్తున్నారు. ఆనంద మీడియా బ్యానర్‌పై శ్రీనివాసులు పివి, శ్రీధర్ మక్కువతో కలిసి విజయ్ డొంకడ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈరోజు ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని ఈ చిత్రం థియేట్రికల్ ట్రైలర్‌ను లాంచ్ చేశారు.

'పరదాణ కథ సుబ్బు (అనుపమ పరమేశ్వరన్) చుట్టూ తిరుగుతుంది. తన ఊరిలోని కఠినమైన, మగవారికి మాత్రమే మద్దతు ఇచ్చే సంప్రదాయాల వల్ల విసిపోయిన సుబ్బు, ఓ ధైర్యమైన నిర్ణయం తీసుకుంటుంది. ఇద్దరు అపరిచితులు (దర్శన రాజేంద్రన్, సాంగీత)తో కలసి, ఓ ఎనర్జీతో నిండిన రోడ్ ట్రిప్‌కి వెళుతుంది. కానీ, కథ ఒక్కసారిగా సీరియస్ మలుపు తిప్పుతుంది. సుబ్బు అదృశ్యమవుతుంది. ఊరిలో ఆమె కోసం ఓ ప్రమాదం పొంచి ఉంటుంది.

దర్శకుడు ప్రవీణ్ కంద్రెగుల తెరకెక్కించిన ఈ కథ, పాతుకుపోయిన సంప్రదాయాలపై నేరుగా ప్రశ్నలు వేస్తూ, నిజాయితీగా సాగుతుంది. అనుపమ పరమేశ్వరన్ తన కెరీర్‌లోనే బెస్ట్ పెర్ఫార్మెన్స్ ఇచ్చింది. సుబ్బు పాత్రలో అద్భుతంగా నటించింది. దర్శనరాజేంద్రన్, సంగీత కూడా బలమైన నటనతో మెప్పించారు. రాగ్ మయూర్ కూడా తనదైన ఇంపాక్ట్ క్రియేట్ చేశారు.

మృదుల్ సుజిత్ సేన్ సినిమాటోగ్రఫీ, పల్లెజీవితానికి, హిమాలయాల అందాలకు మధ్య ఉన్న డిఫరెన్స్ అందంగా చూపించింది. గోపీ సుందర్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమాకి కావాల్సిన ఇంటెన్సిటీని పర్ఫెక్ట్‌గా అందించింది. బలమైన ప్రొడక్షన్ విల్యూస్‌తో పరదా ఒక పవర్‌ఫుల్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వబోతోంది.'పరదాణ ఆగస్ట్ 22న థియేటర్స్‌లో రిలీజ్ అవుతోంది.

ట్రైలర్ లాంచ్ ఈవెంట్లో ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని మాట్లాడుతూ, అందరికి నమస్కారం. ఈ వేడుకకు రావడం చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమా స్టోరీ లైన్ నాకు తెలుసు. చాలా అద్భుతమైన కథ. డెఫినెట్‌గా ఇలాంటి సినిమాలు ఎంకరేజ్ చేయాలి. బాలీవుడ్‌లో లాపతలేడీస్ లాంటి సినిమాలు చూస్తుంటాం. మనం ఎందుకు అలాంటి సినిమాలు చేయలేమని ఆలోచిస్తుంటాం. ఇలాంటి సినిమాలు నిర్మిస్తున్న నిర్మాతల్ని తప్పకుండా ప్రోత్సహించాలి. ఈ సినిమా హిట్ అయి నిర్మాతలకు చాలా డబ్బులు రావాలని కోరుకుంటున్నాను. ఇలాంటి సినిమాలు విజయాలు సాధిస్తే నిర్మాతలకి ధైర్యం వస్తుంది. ప్రవీణ్ తీసిన సినిమా బండి సినిమా నాకు చాలా ఇష్టం. ఈ సినిమాతో అతను మరో అద్భుత విజయం సాధించాలని కోరుకుంటున్నాను. గోపీసుందర్ మ్యూజిక్ అద్భుతంగాఉంది. అనుపమ నాకు చాలా మంచి ఫ్రెండ్. ఏ క్యారెక్టర్ ఇచ్చిన 100ఎఫర్ట్ పెడుతుంది. తనకి సినిమా అంటే చాలా పాషన్. ఈ సినిమాలో ఫెంటాస్టిక్ పెర్ఫార్మన్స్ ఇచ్చింది. ఆగస్టు 22న ఈ సినిమా రిలీజ్అవుతుంది. మిస్ అవ్వకుండా చూడండి అన్నారు. హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ మాట్లాడుతూ, రామ్ నాకు బెస్ట్ ఫ్రెండ్. పరదా సినిమా నాకు ఎంత ఇంపార్టెంటో ఆయనకు తెలుసు. ఆయనతో మాట్లాడినప్పుడు ఈ సినిమాకి సంబంధించి ఏ సపోర్ట్ కావాలన్నా నన్ను అడుగు అని అన్నారు. రామ్ లాంటి ఫ్రెండు నాకు ఉండడం అదృష్టంగా భావిస్తున్నాను. ఆయన బిజీ షెడ్యూల్‌లో మా కోసం వచ్చి ఈ ట్రైలర్ లాంచ్ చేయడం చాలా ఆనందంగా ఉంది. నేను కూడా ఆంధ్ర కింగ్ కోసం ఎదురుచూస్తున్నాను. ఈ సినిమా ట్రైలర్ మీ అందరికీ నచ్చడం చాలా ఆనందంగా ఉంది. చాలా మంచి సినిమా ఇది. తప్పకుండా అందరూ థియేటర్స్‌లో చూడాలని కోరుకుంటున్నాను.

ప్రొడ్యూసర్ విజయ్ మాట్లాడుతూ, మన మెగాస్టార్ చిరంజీవి బర్త్ డే రోజున సినిమా రిలీజ్ కాబోతోంది. ఈ సినిమాని ప్రాణం పెట్టి పనిచేశాం. అనుపమ అద్భుతంగా పెర్ఫార్మ్ చేసింది. ఈ సినిమాతో అనుపమ 2.0 చూడబోతున్నాం. మా ట్రైలర్ లాంచ్ చేసిన రామ్‌కి ధన్యవాదాలు. ఆయన ఒక మంచి సినిమాని ఎంకరేజ్ చేద్దామని రావడం మాకు చాలా ఆనందాన్ని ఇచ్చింది. 100 చెప్తున్నాను. ఈ సినిమా మిమ్మల్ని డిసప్పాయింట్ చేయదు. ఆగస్టు 22 అందరం థియేటర్స్‌లో కలుద్దాం.

డైరెక్టర్ ప్రవీణ్ మాట్లాడుతూ, మా ట్రైలర్ లాంచ్ చేసిన రామ్‌కి ధన్యవాదములు. చాలా పెద్ద సపోర్ట్ ఇచ్చారు.ట్రైలర్ మీ అందరికీ నచ్చడం చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమాతో అనుపమ కొత్త వర్షన్ చూడబోతున్నారు. ఈ సినిమా రివ్యూ బాగుంటేనే సినిమా చూడండి అన్నారు.

ప్రొడ్యూసర్ శ్రీధర్ మాట్లాడుతూ, సూపర్ స్టార్ మహేష్ బాబు బర్త్ డే రోజున ట్రైలర్ రిలీజ్ చేస్తున్నాం. మెగాస్టార్ చిరంజీవి బర్త్డే రోజున సినిమా రిలీజ్ అవుతుంది. మా సినిమాని ప్రమోట్ చేయడానికి విచ్చేసిన రామ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేనికి హృదయపూర్వక ధన్యవాదాలు. ఇప్పటివరకు కంటెంట్‌కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. సినిమా చూసిన తర్వాత మంచి థియేటర్ ఎక్స్పీరియన్స్ ఈ సినిమా ఇస్తుంది. అందరూ ఈ సినిమాకి తప్పకుండా సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను అన్నారు. మూవీ యూనిట్ అంతా ఈ వేడుకలో పాల్గొన్నారు.

# 'కె-ర్యాంప్ణ నుంచి 'ఓనమ్' లిరికల్ సాంగ్ విడుదల



**సక్సెస్ ఫుల్ హీరో** కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా 'కె-ర్యాంప్ణ . ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యులాయిడ్ బ్యానర్‌ల మీద సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ రాజేష్ దండ, శివ బొమ్మకు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. యుక్తి తరేజా హీరోయిన్‌గా నటిస్తోంది. 'కె-ర్యాంప్ణ సినిమాకు జైన్స్ నాని దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీ దీపావళి పండుగ సందర్భంగా అక్టోబర్ 18న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది. ఈ రోజు'కె-ర్యాంప్ణ సినిమా నుంచి 'ఓనమ్ణ లిరికల్ సాంగ్ రిలీజ్ చేశారు. ఈ పాటకు సురేంద్ర కృష్ణ లిరిక్స్ రాయగా, ఎనర్జిటిక్ ట్యూన్‌తో కంపోజ్ చేసి సాహితీ చాగంటితో కలిసి పాడారు మ్యూజిక్ డైరెక్టర్ చేతన్ భరద్వాజ్. 'ఓనమ్ణ లిరికల్ సాంగ్ ఎలా ఉందో చూస్తే ఇన్ స్టా ఆపేశానే, ట్విట్టర్ మానేశానే, నీకే ట్యాగ్ అయ్యానే మలయాళీ ఫోనే మార్చేశానే, ఛాటింగ్ ఆపేశానే, నీకే సింక్ అయ్యానే వదలను ఇల్లా వైబే వచ్చేసిందే నిన్నే చూడగానే, లెఫ్టే ఉన్న గుండె రైటు రైటందే... అంటూ మాస్ మెలోడీతో ఆకట్టుకునేలా సాగుతుందీ పాట. కేరళ పండుగ ఓనమ్ సందడి అంతా ఈ పాటలో కనిపించింది. 'ఓనమ్ణ పాటలో హీరో కిరణ్ అబ్బవరం, హీరోయిన్ యుక్తి తరేజా మాస్ స్టెప్స్ స్పెషల్ అట్రాక్షన్‌గా మారాయి.

# ఆరు కొత్త సినిమాల స్క్రిప్టులు లాక్ చేసిన 70ఎంఎం ఎంటర్‌టైన్‌మెంట్స్



**ప్రముఖ నిర్మాణ సంస్థ** 70ఎమ్ఎమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టింది. ఆరు కొత్త సినిమాల స్క్రిప్టులు లాక్‌చేస్తూ, ఇవాళ ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. వచ్చే రెండేళ్లలో ఈ ఆరు సినిమాలను వరుసగా తెరకెక్కించి విడుదల చేయనున్నారు. వేర్వేరు జానర్స్‌లో ఎప్పటిలాగే క్వాలిటీ స్టోరీటెల్లింగ్‌కి ప్రాధాన్యం ఇస్తూ ప్రేక్షకుల్ని అలరించేలా ప్లాన్ చేస్తున్నారు. విజయ్ చిల్లా, శశి దేవిరెడ్డి స్థాపించిన 70ఎమ్ఎమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఇప్పటివరకు క్రిటిక్స్, ప్రేక్షకుల ప్రసంశలు పొందిన ఎన్నో హిట్ సినిమాలు అందించింది. 2015 - భలే మంచిరోజు (సుధీర్ బాబు, వామికా గబ్బి), 2017 - ఆనందో బ్రహ్మ (తాప్సీ పన్ను, శ్రీనివాస్ రెడ్డి, వెన్నెల కిషోర్), 2019 - యాత్ర (మమ్ముట్టి), 2021 - శ్రీదేవి సోడా సెంటర్ (సుధీర్ బాబు, ఆనంది) - సోషల్ మెసేజ్‌తో కూడిన విజువల్‌గా రిచ్ డ్రామాగా నిలిచింది. వచ్చే ప్రాజెక్టుల గురించి నిర్మాతలు మాట్లాడుతూ, ప్రతి సినిమా థియేటర్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చేలా ఉంటుంది. మేము ఎప్పుడూ క్వాలిటీ కంటెంట్‌కే ప్రాధాన్యం ఇస్తాం. ఈ ఆరు సినిమాలు కూడా అదే ట్రెడిషన్‌ను కొనసాగిస్తాయి.. డైరెక్టర్లు, హీరోల వివరాలు త్వరలో ప్రకటించనున్నారు.

# సాయి దుర్గ తేజ్‌కు 'యూజెనిక్స్ ఫిల్మ్‌ఫేర్ గ్లామర్ అండ్ స్టైల్ అవార్డు



**యూజెనిక్స్ ఫిల్మ్‌ఫేర్** గ్లామర్ అండ్ స్టైల్ అవార్డ్స్ సౌత్ 2025 కార్యక్రమం హైదరాబాద్‌లోని పార్క్ హయత్‌లో జరిగింది. మొట్టమొదటి సారిగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో దక్షిణ భారత చలనచిత్ర పరిశ్రమకు చెందిన కొంతమంది ప్రముఖులు కలిసి సందడి చేశారు. ఈ క్రమంలో సుప్రీమ్ హీరో సాయి దుర్గ తేజ్ మోస్ట్ డిజైరబుల్ (మేల్) అవార్డును గెలుచుకున్నారు.

ఈఅవార్డును సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్‌ప్రదానం చేశారు. ఈ అవార్డుని తల్లి విజయ దుర్గ, తండ్రి డాక్టర్ శివ ప్రసాద్ చేతుల మీదుగా తీసుకోవాలని సాయి దుర్గ తేజ్ కోరుకున్నారు. ఇక వేదికపైనే ఈఅవార్డుని, గౌరవాన్ని సాయి దుర్గతేజ్ తన తల్లికి అంకితం చేశారు. రోడ్డు ప్రమాదం జరిగిన సమయంలో తనను తల్లి కంటికి రెప్పలా కాపాడుకున్నారని గుర్తు చేసుకున్నారు. నేను అంతా కోల్పోయానని అనుకున్నప్పుడు, నా తల్లి నాకు అండగా నిలిచి ధైర్యం చెప్పారు. ఆమె నాఆత్మవిశ్వాసాన్ని పెంచి నన్ను సాధారణ స్థితికి తీసుకువచ్చారు అని అన్నారు. `కంఫర్టబుల్‌గా ఉండే దుస్తుల్ని ధరించండి. ప్రశాంతంగా, సంతోషంగా, ఉండండి అని ఆయన అన్నారు. తన స్టైల్ ఐకాన్‌లను పేర్కొంటూ రామ్ చరణ్, పవన్ కల్యాణ్‌లను ఎంచుకున్నారు. ఆరెంజ్ సినిమాలో రామ్ చరణ్ లుక్స్ తన ఆల్ టైం ఫేవరేట్ స్టైల్, లుక్స్ అని సాయి దుర్గ తేజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాని, అడివి శేష్, సుధీర్ బాబు, సందీప్ కిషన్, మాళవిక మోహనన్, తేజ సజ్జ, అనిల్ రావిపూడి, నాగ వంశీ, ప్రగ్యా జైస్వాల్, రాశిఖన్నా, మంచు లక్ష్మి, భాగ్యశ్రీ బోర్సే, అదితి రావు హైదరి, సిద్ధార్థ్, చిన్మయి శ్రీపాద, దేవి శ్రీ ప్రసాద్ వంటి అనేక మంది ప్రముఖ సినీ ప్రముఖులు పాల్గొన్నారు.సాయి దుర్గ తేజ్ ప్రస్తుతం రోహిత్ కెపి దర్శకత్వంలో ఐశ్వర్య లక్ష్మి కథానాయికగా హైబడ్జెట్ యాక్షన్ డ్రామా 'సంబరాల ఏటి గట్టు' చిత్రంతో బిజీగా ఉన్నారు. ఈ సినిమా 2025 చివరిలో విడుదల కానుంది.

# 'ట్రాన్స్‌ఫర్ త్రిమూర్తుల్లుణ ఫస్ట్‌లుక్ విడుదల




**వద్దే జిష్ణు** సమర్పణలో "వద్దే క్రియేషన్స్ణ బ్యానర్ మీద వద్దే నవీన్ హీరోగా నిర్మాతగా చేస్తున్న చిత్రం 'ట్రాన్స్ ఫర్ త్రిమూర్తుల్లు, కమల్ తేజ నార్ల ఈ మూవీకి దర్శకత్వం వహిస్తున్నారు డైరెక్టర్‌తో పాటు కథ స్క్రీన్ ప్లేను వద్దే నవీన్ ఈ చిత్రానికి అందించడం విశేషం. ఇక ఈ మూవీలో వద్దే నవీన్‌కి జోడీగా రాశీసింగ్ నటిస్తున్నారు.

వద్దే నవీన్ తండ్రి వద్దే రమేష్ తెలుగు సినిమా ఇండస్ట్రీలో ప్రముఖ నిర్మాత అని అందరికీ తెలిసిందే. ఆయన సంస్థ అయిన "విజయ మాధవి కంబైన్స్ణ నుంచి ఎన్టీఆర్‌తో "బొబ్బిలి పుల్లి , మెగాస్టార్ చిరంజీవితో "లంకేశ్వరుడ్ణు , రెబల్ స్టార్ కృష్ణంరాజుతో "కటకటాల రుద్రయ్య్ణ , ఏఎన్ఆర్ ఇంకా కృష్ణ లాంటి ఎందరో పెద్ద పెద్ద స్టార్లతో చిత్రాలు నిర్మించి "మోస్ట్ సక్సెస్ఫుల్ణ నిర్మాణ సంస్థగా రూపొందింది. ఇప్పుడు ఆ నిర్మాణ సంస్థ కొనసాగింపుగా "వద్దే క్రియేషన్స్ణ అనే బ్యానర్‌ని స్థాపించి, వద్దే నవీన్ తండ్రి బాటలో పయనించాలని నిర్ణయించుకుని ఇకపై"వద్దే క్రియేషన్స్ బ్యానర్ణ లో సినిమాలు రూపొందించాలని నిర్ణయించుకున్నారు. అందులో భాగంగానే మొదట చిత్రంగా "ట్రాన్స్ ఫర్ త్రిమూర్తుల్లుణ నిర్మిస్తున్నారు. గత కొన్నేళ్లుగా వద్దే నవీన్ సినిమాలకు దూరంగా ఉంటున్న సంగతి తెలిసిందే, ఇక ఆయన త్వరలోనే "ట్రాన్స్ ఫర్ త్రిమూర్తుల్లుణ చిత్రంతో అందరిని అలరించబోతునారు.

ప్రస్తుతం ఈ చిత్రం షూటింగ్ మే 15, 2025, నుండి మొదలై ఇప్పటివరకు దాదాపు 80శాతం చిత్రీకరణ పూర్తయినట్లుగా సమాచారం. తాజాగా రిలీజ్ చేసిన ఈ మూవీ "ఫస్ట్ లుక్ణ అందర్నీ ఆకట్టుకుంది. ఈ "ఫస్ట్ లుక్ణ పోస్టర్ ని గమనిస్తే కామెడీ యాంగిల్ కూడా వద్దే నవీన్ ఇందులో మరింతగా చూపించబోతున్నారని అర్థమవుతుంది. వద్దే నవీన్, రాశీ సింగ్ జంటగా నటిస్తున్న ఈ చిత్రంలో రఘు బాబు, సాయి శ్రీనివాస్, బాబా మాస్టర్, శిల్పా తులస్కర్, వివేక్ రఘువంశీ, దేవీ ప్రసాద్, సూర్యకుమార్ భగవదాస్, శివ నారాయణ, ప్రమోదిని, గాయత్రి భార్గవి, జ్వాల కోటి, దేవి మహేష్, ఊహా రెడ్డి, రేఖా నిరోష, గాయత్రి చాగంటి, సాత్విక్ రాజు, అంజలి ప్రియ వంటి వారు కీలక పాత్రలను పోషించారు. ఈ మూవీకి కార్తిక్ సుజాత సాయికుమార్ కెమెరామెన్‌గా, కళ్యాణ్ నాయక్ సంగీత దర్శకుడిగా, విజయ్ ముక్తావరపు ఎడిటర్‌గా పని చేశారు.



11 -8pg 9 cheli_11 -8pg 9 cheli.qxd 08-08-2025 17:32 Page 1



# మెడ మెరిసేలా..



ముఖం అందంగా కనిపించడం కోసం ఎన్నో రకాల క్రీములు, ప్యాక్‌లు వాడతాం.కానీ మెడ భాగానికొచ్చేసరికి నిర్లక్ష్యం చేస్తుంటాం. ఇరవైల్లో పెద్దగా తేడా తెలియకపోయినా.. వయసు పెరిగేకొద్దీ ఆ ప్రభావం మెడ మీద బాగా కనిపిస్తుంది. మెడ చుట్టూ నల్లటి వలయం, సన్నటి ముడతలు, చిన్న చిన్న పొక్కులతో క్రమంగా చర్మం కాంతి విహీనంగా తయారవుతుంది. ఇలాంటప్పుడు కొన్ని జాగ్రత్తలు పాటిస్తే మెడ సౌందర్యాన్ని తిరిగి పెంపొందించుకోవచ్చు. అవేంటో తెలుసుకుందాం..

**ఇలా శుభ్రపరచుకోవాలి..** ముఖంపై ఉండే చర్మం కన్నా మెడ చర్మం చాలా పల్చగా, సున్నితంగా ఉంటుంది. అందుకని ఎక్కువ గాఢత కలిగిన సబ్బులను వాడకూడదు. వీలైనంత వరకు రసాయనాలు లేని సబ్బు/బాడీ వాష్‌లను వాడాలి. అంతేకాదు.. ముఖాన్ని శుభ్రం చేసుకునే ప్రతిసారీ మెడను కూడా శుభ్రం చేసుకోవడం అలవాటు చేసుకోవాలి.

**స్క్రబ్ వాడాలి ....** చెమట వల్ల మెడపై చాలా త్వరగా మురికి చేరుతుంది. అంటేకాదు నిత్యం మనం ధరించే చెయిన్ల వల్ల కూడా మెడ పైన మురికి పేరుకునే అవకాశం ఉంది. సబ్బుతో పైపై మురికి పోయినా, చర్మ రంధ్రాల్లో పేరుకున్న మలినాలు పోవాలంటే స్క్రబ్బర్ తప్పని సరి. ఆ జరగకుండా ఉండాలంటే మనం వేసుకునే చెయిన్లను శుభ్రంగా ఉంచుకోవాలి. వారానికి నాలుగుసారునఉల స్క్రబ్బర్ వాడాలి.



◆ బాదం పలుకులని బరకగా పొడి చేసి, కొద్దిగా పాలుకలిపి పేస్ట్‌లా చేసి మెడకు పట్టించాలి. భుజాల నుంచి ముఖం వైపుగా ఐదు నిమిషాల పాటు స్క్రబ్ చేసి, చల్లటి నీటితో కడగేయాలి. ఐదు నిమిషాలకు మించి స్క్రబ్ చేయకూడదు. ఎందుకంటే అతిగా స్క్రబ్ చేయడం వల్ల పల్చని మెడ చర్మం దెబ్బతినే ప్రమాదం ఉంది.

**నెక్ ప్యాక్ !..** ఫేస్ ప్యాక్ వాడుతున్న ప్రతిసారీ మెడకి కూడా ప్యాక్ వేసుకోవడం తప్పనిసరి. బాగా పండిన అరటి పండు లేదా గుమ్మడి పండు, బొప్పాయి గుజ్జుతో ప్యాక్ వేసుకుని 20 నిమిషాల తర్వాత కడిగేయాలి. వారానికోసారి ఫ్రూట్ ప్యాక్‌లను వాడటం వల్ల చర్మం కాంతివంతంగా తయారవుతుంది.



◆ పాలమీగడలో పావు చెంచా నిమ్మరసం, చిటికెడు పసుపు కలిపి మెడకు పట్టించాలి. 20 నిమిషాల తర్వాత చల్లటి నీటితో కడిగేస్తే మెడ చుట్టూ పేరుకున్న నలుపు క్రమంగా తగ్గుతుంది.

**టోనింగ్...** ముఖంపై చర్మానికి టోనర్ వాడేప్పుడు మెడకు కూడా టోనర్ అప్లై చేయడం అలవాటు చేసుకోవాలి. కానీ మెడకి టోనర్ రాసుకునేప్పుడు నేరుగా చేతి వేళ్లతో కాకుండా దూదిని వాడాలి. □

# ఆకాశంలో గోల్డెన్ గర్ల్



ఆకాశంలో విమానం... ఎలా ఎగురుతుంది? ఎవరు నడుపుతారు? ఈ ప్రశ్నలే ఆ చిన్నారికి ఆకాశంలో ఎగరాలనే కోరిక కలిగించింది. నింగిలో వేల గంటలకు చేశాపై విమానం నడిపి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకునేలా ఉంది. ప్రస్తుతం ఈమె డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్(డీజీసీఏ) ఇన్‌స్పెక్టర్ కూడా. ఫ్లైట్ ఆపరేషన్‌ని పరిశీలించడమే కాదు, విమానంలో అత్యవసర పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలో శిక్షణ ఇచ్చే స్థాయికి చేరుకున్నారు. కెప్టెన్ పూనమ్ దేవరాఖ్యానీ. భోపాల్‌లోని ఓ మధ్యతరగతి కుటుంబంలో పుట్టి పెరిగారు పూనమ్. అక్కడే ఏవియేషన్‌లో డిగ్రీతోపాటు, ఏరోస్పేస్ ఏవియేషన్‌లో ఎంబీఏ పూర్తిచేశారీమె. తనకి ఓ తమ్ముడు... విజయ్. అతను పుట్టుకతోనే 98 శాతం లోకోమోటార్ డిజెబిలిటీ, సెరిబ్రల్ పాల్సీ తో బాధపడేవాడు. దాంతో ఆమె తండ్రి సంపాదన అంతా వైద్య ఖర్చులకే సరిపోయేది. చిన్నప్పటి నుంచి పూనమ్ పైలట్ అవ్వాలనే కోరిక. 'ఆ పసిడి నాన్నకి చెబితే' పూటగడవని పరిస్థితులు మనవి. ఒకసారి ఆలోచించు మనలాంటివాళ్లకు సాధ్యమేనా? పైగా ఆడపిల్లవి కష్టం అన్నారు. దాంతో నా చదువు నాన్నకి ఆర్థిక భారం కాకూడదనుకున్నా. జెట్ ఎయిర్వేస్లో పార్ట్ టైం జాబ్ చేసేదాన్ని. అక్కడ పని చేస్తుంటే ఎందుకో తెలీదు నా కలలకి దగ్గరున్నట్లుండేది. రాత్రుళ్లు విమానాల మధ్యలో కూర్చునే చదువుకునేదాన్ని. అలా నా సొంత డబ్బుతోనే కొన్నాళ్లకి పైలట్ అయ్యా. మొదటిసారి కాక్పెట్‌లో కూర్చుని గాల్లో ఎగురుతుంటే చిన్నప్పుడు డాబా మీద కూర్చుని కలలుగన్న రోజులు గుర్తొచ్చాయి అంటారు పూనమ్. 2019లో జెట్ ఎయిర్‌వేస్ మూసివేతకు దగ్గరగా ఉన్నప్పుడు కొన్ని నెలలపాటు ఖాళీ విమానాలు నడుపుతూ జీతం లేకుండా కూడా పనిచేశారట. తర్వాత అనేక సంస్థల్లో పనిచేసి 2021లో డీజీసీఏ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. తన మొత్తం ప్రయాణానికి స్ఫూర్తి మాత్రం ఆమె తమ్ముడేనట. సమస్యల్లో ఉన్నప్పుడు ఎలా ధైర్యం తెచ్చుకోవాలి? వాటినే లక్ష్యాలుగా ఎలా మార్చుకోవాలనేది తన దగ్గరే నేర్చుకున్నా. ఎందుకంటే వైకల్యంతో బాధపడుతూనే అత్యధిక దూరం జిప్‌లైన్‌ను నడిపిన వ్యక్తిగా విజయ్ రికార్డు సృష్టించాడు. ఆసియా, ఇండియా, లిమ్కా బుక్ ఆఫ్ రికార్డుల్లో స్థానం సంపాదించాడు. అందుకే ఏదైనా సమస్య వస్తే ధైర్యం కోసం వెంటనే తననే గుర్తుచేసుకుంటా అంటారు పూనమ్.

**ఆపదలో ఎలా కాపాడాలో తెలియాలి....**

డీజీఏలో ఫ్లైట్ ఆపరేషన్స్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్నంత సేపూ చాలా ఏకాగ్రతతో ఉండాలి. ఆకాశంలో ఎగిరే ప్రతి విమానాన్ని పర్యవేక్షి స్తుండాలి. పైలట్ కూడా అలర్ట్ ఉండాలి. వందలమంది ప్రాణాలు మనచేతిలోనే ఉంటాయి. ఓసారి దోహా నుంచి వస్తుండగా విమానంలో కార్గోడోర్ అలర్ట్ కారణంగా టేకాఫ్ను నిలిపివేయాల్సి వచ్చింది. మరోసారి విమానాన్ని గాల్లోనే ఉంచి రిపేరు చేశాం. ఇంకోసారి ఇంజిన్‌లో మంటలు చెలరేగగా... మేము వెంటనే చెల్లిస్టను తీసుకుని దగ్గర్లో ఉన్న ఎయిర్‌పోర్టులో విమానాన్ని ఆపేశాం. ఒక పైలట్ ఇలాంటి సందర్భంలో ప్రశాంతంగా ఆలోచించి నిర్ణయం తీసుకోవడం చాలా కష్టం. అందుకే ప్రతి ఆరునెలలకు ఓసారి పైలట్లకు శిక్షణ ఇస్తుంటాం. ఈ ప్రక్రియ రెండు రోజులు జరుగుతుంది. ప్రామాణిక ఆపరేటింగ్ విధానాల్లో నావిగేట్, ఏవియేట్, కమ్యూనికేట్ చేయడం... ఈ మూడు అంశాలు తప్పక నేర్పుతాం. నావిగేట్ అంటే ఎక్కడికి వెళ్తున్నారో తెలుసుకోవడం, ఏవియేట్ చేయడం అంటే విమానాన్ని నడపడం, కమ్యూనికేట్ అంటే ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్‌తో టచ్‌లో ఉండటం.. వీటితోపాటు ఇంజిన్ వైఫల్యం నుంచి క్యాబిన్ ప్రెజర్ సమస్య వరకూ తెలిసి ఉండాలి. విమానంలో సమస్యలు వేటికవే భిన్నంగా ఉంటాయి. ఏ సమస్య వచ్చినా రక్షణచర్యలు చేపట్టాల్సిన బాధ్యత పైలట్ చేతుల్లోనే ఉంటుంది అంటారీమె. విమానయాన రంగంలో ఉత్తమ సాంకేతిక నైపుణ్య సేవలు అందించినందుకు గానూ విమానయాన మంత్రిత్వ శాఖ 37 మంది మహిళలకు పౌర పురస్కారాలు అందించింది. అందులో పూనమ్ 'యంగ్ ఉమన్ ఏవియేషన్ లీడర్' అవార్డుని అందుకున్నారు. విమానయాన రంగంలో ఆమె సాధించిన ఈ విజయాలే.. 'గోల్డెన్ గర్ల్' అన్న బిరుదును తెచ్చిపెట్టాయి. □

# పంచదారను పరిచయం చేసింది..



బూరెలు, బొబ్బట్లు, జిలేబి, జాంగ్రి, పాయసం, ఖీర్, రసమలై, గులాబ్ జామూన్..ఇలా మనదేశంలో ప్రసిద్ధమైన స్వీట్లు 200వరకు ఉన్నాయి. వాటిల్లో కొన్ని మాత్రమే బెల్లంతో చేసేవి కాగా, తక్కినవన్నీ పంచదారతో తయారయ్యేవే. హాని చేసే ఈ పంచదారను మనకు పరిచయం చేసింది పోర్చుగీసు వాళ్లు. అంతకుముందు మనవాళ్లు మిఠాయిలన్నిటినీ పండ్లగుజ్జు, తేనెతోనే చేసేవారు. □

# నాచుతో అందంగా !




అందంగా కనిపించాలని ఎవరికి ఉండదు. అందుకోసం చాలా ఉత్పత్తులే వాడతా కదా! అయితే, చర్మ సంరక్షణకు వాడే ఔషధాల జాబితాలోకి ఈసారి ఆల్గే చేరడమే కాదు, ట్రెండ్‌గానూ మారింది. ఇంతకీ ఇది మేలు చేసేనా? నాచు అంటే వర్షాకాలంలో ఇంటి చుట్టు పక్కల చేరేది అనుకునేరు! దీన్ని ప్రత్యేకంగా సముద్రాలు, నదుల నుంచి సేకరిస్తారు. ఇది కొన్ని దేశాల్లో ఆహారం కూడా. దీనిలోని పాలీశాకరైడ్లు చర్మంలో తేమను బంధించి ఉంచుతాయి. ఇన్‌ఫ్లమేషన్‌నీ దరిచేరనీయవు. వాతావరనంలో మార్పులు, కలుష్యం కారణంగా ఏర్పడే హాని నుంచి రక్షిస్తాయి. అందుకే బ్యూటీ ఉత్పత్తుల్లో నాచుకి చోటిస్తున్నారు. దీనిలోని అమైనో యాసిడ్లు, పాలీశాకరైడ్లు, పాలీఫినాల్స ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ని తగ్గిస్తాయి. తద్వారా వృద్ధాప్యఛాయల్ని త్వరగా దరి చేరనీయవు. ఎన్నో పరిశోధనలూ దీన్ని రుజువు చేస్తున్నాయి. వీగన్.. ఇప్పుడు చాలామంది బ్యూటీ ఉత్పత్తుల్లో చూస్తున్నది ఇదే! ఆల్గేని వృక్షజాతుల కిందే లెక్కేస్తారు కాబట్టి, ధైర్యంగా వాడొచ్చంటారు నిపుణులు. సీరమ్, మాయిశ్చరైజర్లలో దేన్నైనా నాచుతో తయారు చేస్తే ప్రయత్నించమంటున్నారు. వారానికోసారి దీంతో తయారు చేసిన మాస్క్‌ని వేసుకున్నా ప్రయోజనమేనట. నిజానికి మన వాడే చాలారకాల యాంటీ పిగ్మెంటేషన్, యాంటీ యాక్నే ఉత్పత్తుల్లో చాలావరకూ ఆల్గే ప్యాక్‌ల పేరుతో ఆన్‌లైన్ వేదికల్లో ట్రెండ్ అవుతున్నాయి. నాచులోని విటమిన్లు, మినరల్స్ చర్మానికి మేలు చేస్తాయన్నది వాస్తవమే. టాక్సిన్లు, మలినాలను తొలగించి చర్మకణాల పునుద్ధరణకూ తొడ్పడతాయి. అయితే కొందరిలో ఇవి దురద, దద్దుర్లకు దారితీస్తాయి. కాబట్టి, వాడే ముందు ప్యాచ్ టెస్ట్ తప్పనిసరి అంటున్నారు నిపుణులు. అదండీ సంగతి. మీరూ ప్రయత్నిస్తారా ఈ ఆల్గే ట్రెండ్? □

# పిల్లలకు బొమ్మల బ్యాగులు











అమ్మా నాకు స్పైడర్ మ్యాన్ టీషర్ట్ కొను... అవెంజర్స్ బ్యాగ్ కావాలి... బాటిల్ మీద బార్బీ దాల్ ఉంటేనే నేను నీళ్లు తాగుతా.. బెన్టెన్ వాచీ రేపటిలా నాకు ఇవ్వాల్సిందే... లేదంటే నేను స్కూలికి వెళ్లను అంటూ పిల్లలు మారాం అంతాఇంతా కాదు. వాళ్లకి సర్దిచెప్పి స్కూల్కి పంపాలంటే ఇంట్లో అమ్మలకి పెద్ద టాస్కే మరి, అందుకే చిట్టి ఏనుగు... చిన్న కప్ప... క్యూట్ అమ్మాయి... బుల్లి పాండా... టెడ్డీ అంటూ వారి మనసుకు నచ్చే ఆకారాల్లో రకరకాల రంగుల్లో బ్యాక్ ప్యాక్‌లు వచ్చేశాయి. అచ్చంగా వాటి రూపంలో ఉ ఈ బ్యాక్ ప్యాక్స్‌ను వారికి ఇచ్చి చూడండి. వారి ఆనందానికి హద్దులుండవు. వాళ్ల కలల ప్రపంచం వారి కళ్ల ముందే మురిసిపోతుంటారు. ఈ బ్యాక్ ప్యాక్ నోట్బుక్స్ మాత్రమే కాదు. బేఫేన్ బాక్స్, వాటర్ బాటిల్ అంటూ చాలానే పెట్టుకోవచ్చు. స్కూల్లో ఎక్స కర్షన్కి వెళ్లాలన్నా. ప్యామిలీతో కలిసి ట్రిప్ ప్లాన్ చేసిన వారికి సంబంధించిన వస్తువులను తీసుకెళ్లడానికి ఓ బ్యాగ్ కావాలి కదా. అందుకే ప్రతి వస్తువులోనూ ఆట బొమ్మల్ని కోరుకునే చిన్నారులకి ఇవి ఇచ్చి చూస్తే తప్పక నచ్చుతాయి. అంతేకాదు, ఎక్కడికైనా వెళ్లాల్సివస్తే వారి వస్తువులను అందులో సర్దుకోమనండి. దీంతో వారికి వస్తువులపై జాగ్రత్త కూడా పెరుగుతుంది. కొనిచ్చేయండి మర్రి, ఆలస్యమెందుకు












## ఉల్లి పాయ కదలదిక..



చాపింగ్ బోర్డు మీద చాకుతో ఉల్లి పాయలు, కూరగాయలు కొస్తున్నప్పుడు ఒక్కోసారి ఎగిరి చుట్టుపక్కల చెల్లాచెదురుగా పడుతుంటాయి. అలా కిందపడ్డవాటిని పారేయడంతో వృథా కూడా ఎక్కువగానే ఉంటుంది. ఇలాంట ఇబ్బంది లేవీ లేకుండా చేస్తుందీ హోల్డర్. దీన్ని ఉల్లిపాయ లకు గట్టిగా గుచ్చి పట్టు కోవడంతో ఎటూ కదల కుండా ఉంటాయి. అలాగే నిమ్మకాయలు, కీరాలనూ పలుచగా, చక్రాల్లా కోసుకోవచ్చు కూడా. □

# దేవుడికి దగ్గరైతే..



ఒక చోట పెద్ద సంత జరుగుతోంది. దానికి దూరంగా ఉన్నప్పుడు మనిషికి భారీ శబ్దం మాత్రమే వినిపిస్తుంది. అంతా గోలగోలగా ఉంటుంది. తీరా సంతలోకి వెళ్తే అంతకు ముందులాగా హోరు శబ్దం వినిపించదు. కేవలం అక్కడి బేరసారాలు మాత్రమే చెవిన పడతాయి. అలాగే భగవంతుడికి దూరంగా ఉన్న వారికి వ్యర్థ వాగ్వాదాలు ఎన్నో వినిపిస్తాయి. దేవుడికి దగ్గరైతే ఆ పరమాత్మ లీలలు స్పష్టంగా తెలుస్తాయి అని ఒక సందర్భంలో వివరించారు రామకృష్ణ పరమహంస. ఇలాంటిదే మరొక ఉపమానాన్ని ఆయన చెప్పారు. అన్నసమారాధనకు అతిథులు చాలామంది చేరినప్పుడు పెద్ద కోలాహలం చెలరేగుతుంది. తీరా వారు భోజనానికి కూర్చొని వడ్డన మొదలై ఒక్కో పదార్థం వస్తున్న కొద్దీ ఆ శబ్దం కనుమరుగు అవుతుంది. అలాగే భగవంతుడికీ మరింతగా దగ్గరయ్యే కొద్దీ ఆయనకు సంబంధించిన వాదవివాదాలన్నీ అంతరిస్తాయి. మనిషి సమాధి స్థితికి చేరి నిర్మలానందాన్ని అనుభవిస్తాడు అని వివరించారు పరమహంస. అలాగే తన పాండిత్యం, ఐశ్వర్యం చూసి గర్వంతో మిడిసిపడే వారికి దివ్యజ్ఞానం లభించదని హెచ్చరించారు. □

ఆధ్యాత్మికం

# స్క్రాచ్ బుక్ చిన్నారి సృజనకు..

బుజ్జాయిల కలల ప్రపంచా న్నంతా కళ్ల ముందు ఆవిష్కరించేలా చేస్తుందీ 'స్క్రాచ్ బుక్' ఇందులో పేజీపై పాపాయి గీసే ప్రతి గీత రంగుల వారివిల్లుగా ఆరిపోతుంది. కళాప్రపంచాన్ని వారెదుట ప్రత్యక్షమయ్యేలా చేసే ఈ బుల్ల పుస్తకం గురించి తెలుసుకుందాం.. ఆర్ట్.. చిన్నా, పెద్ద సైజుల్లో మార్కెట్‌లో లభ్యమయ్యే 'ఆర్ట్ స్క్రాచ్ బుక్‌లోవన్నీ నల్లని పేజీలే. ఈ డ్రాయింగ్ బుక్‌పై చెక్క. పెన్సిల్‌నే ఉపయోగిం చాలి. కందేలు, ఏనుగు, ప్రకృతిదృశ్యం, సూర్య చంద్రులు, అంతరిక్ష మంటూ మనసు కు నచ్చిన వాటిని పెన్సిల్‌తో ఈ పేజీలపై గీస్తే చాలు. రంగురంగుల బొమ్మలు ప్రత్యక్షమవుతూయి. చిన్నారుల సృజన్నాత్మకతను వెలికి తీస్తాయి. పిల్లలు గీసే ఈ చిత్రలేఖనాలను జ్ఞాపకాలుగా ఫ్రేమ్స్ చేసివారి గదికి అలంకరణగా మార్చితే చాలు. వారి కళ్లల్లో ఆనందం ఇంటినంతటినీ కళకళలాడేలా చేస్తుంది. ప్రేమగా.. స్క్రాచ్ పేపర్‌నోట్ బుక్‌లో తమ మనసులోని మాటకు పిల్లలు రంగులద్దొచ్చు. ప్రత్యేక రోజుల్లో అమ్మానాన్నలకు, స్నేహితులకు ప్రేమగా ఈ పేజీలపై రంగురంగుల అక్షరాలతో శుభాకాంక్షలు రాయొచ్చు. ఆరి మనసులో భావాలను అందంగా తీర్చిదిద్ది మరీ కానుకగా అందించొచున. వీటిని తల్లిదండ్రులు ఫ్రేమ్‌లుగా మార్చి ఇంటి అలంకరణలోనూ భాగం చేసుకోవచ్చు. ఇంట్లోనే స్వయంగా.. చిన్నారుల ఆలోచనలను రంగులుగా మార్చే స్క్రాచ్ బుక్‌ను ఇంట్లోనూ తయార ఁచేసుకోవచ్చు. ముందుగా దళసరి షీట్‌ను సిద్ధం చేసుకొని దానిపై రంగురంగుల క్రేయాన్స్‌తో పేజి మొత్తంగా గీయాలి. రెండు చెంచాల సబ్బు నీటిలో నలుపు రంగు అక్రిలిక్ పెయింట్ గంటలు అరనిస్తేచాలు. ఆర్ట్ స్క్రాచ్ పేజీ సిద్ధమైనట్టే. □



# నూనె మరకలు మాయమైపోతాయి !

తాలింపు వేసేటప్పుడు ఎంత జాగ్రత్తగా ఉన్నా చుట్టూ నూనె చిందుతుంది. గారెలు,, బూరెల్లాంటి పిండివంటల సంగతి ప్రత్యేకంగా చెప్పాల్సిందే లేదు. ఇలా తరచూ చిందే నూనె మీద దుమ్ము చేరితే ఒకపట్టాన వదలదు. శుభ్రం చేయాలంటే మహా కష్టం. ఈ సమస్యకి పరిష్కారంగా వచ్చిందే 'గ్రీజ్ స్ప్లాటర్ గార్డ్' లేదా 'స్టవ్ షీల్డ్' ఇది నాణ్యమైన స్టెయిన్‌లెస్ స్టీల్‌తో తయారైనందున తుప్పు పట్టదు. మన్నిక ఎక్కువ. శుభ్రపరచడమూ తేలికే. ఇది అరలుగా ఉండి.. అవసరమైనట్లు అమర్చడానికి వీలుగా ఉంటుంది.





నాన్‌స్టిక్ కోటింగ్ వల్ల నూనె అతుక్కోదు కనుక తేలిగ్గా కడిగేయొచ్చు. గాలికి మంట ఆరిపోకుండానూ ఆపుతుందీ సాధనం. □

ఆట

## ఆసియా సర్ఫింగ్ ఛాంపియన్‌షిప్‌లో..
# రమేష్‌కు చరిత్రాత్మక కాంస్యం
### తొలి భారతీయ సర్ఫర్‌గా రికార్డు




**న్యూఢిల్లీ:** ఆసియా సర్ఫింగ్ ఛాంపియన్‌షిప్-2025, ఓపెన్ పురుషుల విభాగంలో పతకం గెలుచుకున్న తొలి భారతీయ సర్ఫర్‌గా రమేష్ బుడిహాల్ నిలిచాడు. ఆదివారం జరిగిన పోటీల్లో 27 ఏళ్ల బుడిహాల్ పతక రౌండ్‌లో 12.60 పాయింట్లు సాధించి, అద్భుతమైన ప్రదర్శన ఇచ్చి ఈ ఎడిషన్‌లో హోమ్ వాటర్స్‌లో కాంస్యం సాధించాడు. దక్షిణ కొరియాకు చెందిన కనోవా హీజే 15.17 పాయింట్లతో స్వర్ణం సాధించగా, ఇండోనేషియాకు చెందిన పజార్ అరియానా 14.57 పాయింట్లతో రజతం గెలుచుకున్నాడు. సెమీఫైనల్లో, బుడిహాల్ డిఫెండింగ్ ఛాంపియన్ పజార్ అరియానా, జపాన్‌కు చెందిన కీ కోబయాషిలతో లైనప్‌ను ఎదుర్కొన్నాడు. ఒత్తిడి ఉన్నప్పటికీ, రెండవ స్థానాన్ని దక్కించుకోవడానికి 11.43 పాయింట్లను అందించాడు. సెమీఫైనల్ తర్వాత జరిగిన క్వార్టర్ ఫైనల్ 14.84 పాయింట్లతో అధిగమించాడు. ఫిలిప్పీన్స్‌కు చెందిన నీల్ సాంచెజ్ (12.80) రెండవ స్థానంలో నిలిచాడు. ఆసియా సర్ఫింగ్ ఛాంపియన్‌షిప్ ఓపెన్ పురుషుల విభాగంలో భారతదేశం ఇంతకు ముందు ఎప్పుడూ పతకం గెలవలేదు. అలాగే తోటి భారత సర్ఫర్ కిషోర్ కుమార్ కూడా ఆకట్టుకున్నాడు, తన హీట్‌లో 8.10 పాయింట్లతో సెమీఫైనల్స్‌కు చేరుకున్నాడు. శ్రీకాంత్ డి క్వార్టర్ ఫైనల్స్‌ను తృటిలో దాటి తన రేసులో మూడవ స్థానంలో నిలిచాడు. ఈ ఛాంపియన్‌షిప్‌లలో ఫిలిప్పీన్స్, ఇండోనేషియా, చైనా, జపాన్ మరియు దక్షిణ కొరియా నుండి అగ్రశ్రేణి సర్ఫర్లు పాల్గొన్నారు.

## ఫిబా ఆసియా కప్‌లో
# భారత్ ఘోర ఓటమి
### 59 - 84తో సౌదీ విజయం

**న్యూఢిల్లీ:** ఫిబా ఆసియా కప్-2025లో భారత పురుషుల బాస్కెట్‌బాల్ జట్టు తమ సి గ్రూప్ మూడవ మ్యాచ్‌లో సౌదీ అరేబియా చేతిలో ఘోరంగా ఓడి పోయింది. దీంతో భారత్ జట్టు గ్రూప్ దశలోనే టోర్నీ నుండి నిష్క్రమించింది. సౌదీ అరేబియాలోని జెడ్డాలోని కింగ్ అబ్దుల్లా స్పోర్ట్స్ సిటీలో ఆదివారం జరిగిన తొలి రెండు మ్యాచ్‌ల్లో జోర్డాన్, ఆ తర్వాత చైనా చేతిలో ఓడిన భారత్, తదుపరి ప్రపంచ నం. 65 సౌదీ అరేబియాతో మ్యాచ్‌లోకి దిగింది. ఆ తర్వాత గ్రూప్ దాటి ముందుకు సాగాలంటే గెలవాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో క్వార్టర్‌ను సౌదీ అరేబియా కంటే 25-24తో ముందంజలో ముగించారు. అయితే, ఆ తర్వాత, సౌదీ అరేబియా తన గేర్‌ను మార్చుకుని అద్భుతంగా రెండవ క్వార్టర్‌ను ఆడింది, 21 పాయింట్లు సాధించి, భారతదేశానికి కేవలం 6 పాయింట్లు మాత్రమే ఇచ్చింది. మూడో క్వార్టర్‌లో భారత్ 18 పాయింట్లు సాధించి వెనక్కి తగ్గింది, కానీ సౌదీ అరేబియా వరుసగా రెండో క్వార్టర్‌లో 21 పాయింట్లు సాధించి ముందుకు సాగింది. చివరి క్వార్టర్‌లో చేయాల్సింది చాలా మిగిలి ఉండగా, భారత్ చివరి విజిల్ సమయానికి 59-84తో ఓడిపోయింది. వరుసగా మూడు ఓటములతో భారత్ ఇప్పుడు టోర్నమెంట్ నుండి నిష్క్రమించింది.






## మహిళల టి20లో టైటిల్
# విజేతగా ఆస్ట్రేలియా
### 4 పరుగుల తేడాతో భారత్ ఓటమి

**న్యూఢిల్లీ:** ఇండియాను ఆస్ట్రేలియా 4పరుగుల తేడాతో ఓడించి, మహిళల టి20 సిరీస్‌ను 3-0 తేడాతో గెలుచుకుంది. మాకేలోని గ్రేట్ బారియర్ రీఫ్ అరీనాలో జరిగిన రెండో టీ20లో ఇండియా 114 పరుగుల తేడాతో ఘోర పరాజయం పాలైన మరుసటి రోజే ఆదివారం ఆస్ట్రేలియా మెరుగైన ప్రదర్శన ఇచ్చి 144/8 స్కోరు చేసింది. ప్రేమ రావత్, రాధా యాదవ్ తలా మూడు ఫెర్లు తీసుకున్నారు. ఓపెనర్ షఫాలీ వర్మ 25 బంతుల్లో ఆరు ఫోర్లు, ఒకసిక్స్‌తో 41 పరుగులు చేసి జట్టు విజయానికి ఊపునిచ్చింది. కానీ క్వీన్స్‌ల్యాండ్ జింజర్‌కు చెందిన 20 ఏళ్ల ఆల్ రౌండర్ సియానా ఎనిమిదో ఓవర్‌లో షఫాలీని తొలగించి,15వ ఓవర్‌లో రాఘవ్వీ బిస్ట్‌ను స్టంప్ చేయడం ద్వారా ఆస్ట్రేలియాకు అనుకూలంగా మ్యాచ్‌ను మార్చింది. సియానా 19వ ఓవర్‌లో రాధా, సజన సజీవన్‌లను అవుట్ చేసింది. కేవలం 3పరుగులు మాత్రమే ఇచ్చి టెయిల్ క్రీజులో ఉండగా,చివరి ఓవర్‌లో టెస్ఫ్లింటాఫ్ దానిని డిఫెండ్ చేసి ఆస్ట్రేలియాకు గట్టి విజయాన్ని అందించింది. దీంతో భారత్ 140/8 స్కోరుకు పరిమితమైంది. అంతకుముందు అలిస్సా హీలీ 21 బంతుల్లో మూడు ఫోర్లు, ఒక సిక్సర్‌తో 27 పరుగులు చేసింది. తహ్లియా విల్సన్ (14), అనికా యోరాయిడ్ (22) శుభారంభం చేశారు. మాడెలిన్ పెన్నా 32 బంతుల్లో 39 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలిచింది. ఆ తర్వాత సియానా ఏడు బంతుల్లో అజేయంగా 17 పరుగులు చేసి ఆస్ట్రేలియాను 144/8 స్కోరుకు చేర్చింది.సంక్షిప్తస్కోర్లు: ఆస్ట్రేలియా 144/8 (మాడెలైన్ పెన్నా39, అలిస్సా హీలీ 27, ప్రేమ రావత్ 324, రాధా యాదవ్ 331), భారత్ 140/8 (షఫాలీ వర్మ 41, మిన్ను మణి 30, సియానా జింజర్ 416) నాలుగు పరుగుల తేడాతో లూసీ హామిల్టన్ 162.

## టెస్ట్ క్రికెట్ భారత్ టీంలో
# చిచ్చరపిడుగులు
### 18 యేళ్లలోపే అరంగేట్రం.. అతి పిన్న ఏజ్ ప్లేయర్లుగా గుర్తింపు




**న్యూఢిల్లీ:** భారతదేశంలో ప్రతిభకు కొదవ లేదు. యువ వైభవ్ సూర్యవంశీ చిన్న వయసులోనే ఇండియన్ ప్రీమియర్ లీగ్ యొక్క దాదాపు అన్ని ప్రీమియం రికార్డులను బద్దలు కొట్టాడు. అతను అతి పిన్న వయస్కుడైన అరంగ్రేటం చేసి సెంచరీ సాధించిన చిచ్చర పిడుగు. భారతదేశం తరపున టెస్ట్ క్రికెట్ గురించి మాట్లాడుకుంటే, ఈ రికార్డు ప్రస్తుతం గొప్ప సచిన్ టెండూల్కర్ పేరు మీద ఉంది. టీమిండియాలోని ఐదుగురు అతి పిన్న వయస్కులైన టెస్ట్ అరంగేట్ర ఆటగాళ్లలో సచిన్ టెండూల్కర్ అగ్రస్థానంలో ఉన్నాడు. గ్రేట్ సచిన్ టెండూల్కర్ తన తొలి టెస్ట్ మ్యాచ్‌ను కేవలం 16 సంవత్సరాల 205 రోజుల వయసులో ఆడాడు. అతను నవంబర్ 15, 1989న కరాచీలో వసీం అక్రమ్‌వకార్ యూనస్‌పై పాకిస్తాన్‌తో జరిగిన టెస్ట్ మ్యాచ్ ద్వారా అరంగేట్రం చేశాడు. అలాగే పియూష్ చావ్లా తన తొలి టెస్ట్ మ్యాచ్‌ను 17 సంవత్సరాల 75 రోజుల వయసులో ఇంగ్లాండ్‌తో మొహాలిలో మార్చి 9, 2006న ఆడాడు. అతను భారత జాబితాలో రెండవ స్థానంలో ఉన్నాడు. లక్ష్మణ్ శివరామకృష్ణన్ తన తొలి టెస్ట్ మ్యాచ్‌ను 17 సంవత్సరాల 118 రోజుల వయసులో ఆడాడు. అతను 1983 ఏప్రిల్ 28న సెయింట్ జాన్స్ స్టేడియంలో వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌లో అరంగేట్రం చేశాడు. ఈ జాబితాలో పార్థివ్ పటేల్ నాల్గవ స్థానంలో ఉన్నాడు. పార్థివ్ పటేల్ తన టెస్ట్ కెరీర్‌ను తక్కువ వయస్సులోనే ప్రారంభించాడు. పొట్టి ఎత్తు ఎడమచేతి వాటం బౌలర్ పార్థివ్ 18 సంవత్సరాల కంటే తక్కువ వయసులో టెస్ట్ అరంగేట్రం చేశాడు.

అతను 17 సంవత్సరాల 152 రోజుల వయసులో ఇంగ్లాండ్‌పై అరంగేట్రం చేశాడు. ఈ మ్యాచ్ 8 ఆగస్టు 2002న నాటింగ్‌హామ్‌లో జరిగింది. అలాగే టీమిండియా తరపున టెస్ట్ క్రికెట్‌లో చిన్న వయస్సులోనే అరంగేట్రం చేసిన వారిలో మణీందర్ సింగ్ ఒకరు. 1982 డిసెంబర్ 23న జరిగిన ఈ మ్యాచ్‌లో మణీందర్ సింగ్ పాకిస్థాన్‌తో జరిగిన కరాచీలో భారత్ తరఫున అరంగేట్రం చేశాడు. ఆ మ్యాచ్‌లో మణీందర్ సింగ్ వయసు 17 సంవత్సరాల 193 రోజులు.





## బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో
# నిషా, ముస్కాన్, రాహుల్‌కు స్వర్ణాలు
### భారత్ ఖాతాలో 14 పతకాలు

**న్యూఢిల్లీ:** అండర్ 19 ఆసియాబాక్సింగ్ ఛాంపియన్‌షిప్-2025లో 3స్వర్ణాలు భారత్‌ఖాతాలో చేరాయి. థాయిలాండ్‌లోని బ్యాంకాక్‌లో ఆదివారం జరిగిన పోటీల్లో భారత్‌కు చెందిన నిషా (54 కిలోలు), ముస్కాన్ (57 కిలోలు) స్వర్ణం సాధించగా, మరో ఐదుగురు రజతాలు గెలుచుకున్నారు. పురుషుల ఫైనల్స్‌లో రాహుల్ కుండు (75 కిలోలు) మరో స్వర్ణాన్ని సాధించాడు. దీంతో భారత్ 3 స్వర్ణాలు, 7 రజతాలు, 4 కాంస్య పతకాలతో సహా మొత్తం 14 పతకాలను సాధించింది. మాజీ జూనియర్ ప్రపంచ ఛాంపియన్ నిషా చైనాకు చెందిన సిరుయ్ యాంగ్‌పైన, ముస్కాన్ కజకిస్తాన్‌కు చెందిన అయాజాన్ ఎర్మెక్‌పై స్వల్ప తేడాతో విజయం సాధించారు. మిగిలిన ఐదుగురు బాక్సర్లు, విని (60 కిలోలు), నిషా (65 కిలోలు), ఆర్తి కుమారి (75 కిలోలు), కృతికా వాసన్ (80 కిలోలు), ప్రాచి టోకాస్ (80+ కిలోలు) తమ తమ ఫైనల్స్‌లో ఓడిపోయి రజతాలతో సరిపెట్టారు. ఉజ్బెక్, చైనీస్ బాక్సర్లపై వరుసగా ఏకగ్రీవ (0-5) నిర్ణయంతో విని, ఆర్తి ఓటమిని ఎదుర్కొన్నారు. అయితే నిషా (కిలోలు) స్ప్లిట్ (1-4) జపాన్‌కు చెందిన అరింద అకిమోటో చేతిలో ఓడిపోయింది. హెవీవెయిట్ బాక్సర్లు కృతిక, ప్రాచి ఇద్దరూ ఫైనల్‌లో ఓడిపోయారు. 2-3 తేడాతో కజకిస్తాన్, ఉజ్బెకిస్తాన్ ఆటగాళ్లతో వారి వారి బౌట్‌లను కోల్పోయారు. ఇక పురుషుల బాక్సింగ్‌లో రాహుల్ కుందు (75 కిలోలు) భారత్‌కు బంగారు పతకం సాధించిన ఏకైక బాక్సర్‌గా ఉన్నాడు. మోసమ్ సుహాగ్ (65 కిలోలు), హేమంత్ సంగ్వాన్ (90 కిలోలు) ఫైనల్స్‌లో ఓడిపోయారు. రాహుల్ ఉజ్బెకిస్తాన్‌కు చెందిన ముహమ్మద్‌జోన్ యాకుబోవ్‌ను 4-1 తేడాతో ఓడించి, వరుసగా మూడు రజత పతకాల పరుగును ముగించాడు. ఇక మోసమ్ ఫైనల్‌లో ఉజ్బెకిస్తాన్‌కు చెందిన జఖోంగిర్ జైనిడినోవ్ చేతిలో 0-5 తేడాతో ఓటమిని ఎదుర్కొన్నాడు. అలాగే హేమంత్ కజకిస్తాన్‌కు చెందిన రసుల్ అస్సాంఖానోవ్ చేతిలో ఓడి రజతంతో సరిపెట్టుకున్నాడు.

వాణిజ్యం




## ఫండ్స్‌లో అధిక రిటర్నులిచ్చే మూడు
# కొత్త ఫండ్స్!

**ముంబయి, ఆగస్టు 10:** మ్యూచువల్ ఫండ్స్‌లో ఎక్కువ రిటర్నులు ఆశించేవారికోసం ఈ వారం మూడు కొత్తపథకాలు లాంచ్ అవుతున్నాయి. ఈ వారం మూడు పాసివ్ మ్యూచువల్ ఫండ్స్ సబ్‌స్క్రిప్షన్ ఓపెన్ అవుతున్నాయి. కొత్త పథకాల ద్వారా తమ పోర్ట్‌ఫోలియోను వైవిధ్యభరితం చేయాలని ఏఎంసీలు భావిస్తున్నాయి. ఈ మూడు ఫండ్లలో ఒకటి కమోడిటి, ఒక ఈక్విటీ, మరోకటి హైబ్రిడ్ ఆధారిత ఫండ్స్ ఉన్నాయి. ఎడెల్వీస్ మ్యూచువల్ ఫండ్‌నుంచి ఒక స్కీమ్ లాంచ్ అవుతుండగా 'మిరే' అసెట్ మ్యూచువల్ ఫండ్ నుంచి రెండు పథకాలు వస్తున్నాయి. ఎడెల్వీస్ మల్టీ అసెట్ ఓమ్నిఫండ్ సబ్‌స్క్రిప్షన్ ఈ నెల 12న మొదలవుతోంది. ఈనెల 26వ తేదీవరకు అందుబాటులో ఉంటుంది. ఇందులో కనీస పెట్టుబడి రూ. 100గా నిర్ణయించారు. 'మిరే' అసెట్ మ్యూచువల్ ఫండ్ నుంచి మిరే అసెట్ గోల్డ్ సిల్వర్ పాసివ్ ఫండ్ ఆఫ్ ఫండ్‌తోపాటు మిరే అసెట్ మల్టీ ఫ్యాక్టర్ పాసివ్ ఫండ్‌ఆఫ్ ఫండ్ సబ్‌స్క్రిప్షన్ సోమవారం నుంచిమొదలవుతోంది. యూనిట్ల కొనుగోలు కోసం 25వ తేదీ వరకు అందుబాటులో ఉం టుంది. ఈ రెండు పథకాల్లో కనీస పెట్టుబడి రూ. 5000 గా నిర్ణయించారు. మ్యూచువల్ ఫండ్స్‌లోనూ హైరిస్క్ ఉంటుంది. ఈక్విటీ ఆధారిత ఫండ్లు మార్కెట్ ఒడుదొడుకులకు లోనవుతుంటాయి. ఇన్వెస్టర్ తన రిస్క్ సామర్థం, పెట్టుబడి లక్ష్యం, భవిష్యత్తు అవసరాల వంటి వివిధ అంశాల ఆధారంగా పోర్ట్ ఫోలియో నిర్మించుకోవాలి. ఎంచుకునే స్కీమ్ తమ లక్ష్యాలను చేరుకోగలదా అనే విషయాన్ని తెలుసుకునే ప్రయత్నం చేయాలి. సరైన ఫండ్ ఎంచుకుని దీర్ఘకాలం పాటు కొనసాగినప్పుడే హైరిటర్న్ పొందేందుకు అవకాశం ఉంటుంది.

## డివిడెండ్, బోనస్ షేర్లు ప్రకటించనున్న
# 90 కంపెనీలు!




**న్యూఢిల్లీ, ఆగస్టు 10:** కార్పొరేట్‌రంగంలో ఈవారంలోసుమారు 90 కంపెనీలు డివిడెండ్లు ప్రకటించనున్నాయి. వీటిలో దిగ్గజ కార్పొరేట్‌లు అయిన ఐసిఐసిఐబానయంకు, హిందూస్థాన్‌పెట్రోలియం, రిలయన్స్, గ్రాసిమ్, గోద్రెజ్ కన్స్యూమర్ వంటి కంపెనీలుకూడా ఉన్నాయి ఈనెల 11నుంచి 15వ తేదీలోపు వీటిని ప్రకటించాల్సి ఉంది. కార్పొరేట్ కార్యాచరణ క్యాలెండర్‌లో ఎఫ్ఎంసిజి, బ్యాంకింగ్, ఇంధనం, ఉత్పత్తిరంగం, ఇన్‌ఫ్రారంగాల్లో టిప్లస్‌వన్ సెటిల్‌మెంట్లు చేయాల్సి ఉంటుంది. నిర్ణీత తేదీకి కనీసం ఒక్కరోజయినా ముందు షేర్లు కొనుగోలుచేసినవారికి ఈ చెల్లింపులు వర్తిస్తాయి. 11వ తేదీ అక్జోనోంబెల్ ఇండియా ఒక్కోషేరుకు ప్రత్యేక డివిడెండ్ కింద 156 రూపాయలు చెల్లిస్తోంది. కలానయణి స్టీల్స్ ప్రతిషేరుకు పదిరూపాయలు, ఇతర త్రా క్యాస్ట్రాల్ ఇండియా 3.5 రూపాయలు, ఇండో కౌంట్ రూ.2, జియో ఫైనాన్షియల్ రూ.0.5, నీల్‌మలాయ్ ఆగ్రో ఇండస్ట్రీస్‌షేరుకు 30 రూపాయలు డివిడెండ్లుప్రకటిస్తున్నాయి. ఐసిఐసిఐబ్యాంకు రూ.11 చొప్పున డివిడెండ్‌ప్రకటించింది. గ్రాసిమ్ రూ.10, అరవింద్ ఫ్యాషన్స్ రూ.1.6, రైట్స్ 1.3, ఇండియా పెస్టిసైడ్స్, ఎన్‌జిఎల్ ఫైన్‌కెమ్, హెచ్‌జి ఇన్‌ఫ్రా ఇంజినీరింగ్‌లు కూడా ఇదే జాబితాలో ఉన్నాయి. ఇక 1ఆవ తేదీ పిడిలైట్ ఇండస్ట్రీస్ రూ.10 అంటే వెయ్యిశాతం డివిడెండ్ ఇస్తోంది. గోద్రెజ్ కన్స్యూమర్ రూ.5, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ రూ.10 చొప్పున డివిడెండ్ చెల్లింపులు చేస్తాయి. పేజ్ ఇండస్ట్రీస్, రైల్‌టెల్;సన్‌టివి, ఎన్‌బిసిసిలు కూడా ఈ రోజే డివెండ్‌ప్రకటించనున్నాయి. ఇక 14వ తేదీ హెచ్‌పిసిఎల్ రూ.10.5, రిలయన్స్ రూ.5.5, గ్లాండ్ ఫార్మా రూ.18, విఆర్‌ఎల్ లాజిస్టిక్స్ 1:1 బోనస్ ప్రకటించింది. బంధన్‌బ్యాంకు, మహానగర్ గ్యాస్, ఎస్సీసి, ఎన్‌ఎండిసి, ఆర్ఇసి, వెస్ట్‌కోస్ట్ పేపర్; జెన్ టెక్నాలజీస్ వంటివి ఉన్నాయి. 15వ తేదీ ఎన్‌బిఐ ఇండస్ట్రియల్‌ఫైనాన్స్ రూ.0.5 చొప్పున ఈ వారం ముగిస్తోంది. ఇన్వెస్టర్లు రికార్డుచేసిన తేదీలను చూసి అప్రమత్తంగా ట్రేడింగ్‌చేయాలని సూచిస్తున్నారు.

# కనకవర్షం కురిపించిన ఎన్‌ఎస్‌డిఎల్ షేర్లు!

**న్యూఢిల్లీ, ఆగస్టు 10:** లిస్టింగ్ అయిన మూడురోజుల్లోనే ఎన్‌ఎస్డీఎల్ షేర్లు గణనీయంగా పెరగడంతో పెట్టుబడులు పెట్టిన బ్యాంకింగ్ యుటిఐ సంస్థల షేర్ల విలువలు ఒక్కసారిగా భారీ ఎత్తున పెరిగిపోయాయి. ఎస్‌బిఐ, ఐడిబిఐ బ్యాంకు, సూటీ సంస్థలు 650 రెట్లు షేర్లు పెరిగాయి.మరికొన్ని సంస్థలు కూడా లాభసాటిగా షేరు విలువలు పెంచుకోగలిగాయి. దేశంలోని అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు ఊహించని జాక్‌పాట్ తగిలింది. నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ (ఎన్‌ఎస్‌డీఎల్)లో కేవలం రూ.1.20 కోట్లతో కొనుగోలు చేసిన వాటా విలువ, స్టాక్ మార్కెట్‌లో లిస్ట్ అయిన మూడంటే మూడు రోజుల్లోనే ఏకంగా రూ.7,801 కోట్లకు చేరడం సంచలనం సృష్టిస్తోంది.

ఎన్‌ఎస్‌డీఎల్ కంపెనీ ఆగస్టు 8న స్టాక్ మార్కెట్‌లో అరంగేట్రం చేసింది. ఇష్యూ ధర రూ.800 కాగా, 10 శాతం ప్రీమియంతో రూ.880 వద్ద లిస్ట్ అయింది. అప్పటి నుంచి వెనుదిరిగి చూడని ఈ షేరు, కేవలం 72 గంటల్లోనే రూ.1,300.30 స్థాయికి దూసుకెళ్లింది. దీంతో ఇష్యూ ధరతో పోలిస్తే 62.5 శాతం వృద్ధి నమోదైంది. ఈ భారీ లాభాలతో అందరికంటే ఎక్కువగా లబ్ధి పొందింది ఎస్‌బీఐ. చాలా సంవత్సరాల క్రితం, ఎస్‌బీఐ కేవలం రూ.2 చొప్పున 60 లక్షల ఎన్‌ఎస్‌డీఎల్ షేర్లను కొనుగోలు చేసింది. దీని కోసం అయిన ఖర్చు కేవలం రూ.1.20 కోట్లు మాత్రమే. నేడు ఆ వాటా విలువ రూ.7,801.80 కోట్లకు పెరిగింది. అంటే, ఎస్‌బీఐకి పేపర్ ప్రాఫిట్ రూ.7,800.60 కోట్ల లాభం వచ్చినట్టు. ఇది దాదాపు 6,50,050 శాతం రాబడి కావడం గమనార్హం. ఎస్‌బీఐతో పాటు ఇతర బ్యాంకులు కూడా భారీ లాభాలను ఆర్జించాయి. ఐడీబీఐ బ్యాంక్ కూడా రూ.2 చొప్పున రూ.5.99 కోట్లతో కొన్న వాటా విలువ ఇప్పుడు రూ.3,898 కోట్లకు చేరింది. యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా (ఎస్‌యూయూటీఐ) రూ.2.04 కోట్లతో కొన్న షేర్ల విలువ రూ.1,332 కోట్లకు పెరిగింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్‌ఎస్ఈ) రూ.12.28 చొప్పున పెట్టిన రూ.36.84 కోట్ల పెట్టుబడి, ఇప్పుడు 105 రెట్లు పెరిగి రూ.3,900 కోట్లకు చేరింది. అదేవిధంగా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ రూ.150.54 కోట్ల పెట్టుబడిపై రూ.1,507 కోట్ల లాభం పొందగా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ.2.66 కోట్ల పెట్టుబడిపై రూ.664 కోట్ల లాభాన్ని ఆర్జించింది. మొత్తంగా ఎన్‌ఎస్‌డీఎల్ లిస్టింగ్ దాని ప్రారంభ పెట్టుబడిదారులకు కనకవర్షం కురిపించింది.




# నాలుగు కొత్త ఐపిఒలు.. 11కంపెనీల లిస్టింగ్!
### ఈ వారం అంతా మార్కెట్లలో స్టాక్ సందడే..

**న్యూఢిల్లీ, ఆగస్టు 10:** దేశీయ స్టాక్ మార్కెట్‌లో ఈ వారం ఐపిఒల సందడి పెరుగుతోంది. నాలుగు కొత్త ఐపిఒలు మార్కెట్‌కు వస్తున్నాయి. దీనితోపాటు 10కిపైగా కంపెనీలు మార్కెట్‌లో లిస్ట్ అవుతున్నాయి. బ్లూస్టోన్ జ్యూయెలరీ, రీగల్ రీసోర్సెస్ వంటి మెయిన్ ఐపిఒలు కూడా ఉన్నాయి. ఇప్పటికే షురూ అయిన ఏడు ఐపిఒలల్లో పెట్టుబడులు కూడా పెరుగుతున్నాయి. రెండుమెయిన్‌బోర్డు అయితే మిగిలినవన్నీ ఎస్ఎంఇ కేటగిరీలోనే ఉన్నాయి. 11 కంపెనీలషేర్లు స్టాక్ ఎక్చేంజిల్లో లిస్ట్ అవుతున్నాయి. ఐకోడెక్స్ పబ్లిక్ సొల్యూషన్స్ 42.03 కోట్లు ఐపిఒకు వస్తోంది. 11న ప్రారంభించి 13న ముగుస్తుంది.షేర్ల ఇష్యూధర రూ.98 నుంచి 102గా ఉంది. 1200 షేర్లు లాట్‌సైజు ఉంటుంది. 19వ తేదీ బిఎస్ఇ ఎస్ఎంఇలో లిస్ట్ అవుతుంది. ఇక బ్లూస్టోన్ జ్యూయెలరి 1540.65 కోట్లు ఐపిఒకు వస్తోంది. 11నుంచి 13తేదీలమధ్య షేర్ల బిడ్డింగ్, లాట్‌సైజు కనిసం 29 షేర్లు, షేరుధరలు 492నుంచి 517వరకూ ఉంటుంది. 19వ తేదీనే బిఎస్ఇ,ఎన్ఎస్ఇల్లో లిస్టింగ్ అవుతుంది. మహీంద్ర రియాల్టర్స్ 49.45కోట్ల ఐపిఒకు వస్తోంది. 12నుంచి 14 వరకూ బిడ్డింగ్‌కాగా షేరుధర రూ.75నుంచి 85 మధ్యలో ఉంది. లాట్‌సైజు 1600 షేర్లు, లిస్టింగ్ ఈనెల 20వ తేదీ ఎన్ఎస్ఇ ఎస్ఎంఇలో అవుతుంది. ఇక రీగల్ రీసోర్సెస్ ఐపిఒ రూ.306 కోట్లకు ఉంది. 12నుంచి 14 వతేదీ మధ్యలో బిడ్డింగ్, షేరుధర బ్యాండ్ రూ.96 నుంచి 102 మధ్యలో ఉంటుంది. లాట్‌సైజు అంటే 144షేర్లు కనిష్ట కొనుగోళ్లు. ఇప్పటికే జెఎస్‌డబ్ల్యు 3600 కోట్లతోను, సవాలియా ఫుడ్స్ ప్రొడక్ట్స్ 34.83 కోట్లతోను, కాన్‌ప్లెక్స్ సినిమాస్ ఐపిఒ 90.27 కోట్లతోను, ఆల్‌టైమ్‌ప్లాస్టిక్స్ ఐపిఒ 400.60 కోట్లతోను మార్కెట్‌కు వచ్చాయి. ఎంఎన్‌బి మెటల్‌కాస్ట్ ఐపిఒరూ. 49.92 కోట్లతోను, మెడిస్టెప్ హెల్త్‌కేర్ రూ.16.10 కోట్లమేర నిధుల సమీకరణకు ఐపిలు జారీచేసాయి. ఇక ఈవారంలో 11 కంపెనీలుస్టాక్ ఏక్చేంజిల్లో నమోదవుతున్నాయి.

# ఆదానీకి మెగా విద్యుత్ ప్రాజెక్టు ఆర్డర్
### 300 కోట్ల డాలర్లతో బీహార్‌లో గ్రీన్‌ఫీల్డ్ థర్మల్ పవర్ ప్లాంట్

**ముంబయి, ఆగస్టు 10:** ఆదానిపవర్ బీహార్ రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తి కంపెనీ 2400 మెగావాట్ గ్రీన్‌ఫీల్డ్ థర్మల్‌పవర్‌ప్లాంట్ ఏర్పాటుకు ఆర్డర్ లభించింది. 300 కోట్ల డాలర్ల పెట్టుబడుతో బీహార్‌లోని భాగల్పూర్‌వద్ద ఈప్లాంట్ నిర్మాణానికి నిర్ణయించారు. ఈ పోటీ బిడ్డింగ్‌లో ఆదాని పవర్ అతితక్కువ బిడ్డింగ్ వేసింది. ఎన్‌బిపిడిసిఎల్, సౌత్ బీహార్ పవర్ డిస్ట్రిబ్యూషన్‌కంపెనీలకు రూ.6.075కిలోవాట్‌ధరకు పంపిణీచేస్తుంది.




ఇందుకు సంబంధించి లెటర్ ఆఫ్ అవార్డును కూడా సాధించినున్నట్లు కంపెనీ ప్రకటించింది. ప్రభుత్వ రంగ సంస్థలతో పవర్ సరఫరా ఒప్పందాలకు ఆదాని ముందంజలో ఉంది. డిజైన్, బిల్డ్, ఫైనాన్స్, ఓన్; అండ్ ఆపరేట్ పద్ధతిలో ఈ ప్లాంట్ నిర్మాణం అవుతుంది. మూడు 800 మెగావాట్ల అల్ట్రా సూపర్‌క్రిటికల్ పవర్‌ప్లాంట్ ఏర్పాటుద్వారా బీహార్‌లోని విద్యుత్ అవాంతరాలకు చెక్‌పెట్టగలమని చెపుతున్నారు.

ఈ ప్లాంట్ 60 నెలల్లో పూర్తిచేస్తామని ఆదాని హామీ ఇచ్చింది. ఆదానిపవర్ సిఇఒ ఎస్‌బి ఖ్యాలియా మాట్లాడుతూ మాకు 2400 మెగావాట్ల థర్మల్‌ప్రాజెక్టు లభించిందని నిర్ణీతగడువులోపు పూర్తిచేస్తామని ప్రకటించారు. ఈప్రాజెక్టువల్ల పదివేలనుంచి 12 వేలమందికి ఉపాధి కల్పిస్తుంది. నిర్మాణదశలోనే మూడువేలమందికి ఉపాధి లభిస్తుంది. ప్రభుత్వశక్తి పాలసీ కింద కేటాయించిన గనులనుంచి బొగ్గు లభిస్తుంది. ఆదానిపవర్ దేశంలోనే అతిపెద్ద థర్మల్‌పవర్ ఉత్పత్తిదారుగా ఉంది.

మొత్తం 18,110 మెగావాట్లతో కూడిన 12 ప్లాంట్లు వివిధ రాష్ట్రాల్లో ఉన్నాయి. గుజరాత్, మహారాష్ట్ర, కర్ణాటకల్లో ఉన్న ఈప్లాంట్లతోపాటు 40 మెగావాట్ల సౌరవిద్యుత్‌ప్లాంట్‌కూడా గుజరాత్‌లో ఏరాటుచేసింది.

# ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ ఫ్రీడమ్ ఆఫర్!

**న్యూఢిల్లీ, ఆగస్టు 10:** ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ ప్రత్యేక ఫ్రీడమ్‌సేల్‌నుప్రకటించింది. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశీయ సర్వీసులు, అంతర్జాతీయ సర్వీసుల్లోను భారీ ఆఫర్లుప్రకటించింది. పదోతేదీనుంచే ఈ సేల్‌ను వెబ్‌సైట్‌లో ప్రారంభించింది. వెబ్‌సైట్, మొబైల్ యాప్‌ల పైనా బుకింగ్‌లను అనుమతించింది. 15వ తేదీ వరకూ మాత్రమే ఉంటుందని, అన్ని బుకింగ్ ప్లాట్‌ఫారాలపైనా ఈ టికెట్లసేల్ ఉంటుందని




ప్రకటించింది. ఆగస్టు 19నుంచి 2026 మార్చి 31లోపు ప్రయాణాలకు బుక్‌చేసుకున్న వారికి ఈఆఫర్ వర్తిస్తుంది. అలాగే ప్రముఖ పండుగలు ఓనమ్, దుర్గాపూజ, దీపావళి, క్రిస్మస్ పండుగలకు కూడా ఈ భారీ ఆఫర్లు వర్తిస్తాయి. ఈ స్కీం కింద దేశీయ టికెట్‌ధరలు రూ.1279నుంచి ప్రారంభం అవుతున్నాయి. అంతర్జాతీయ టికెట్ల ధరలు చూస్తే రూ.4279నుంచి ప్రారంభం అవుతున్నాయి. ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ మొత్తం 500 రోజువారి విమానాలు నడుపుతోంది. మొత్తం 38 దేశీయ 17 అంతర్జాతీయ గమ్యస్థానాలకు ఎక్స్‌ప్రెస్ సర్వీసులు వెళుతున్నాయి. ఎక్స్‌ప్రెస్ లైట్‌ఫేరిట బ్యాగేజి జీరోచెక్‌ఇన్ ఉంటుంది. ఎయిర్‌లైన్ వెబ్‌సైట్‌లోమాత్రమే బుక్‌చేసుకోవాలి. ఎక్స్‌ప్రెస్ వాల్యూకింద 1379కి దేశీయ రూట్లలోను, 4479 అంతర్జాతీయ రూట్లలోను ప్రామాణిక బ్యాగేజి చెకిన్ ఉంటుంది. ఎక్స్‌ప్రెస్ బిజ్ సర్వీసుల్లో 58 ఇంచ్‌ల సీటు లభిస్తుంది. కొత్తగా తీసుకున్న విమానంలో ఇపుడు 40 సీట్లవరకూ ఆఫర్ ఇస్తుంది. ఎయిర్‌లైన్స్ లాయల్టీప్రోగ్రామ్‌కింద ఉన్నవారికి 25 శాతం ఎక్స్‌ప్రెస్ బిజ్‌ఫేర్లలో రాయితీ ఉంటుంది. అదనపు బ్యాగేజిపై 20శాతం డిస్కౌంట్ ఇస్తుంది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.